# శ్రీ జగన్నాథ పండితరాజ సత్యచరిత్ర

అపివక్తి గిరాంపతి స్స్వయం యదితాసామథి దేవతా పి వా
అయమస్మి పురో హయానన స్మరణోల్లంఘిత వాఙ్మయాంబుధిః

రచయిత :

ఖండవిల్లి సూర్యనారాయణ శాస్త్రి

"పండితరాజ" గ్రామవాసి

శ్రీ ధాతనామ సంవత్సర ఆషాఢము 1996

# శ్రీ జగన్నాథ పండితరాజ సత్యచరిత్ర

అపివక్తి గిరాంపతి స్స్వయం
యదితాసాఽధి దేవతా పి వా
అయమస్మి పురో హయానన
స్మరణోల్లంఘిత వాఙ్మయాంబుధిః

రచయిత :
ఖండవిల్లి సూర్యనారాయణ శాస్త్రి
"పండితరాజ" గ్రామవాసి

శ్రీ ధాతనామ సంవత్సర ఆషాఢము 1996

ప్రథమ ముద్రణ
1996 జులై

వెల : రు. **15-00**

సర్వహక్కులు రచయితవి

ప్రాప్తిస్థానం :
ఖండవిల్లి సూర్యనారాయణశాస్త్రి
భారతీయ విద్యానికేతన్
ముంగండ - పిన్ : 533 224

ముద్రణ :
శ్రీ గాయత్రీ ప్రెస్
సత్యనారాయణపురం
విజయవాడ-11
ఫోన్ : 433064

# సమర్పణమ్

“జగన్నాథాయ కవయే
గ్రంథ ఏషస్సమర్పితః।
యోఽరాజతే విష్ణుపదే
విశ్వభాషాఽత్మకే సదా॥”

ఖండవిల్లి సూర్యనారాయణ శాస్త్రి
“పండితరాజ” గ్రామవాసి

"శ్రీకృష్ణం యదుభూషణం నరసఖం శృంగార రత్నాఽకరం
లోకద్రోహి నరేంద్ర వంశ దహనం లోకేశ్వరం దేవతాఽ
నీక బ్రాహ్మణగో గణాఽర్తి హరణం నిర్వాణ సంధాయకం
శ్రీకృష్ణం స్మభజామి భావ కుసుమైః చిత్తస్యశాంత్యైసదా॥"

(సూర్యనారాయణ శాస్త్రీయం పద్యమ్)

"ప్రణిపత్యహరే! భవంతమద్ధా, వినిబద్ధాంజలి రేకమేవ యాచే।
జనురస్తు కులే కృషీవలానా మపి గోవింద పదాఽరవింద భాజామ్॥"

(పండితరాజీయ "విష్ణుల హర్యాం శ్లో॥ 55)

# నా మొదటి మాట

## సహృదయ పాఠకులకు సాదరాంజలులు

ఆత్మీయులారా!

పరమ పూజ్యులైన నా జనకపాదులు తమ ఏకైక పుత్రునకు ఐదవ యేటి నుంచే "పోతన భాగవత పద్యాలు" "అష్టాధ్యాయీ సూత్రాలు" భర్తృహరి సుభాషితాలు పాఠం చెపుతూండేవారు. ఎనిమిదవ సంవత్సరం వచ్చే సరికి ఆ పుత్రునికి ఉపనయనంచేసి ఆ వటువును యజుర్వేదాఽధ్యయనంలో ప్రవేశపెట్టారు. ఆ అధ్యయన కాలంలో నా జనకపాదులు నాకు "కాళిదాస కావ్యత్రయ" పాఠం, "భాగవత సూక్తులు, సుభాషితాలు చెప్పి వల్లింపజేసేవారు. ఈ మహాకవులయొక్క సూక్తులలోని తీయందనాలు, సొగసుందనాలు నా లేత మనస్సులో, నాకు తెలియకుండానే "పవిత్రయుతాఽనంద ముద్రను" వేశాయి.

వేదాఽధ్యయన జాతమైన నాటి "నిర్మల పవిత్ర వాతావరణం," మహాకవుల సూక్తులతో సమ్మేళనం చెంది అది, నా భౌతిక జీవితంలో "ఆధ్యాత్మిక ప్రకాశ"ను అమరజేసింది. ఆ ప్రకాశ ప్రభావితములైన, నాటి నా ప్రత్యేక భావాలు, సంస్కృతాంధ్ర భాషలలో గ్రంథ పంచకమును వ్రాయింపజేసి విశ్వవిద్యాలయములలో ఆ గ్రంథ పంచకమునకు ప్రత్యేక ప్రాతినిధ్యమును "లోక కళ్యాణకామన"ను ప్రసాదించినవి. అట్టి "లోక శ్రేయస్సంపాదన కామన"తో వ్రాసినదే - ప్రస్తుతంలోని.

"శ్రీ జగన్నాథ పండితరాజ **సత్యచరిత్ర**" అనే గ్రంథం.

పండితరాజీయ చరిత్ర గ్రంథ ప్రాదుర్భావకారణం 1968వ సంవత్సరంలో కాశీలో జరిగిన "ఆలిండియా ఓరియంటల్ కాన్ఫరెన్సు"లో నా సభ్యత్వము పురస్కరించుకొని అందు పాల్గొనవలసి వచ్చినది. అందు కొందరు వృద్ధ పండితులను పరిచయం చేసుకొనదలచిన నేను వారితో "పండితరాజ"

(మునిఖండ) గ్రామాదాగతో౽యం ప్రతినిధిః...." అనగానే ఆ వృద్ధపండితులు నా విషయంలో ప్రత్యేక గౌరవమును ప్రదర్శించి, 3వ నాడు జరిగిన "షట్శాస్త్రసభను నా వేద ప్రవచనంతో ప్రారంభించమని వారు కోరడం, నేనలా చేయడం, వేదిక నలంకరించిన పండితులతో సమంగా ఈ అల్పజ్ఞునికీ గౌరవం జరగడం, పండితరాజు పేరుతో నాకు లభించిన ఈ గౌరవానికి నేను పండితరాజునకు ఋణపడి ఉండటంఅనే సన్నివేశాలు, నాచేత సంస్కృతంలో"

"జగన్నాథ పండితరాజ మహాకవిః" అనే సత్యచరిత్ర గ్రంథాని 1983 సంవత్సరంలో వ్రాయించి ముద్రింపజేసినవి.

ప్రస్తుతంలో, ఆంధ్రు లందరకు అందుబాటులో ఉండునట్లు ఆ సంస్కృత గ్రంథమును, వ్యావహారికాంధ్రములో వ్రాయుటకు నన్ను ప్రోత్సహించిన పుణ్యపురుషులు విద్వత్పండితులు.

విశేషంగా "పండితరాజ" వంశీయులు ఐన బ్రహ్మశ్రీ ఉపద్రష్ట వేంకట కృష్ణయ్యగారు."

ఇక పండితరాజుచేత శాస్త్రార్థాలలో ఓడింపబడిన పండితులు అశక్త దుర్జనత్వంతో లేవదీసిన "లవంగీ గాథ" అనే అభూత కల్పనను భారత దేశంలోని ప్రామాణిక పండితులు "తూర్పార బెట్టి"నారు. ఈ విషయాలన్నీ సవివరంగానూ సప్రమాణంగానూ ఈ సత్యచరిత్ర గ్రంథంలో ప్రదర్శింప బడినవి.

## ఈ గ్రంథ నామధేయం

## "శ్రీ జగన్నాథ పండితరాజ సత్యచరిత్ర"

ఈ చరిత్ర గ్రంథంలో, పండితరాజీయ సత్యచరిత్రను తెలుపుటకు వలసిన విశిష్ట విషయాలన్నీ క్రోడీకరింపబడినవి. కన్నడభాషలో నిర్మితమైన పండితరాజ చరిత్ర గ్రంథం నుండి జయపుర పండితులు తమ రసగంగాధర గ్రంథ పీఠికలో వ్రాసిన ప్రామాణిక నిదర్శనములనుండీ ఉద్ధరింపబడిన విశిష్టవిషయాలు ఈ సత్యచరిత్ర రచనకు సహకరించినవి. వారికి నా నమో వాకములు.



ముఖ్యంగా పండితరాజీయ కమనీయ కవిత్వం భారతదేశ ప్రతిష్టకు ప్రత్యేకతకు ఎలా సహకరించినదో, మహమ్మదీయుల మూలముగా కలిగిన అనర్థ పరంపరను ఎలా నివారించి, "విశ్వకల్యాణ సాధన"కు ఎంతగా సహకరించినదో ఈ నా నూత్న రచనలో ప్రకాశింపజేయుటకుప్రయత్నించితిని. ఈ నా ప్రయత్నం నేటి యువతరం వారికి సర్వవిధాలా, శ్రేయస్సంపాదక మౌతుందని నా విశ్వాసము. నాకాశీశ్శుల నొసగిన శ్రీ శ్రీ జగద్గురు శృంగేరీ శంకరాచార్య మహా సంస్థానాధీశుల చరణ కమలములకు వినమ్రాంజలులు.

నా యీ గ్రంథముపై తమ అమూల్యాభిప్రాయము నొసగిన విద్యా వాచస్పతి - శ్రీ డా॥ ఎన్. ఎస్. రామానుజ తాతాచార్యులు, కేంద్రీయ సంస్కృత విద్యాపీఠమ్, తిరుపతి వారికి బ్రహ్మశ్రీ వేదమూర్తులైన మహా మహోపాధ్యాయ, తర్కవేదాన్త శాస్త్రనిధి మద్దులపల్లి మాణిక్యశాస్త్రిగారికి, డా॥ ఆర్. అనంతపద్మనాభరావు, స్టేషన్ డైరెక్టర్ ఆలిండియా రేడియో విజయవాడ వారికి-ఆర్ష విద్యాభూషణ శ్రీ మల్లాప్రగడ శ్రీరంగారావుగారికి— డా॥ కోరాడ మహాదేవశాస్త్రి రిటైర్డు ప్రొఫెసర్‌గారికి అనంతపురం - శ్రీయుత చి॥ చల్లా లక్ష్మీనారాయణ, కార్యదర్శి శ్రీ జగన్నాథ పండితరాజ పీఠం విజయవాడ శాఖ వారికి నా హృదయపూర్వక నమస్సుమాంజలులు సమర్పించు చున్నాను. ముద్రణ విషయకముగా సహకరించిన చి॥ ఉపద్రష్ట వేంకట కృష్ణయ్యకు చి॥ కు॥ బొడ్డపాటి లక్ష్మి కనకదుర్గకు శుభాశీశ్శుల నొసగు చున్నాను. ఈ గ్రంథాన్ని ముద్రించిన "శ్రీ గాయత్రీ ప్రెస్" ప్రొప్రయిటర్ శ్రీ అడుసుమిల్లి వేణుగోపాలరావుగారికి ప్రత్యేక ధన్యవాదములు.

ఇట్లు

భవదీయ

**ఖండవిల్లి సూర్యనారాయణశాస్త్రి**

పండితరాజ గ్రామవాసి

అధ్యక్షులు

శ్రీ జగన్నాథ పండితరాజ పీఠం

ముంగండ - పిన్: 533 224

# అభిప్రాయములు

## శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య మహాసంస్థానమ్. శృంగేరి.

బ్రహ్మశ్రీ ఖండవిల్లి సూర్యనారాయణశాస్త్రి గారికి

ఆదరపూర్వకమైన విజ్ఞప్తి

మీరు పంపిన "పండితరాజ జగన్నాథ మహాకవిః" అను పుస్తకమును మేము పొందినాము. శ్రీ జగద్గురువులకు సమర్పించినాము. శ్రీ చరణులు ఈ గ్రంథాన్ని పరిశీలించినారు.

సంస్కృత సాహిత్య సరస్వత్యుపాసకులు రస సిద్ధులైన ప్రాచీన కవీశ్వరులలో కాళిదాస-భవ భూత్యాదులవలెనే, నవీనులలో అప్పయ్యదీక్షిత జగన్నాథ పండితులకు గూడ సర్వాతి శాయియైన స్థానం ప్రకాశించుచునే యున్నదనుటలో ఎవరికిని సంశయములేదు. అందును "రస గంగాధర" గ్రంథ నిర్మాణంతో లోకోత్తరమైన యశస్సును సంపాదించిన జగన్నాథుని చరితము ఈ గ్రంథంలో సంగ్రథితమై యున్నది. ఈ మహాకవి విషయంలో ఇంతటి ప్రబంధము ఇంతకు ముందు ఎవరిచేతను రచింపబడలేదు. సరలమైన భాషలో రచింపబడిన ఈ గ్రంథము జగన్నాథ మహాకవి చరిత్రను బాగుగా ప్రతిపాదించుచున్నది. గొప్ప శ్రమకోర్చి మీచే రచితమైన ఈ గ్రంథం పండితరాయని చరిత్రను తెలిసికొనగోరిన లోకానికి మిక్కిలి ఉపకారకము కాగలదు. ఈ గ్రంథము అంతట ప్రసరించుటవలన మీరును దీనిచేత యశస్సును పొందుదురు గాక అని శ్రీచరణులు ఆశించుచు ఆశీర్వదించు చున్నారు.

ఇట్లు

నివేదయితా

దక్షిణామూర్తి

(ఇది శృంగేరి పీఠాధిపతులచే సంస్కృతంలో వ్రాయబడిన ఆశీస్సులకు తెలుగు అనువాదము)

# ఆముఖం

న్యాయ వ్యాకరణ మీమాంసా వేదాంత శిరోమణి, విద్యా వాచస్పతి
తర్క వాచస్పతి, శాస్త్ర రత్నాకర, కేంద్రీయ సంస్కృత విద్యాపీఠం.

శ్రీయుతులు Dr. N. S. రామానుజ తాతాచార్యులు, తిరుపతి.

క్రీ॥ శ॥ 16, 17 శతాబ్దములకు సంబంధించిన కాలము భారతీయ దర్శన శాస్త్రములో స్వర్ణయుగముగా పేర్కొనబడినది. న్యాయ, వైశేషికములకు, పూర్వోత్తర మీమాంసా శాస్త్రములకు గంభీరమైన విచారణ ప్రణాళిక ద్వారా ఆ స్వర్ణయుగ కాలంలో నిర్దుష్ట పరిష్కరణ చేయబడినది. న్యాయ వైశేషికములకు జగదీశగదాధర భట్టాచార్యుడు, విశ్వనాధ న్యాయపంచానన నీలకంఠ దీక్షితులు ఇతరులు కూడా అనేకులు అప్రతిహతమైన పరిష్కరణ గావించిరి. పూర్వ మీమాంసా శాస్త్రమున ఖండదేవుడు భాట్ట రహస్యము మొదలగు స్వకీయ గ్రంథత్రయముచే అనుల్లంఘనీయమైన అవధిని ఏర్పాటు కావించారు. వేదాంత శాస్త్రమున మధుసూదన బ్రహ్మానంద సరస్వతీ స్వామికి, అప్పయ్యదీక్షితునకు నిరతిశయమైన ప్రత్యేక స్థానము నేటికీ విరాజిల్లుచున్నది. భట్టోజీ, నాగేశ, కౌండభట్ట మొదలగు వారిచే సాటిలేని ప్రతిభతో వ్యాకరణ శాస్త్రము విస్తరింపబడినది. ఈ విధముగా సర్వశాస్త్రములందు అపరిష్కృతముగానున్న ఆయా అంశములను నూతన పద్ధతితో పరిష్కరించి శాస్త్రములను సార్థకముగా తేజోవంతంగా చేయగలశక్తి ఈ స్వర్ణయుగమందే సంపాదింపబడినది.

ప్రౌఢమైన పాండితీ ప్రతిభచే ప్రకాశించు జగన్నాథ పండితరాయల కాలము కూడ ఈ స్వర్ణయుగముగా చెప్పదగిన కాలమే. ఈయనచే పూర్వము చెప్పబడిన ఆచార్యుల మతములు మరల పరిష్కరింపదగినవైనవి. కానీ, పండితరాజ విరచితమైన రసగంగాధర గ్రంథమునకు పరిష్కరణ నేటికిని లభింపలేదు. పండితరాయలైన జగన్నాథుని కృతులలో ప్రధానముగా పేర్కొనదగినది అలంకార శాస్త్రగ్రంథమైన రసగంగాధరము. ప్రమేయ

బహుళమైన అలంకార శాస్త్రములో కాలక్రమముగా ఒక్కొక్క విషయమందు అనేక మతములు ఆవిర్భవించినవి. మరియు ప్రమేయ పదార్థములకు లక్షణ దర్శనమున సదవగాహన లేకపోవుటచేతను కొన్ని తావుల జాగరూకత లోపించుటచే తను చెప్పదగిన అస్పష్టత కన్పడుచున్నది.

మత వైరుధ్యముగల ఈ లక్షణములకు మౌలికతత్త్వ నిర్ధారణ ప్రణాళికద్వారా సాటిలేని ప్రతిభతో సాధ్యమైన పరిష్కరణ చిరకాలము నుండి నిరీక్షించబడుచునే యున్నది. పలువురిచే పలు విధములుగా ప్రయత్నింపబడినప్పటికిని ఇట్టి పరిష్కరణ విషయమున జగన్నాథ పండితుడొక్కడే కృతకృత్యుడయ్యెననుట నిర్వివాదము.

కావ్య లక్షణము మొదలుకొని కావ్య కారణము, రసస్వరూపము భావ స్వరూపము, రస విరోధము, వాటిని పరిహరించు గుణాది నిరూపణములందు బహువిధ మతములను పరిశీలించి పండితరాయలు సుస్థిరమైన నిర్ణయము గావించెను. ఇంతకుముందు చెప్పబడిన విషయ విచారణ రసగంగాధర మందలి ప్రథమాననభాగంలో తరచుగా పఠన, పాఠనములందు కన్పడుచుండును. కానీ జగన్నాథ పండితుని సునిశితమైన పరిశీలనాశక్తి ద్వితీయాననమందు అలంకార వివేచనలో అద్భుతముగా గోచరించును. అట్టి పరిశీలనా పాటవము ప్రథమాననమునందు గోచరముకాదు. అభినవ గుప్తుడు, మమ్మటభట్టు మొదలగు వారిచే ప్రథమాననమందు నిరూపింపబడిన విషయములలో గొప్ప విచారణ చేయబడినది. జగన్నాథ పండితుని పరిశీలనా పద్ధతి తులనాత్మక దృష్టితో జరుపబడినది. సర్వస్వకార వ్యాఖ్యాత మొదలగు వారిచేతను, అప్పయ్య దీక్షితులు మొదలగు వారిచేతను కొంత పరిశీలన చేయబడిన భ్రమ, ప్రమాదాది దోషములతో కూడినదని పండితరాజ జగన్నాథుని అనన్యమైన పరిశోధన వెల్లడిచేయుచున్నది. అట్టి అనన్యమైన పండితరాజ పరిశీలన మనమందరము పరిశీలింపదగినదే.

జగన్నాథ పండితుని కావ్యములందు అంతట అప్రతిహతమైన ఆత్మప్రత్యయము ప్రతిపదమందు ప్రస్ఫుటమగును. పండితమ్మన్యులుగా భావించు అపండితులకు మరల మరల ఈ జగన్నాథుని ఆత్మప్రత్యయ భావము



గర్వముగా. ఆడంబరముగా తోచవచ్చును కాని పండితరాయలకు గుణముగనే ప్రతిభాసించుచున్నది.

జగన్నాథ కవి కేవలము పండితరాజు మాత్రమేకాదు. కవిరాజు కూడా. ఈతని కవితా మాధుర్యము అనుభవైక వేద్యమే కాని వాక్కులతో వర్ణింపనలవికానిది. విలక్షణమైన పదరచనలో, శయ్యారీతిలో అతి విచిత్రమైన వక్రోక్తిలో ఈతని కవితాశోభ రసస్ఫోరకమై ప్రకాశించును. లహరీ పంచకమందును, శతక సముచ్చయమందును. రసగంగాధరమందును. ఈతని కవితా సౌందర్య మాధురీ మధురిమ విలసిల్లుచునే యున్నది.

ఈ రీతిగా తన కవిత్వ పాండిత్య శోభా సంపత్తిచే దిగంతకీర్తిని సంపాదించిన జగన్నాథపండితుని జనన, జీవన, జన్మవేష, కాలాది వ్యక్తిగత విషయములను జగన్నాథుని రచనలను ఆధారముగా చేసికొని సంగ్రహముగా ప్రకటింపదలచిన బ్రహ్మశ్రీ ఖండవిల్లి సూర్యనారాయణశాస్త్రి మహోదయులు సంస్కృత భాషాభిజ్ఞులకు మహోపకారము చేసిరనుట సిద్ధాంత నిశ్చితము. పూర్వము చెప్పబడిన విషయముల నిరూపణలో ఆంధ్ర, కర్నాటక, మహారాష్ట్ర, రాజస్థానము మొదలగు పలు ప్రాంతములందు అనేక పండిత ప్రకాండులచే ఆచరింపబడిన అనుసంధానములను పరామర్శించుచూ ప్రఖ్యాతి చెందిన ఇతిహాస వచనములను ప్రమాణముగా నిరూపించుచూ తనదైన ప్రత్యేక శైలిలో ఈ మహాశయుడు పండితరాయల విషయమును ప్రస్ఫుటముగా ప్రకటీకరించిరి. మరియు నేటివరకు జగన్నాథుని విషయమున వచ్చిన అనుకూల, ప్రతికూల భావములను సహేతుకముగా విచారించి పండితరాయల సమగ్ర జీవిత సారభూతమైన ప్రతిభను చక్కగా విశదీకరించిరి. జహంగీర్, జగత్సింహుడు, షాజహాను, ప్రాణనారాయణుడు మొదలగు పలువురు రాజులు జగన్నాథ పండితుని అనేక సభలలో పూజించి, గౌరవించిరి. హిందూ మహమ్మదీయుల మైత్రిని ఉద్బోధించుచు, హైందవుల ధర్మమును పరిరక్షించుచు తన ధర్మాధికార పదవి ద్వారా పండితరాయలు రాజకీయ క్షేత్రమందుకూడ భారతదేశమునకు చేసిన ఉపకారమును ఈ మహాపండితులు చక్కగా నిరూపించిరి.

ఆంధ్రప్రదేశమున కోనసీమయందు జన్మించిన ఈ పండితరాయలు క్రమ క్రమముగా ఉన్నత పదవులను పొంది వారాణాసి, ఢిల్లీ, జయపూర్ కామరూపము మొదలగు ప్రదేశములందు ఆంధ్రుల ఔన్నత్యమును అప్రతి హతముగా నిరూపించెను. ఈ విషయమును సయుక్తికముగా వీరు ప్రతిపాదించిరి.

శ్రీ శాస్త్రిగారు పరిశీలనా విషయమున మధ్య మధ్య లహరీ గ్రంథము లను శతక సముచ్చయమును, భామినీ విలాసమును పరిచయము చేయుచూ ఆయా గ్రంథములందలి మధురాతి మధురమైన శ్లోకములను ఉదహరించుచూ గ్రంథపఠనమందు సరసత్వమును, ఆసక్తిని కలిగించిరి. చివరకు పండిత రాయల కీర్తికి కళంకమైన లవంగీగాథను మిథ్యా కల్పితమని సప్రమాణముగా సోదాహరణముగా సిద్ధాంతీకరించి శాస్త్రి మహోదయులు పండితుల అభినందనలకు అర్హులైనారు. తర్కమౌక్తిక మాల, వేదాంతాభరణము, సారసిద్ధాంత కౌస్తుభము అను మూడుగ్రంథములు జగన్నాథ పండితునిచే రచింపబడినవని తెలిసిన పిమ్మట మహా సంతోషము కలిగెను. కానీ ఆ గ్రంథ ములు లభింపకపోవుట పండితుల దురదృష్ట మనిపించును.

ఈ విధముగా ఈ శాస్త్రి మహోదయులు అపూర్వముగా జగన్నాథ పండితుని కవితా, పాండితీ ప్రతిభా విశేషములను ఉల్లేఖించుచు షాజహాన్ సభలో కేవలము పండితరాజుగానేకాక గాయకరాజుగా కూడా విరాజిల్లెనని సప్రమాణముగా నిరూపించిరి. ఇంతకు జగన్నాథునకు "పండితరాజు" బిరుదము "కవి గాయక పండితరాజు" అను బిరుదమునకు ఉపలక్షకముగా గ్రహింపవలయును. ఇట్లు అనేక విషయములను సప్రమాణముగా సరళమైన మధురమైన సంస్కృత వాక్యములతో ప్రతిపాదింపబడుచున్న ఈ గ్రంథము సర్వులకూ ఆనందదాయకము మరియు విమర్శకులకు మార్గదర్శకము. ఈ గ్రంథమును సర్వులూ పఠించి అభినందింపవలసియున్నది.

**డా॥ ఎస్. యస్. రామానుజ తాతాచార్యులు**

(డా॥ N. S. రామానుజ తాతాచార్యులవారి సంస్కృత ప్రసంగము నకు ఆంధ్రీకరణము.)



రాష్ట్రపతి అవార్డు గ్రహీత
మహా మహోపాధ్యాయ, తర్కవేదాంత సామ్రాట్,
న్యాయవేదాన్త రత్నాకర, తర్కవేదాంత శాస్త్రనిధి.

**మద్దులపల్లి మాణిక్యశాస్త్రి**

విజయవాడ

శ్రీ జగన్నాథ పండితరాజ సత్యచరిత్రను సావధానంగా అవలోకించగా మహాశ్చర్యము కలిగినది.

శ్లో॥ "యద్యత్ విభూతి మవ్యక్తం, శ్రీమదూర్జిత మేవ వా
తత్తదేవావ గచ్ఛత్వం, మమ తేజోంశ సంభవమ్॥"

అను భగవదుక్తిని పురస్కరించుకొని సర్వబ్రహ్మాండ కారణభూతమైన పరమాత్మయొక్క దివ్యతేజస్సు శ్రీ పండితరాజమూర్తిలో ప్రవేశించి లోకము నకు పరమానందమును కలుగజేసినదని చెప్పుటలో అతిశయోక్తి లేదు.

శ్లో॥ సకల సచేతశ్చే తశ్చమ త్కృతిం యా చరీకరోతిగిరా,

రచనా సైవ చ రచనా" యన్నట్లు సహృదయ హృదయా హ్లాదకరమగు పండితరాజ మహాకవి రచన వర్ణనాతీతము. అత్యంత విలక్షణ మగు వారి దివ్యవాక్కును విన్నవారు ఇతరత్ర దోష దర్శనము చేసినను వారి గ్రంథముల యందు ఏ మాత్రమూ దోషదర్శనము చేయుటకు అవకాశము లేదని కొంతమంది మహామహులు నాతో చెప్పిరి. నేను విజయవాడలో చుండూరు వెంకటరెడ్డిగారు స్థాపించిన సర్వతంత్ర స్వతంత్ర కళాశాలలో కొన్ని సంవత్సరములు తర్కవేదాంత శాస్త్రములయందు అధ్యాపకుడుగా యుంటిని. ఆ సంస్థలో వారి గురు జయంతి 5 రోజులుగాని, 9 రోజులుగాని ప్రతి సంవత్సరము చేస్తూ ఉండేవారు. అందులో ఒకరోజు "పండితరాయ వర్ధంతి" అను కార్యక్రమమును నడిపేవారు. ఆ జయన్తి దివసములలో కాశీ నుండి ద్రవిడ రాజేశ్వరశాస్త్రిగారు, దేవనాయకాచార్యులుగారు, మరికొందరు మన ప్రాంతీయ పండితులుకూడా వస్తూండేవారు. ఆ పండితరాయ వర్ధంతి దినములలో కొన్ని పర్యాయములు జగన్నాథ పండితులవారి చరిత్రను గూర్చి

విమర్శించిరి. పాండిత్యము, రచనా సామర్థ్యమూ నిరుపమానమేగాని యవనీ పతిత్వ విషయ మేమిటనగా లవంగీ పతిత్వమనునది శిష్టాచార గర్హితము గదా యని కొందరు విమర్శించిరి. అంతట రాజేశ్వరశాస్త్రిగారు లవంగీ పతిత్వము మిథ్యాభూతమని, వారు (యవన ప్రభువులు) వీరియందు చూపిన ప్రేమచేత ఇట్లు ప్రతీతి కలిగినదేగాని సవ్యము కాదు. మహాపారమార్థిక జీవి. మహా సనాతన ధర్మావలంబి. ఆ మహానుభావుడు గంగాలహరీ అను గ్రంథమును రచించి గంగాతీరమున కూర్చుని ఒక్కొక్క శ్లోకము చదువుచుండగా గంగా నది ఒక్కొక్క మెట్టు పైకి వచ్చి వారి సమీపమునకు వచ్చినదని, వీరు రచించిన గంగా లహరిని నాటినుండి నేటివరకు ఆ దేశస్థులు గంగాతీరమందు చదువుదురని రాజేశ్వర శాస్త్రిగారు సభలో చెప్పిరి. వారు రచించిన రస గంగాధర గ్రంథములో "ప్రమోద భరతుందిల" అని ఈశ్వర తాండవమును గురించి రచించిన శ్లోకమును చూడగా సూతసంహితలో ఈశ్వర తాండవ మును గూర్చి వ్యాసులవారు ప్రతిపాదించిన విషయమే గదా యనిపించినది. సర్వశాస్త్ర పురాణ ఆగమములను, సంహితలను పరిశీలించిన మహానుభావుడు, అపర బృహస్పతి అనుటలో సందేహము లేదని మహాపండితులు సభలో ప్రతిపాదించిరి. ఈవిషయమును నేను సభలో పండితులకు స్వాగతోపన్యాసము వ్రాసి పాల్గొన్నవాడను. అదియేగాక వీరు రచించిన రసగంగాధరాది గ్రంథములను అనేక పర్యాయములు పాఠము చెప్పియుంటిని గనుక వారు మహర్షితుల్యులని నా యభిప్రాయము.

శ్రీ జగన్నాథ పండితరాజ సత్యచరిత్రను రచించిన బ్రహ్మశ్రీ ఖండవిల్లి సూర్యనారాయణశాస్త్రిగారు చాలా ప్రతిభా శాలురని వారి చరిత్రను చక్కగా సహృదయులకు అందించిరని, వారి చరిత్రను వ్రాయుటకు వీరికే సామర్థ్యము కలిగియున్నారని, పండితరాజ ప్రేరణతోనే వీరికి చరిత్ర రచించు సంకల్పము కలిగినదని, లవంగీ గాథ యసత్యమని నిరూపించుటలో వీరి పరిశ్రమ సార్థక మైనదని నా త్రికరణశుద్ధి పూర్వక యభిప్రాయము.

ఇట్లు
మద్దులపల్లి మాణిక్యశాస్త్రి

"సాహిత్య విద్యాప్రవీణ", "అర్షవిద్యాభూషణ"
"భాగవతసుధాసింధు" "మధురభారతి"
మల్లాప్రగడ శ్రీరంగారావు

"శ్రీ శారదా సదనము"
సర్కిల్ పేట
మచిలీపట్టణం-521 001

# జగన్నాథ పండితరాజ సత్యచరిత్ర

ఈ గ్రంథమును రచించినవారు బ్రహ్మశ్రీ ఖండవిల్లి సూర్యనారాయణ శాస్త్రిగారు. వీరు విపశ్చిద్వరేణ్యులే గాక విమర్శకాగ్రేసరులు కూడ అని యీ గ్రంథము నిరూపించుచున్నది.

అమరభారతిలో అనన్య పాండితీ ప్రతిభగల వీరు శ్రీ జగన్నాథ పండిత రాయలపై గల యెక్కువ మక్కువతో అనేక సంస్కృతాంగ్ల హిందీ గ్రంథము లను పరిశీలించి పరిశోధించి పండితరాజైన జగన్నాథుని సత్య చరిత్రను లోకాని కందించిన సత్యదీక్షా దక్షులు.

పరిశోధన అంటే యిలా ఉండాలి అని యీ గ్రంథము పరిశోధకులకు మార్గదర్శకమై అత్యంతము ఉపాదేయ మగుచున్నది.

ఈ నాడు జంతువులపై, పక్షులపై, కాయగూరలపై గణించి గుణించి పరిశీలన పేరుతో వ్రాసిన వారందరికి డాక్టరేట్ పట్టాలను ప్రదానం చేయు చున్న విశ్వకళా పరిషత్తులు ఈ గ్రంథ రచయితకు ఎన్ని డాక్టరేట్ పట్టాలను ప్రదానం చేసినా వీరి పరిశోధనా శైలి పండితుల తల లూపించి "విమర్శ కాగ్రణి" అను ప్రశంసకు పాత్రమైన దనుట సత్యదూరము కాదు.

పండితరాయల జన్మభూమి నిర్దేశము నుండి యారంభమైన పరిశీలన, లవంగీ విషయక మిథ్యాపవాద ఖండనతో సమాప్తమై పుటం పెట్టిన బంగారము వలె (నికషోపల ఘట్టిత సువర్ణమివ) జగన్నాథ పండితరాయలకు కనకాభిషేకము చేసినది.

జగన్నాథ పండితరాయల కవితా వైశిష్ట్యమును, భావనా సౌందర్య మును, ఔచితపద ప్రయోగమును ఈ రచయిత బహుధా నిరూపించెను.

పండితరాయల భామినీ విలాస కావ్యంలో 73వ ప్రాస్తావిక శ్లోకంలో "గీర్భిర్గురూణాం పరుషాక్షరాభిః.... మణయో వసంతి" అని ఉత్తమ జాతి రత్నము కూడా ఒరిపిడి పెట్టనిదే మహారాజుల మకుట మలంకరింపదని, క్రమశిక్షణా ప్రభావము సోదాహరణముగా నిరూపించిరి.

తన రసగంగాధర ప్రథమాననంలో "పాషాణాదపి పీయూషం........ లక్ష్మీకాంతం మహాగురుం" అను శ్లోకమున మహాగురువుగా తన పితృ పాదులపై పారమ్య భక్తిని ప్రకటించెను. తండ్రినే మహా గురువుగా భావించిన పండితరాయలు తండ్రిని మించిన తనయుడని ప్రశంస నందెను.

"కుంభః పరిమిత మంభః".... జనకం నిజేన చరితేన" ఈ శ్లోకమున పితృగతమైన విద్యాకీర్తిని అధిగమించినట్లు స్పష్టము.

కవి సార్వభౌమ బిరుదమందిన పండితరాయలు వైదేశిక పండితుల ప్రశంసలుకూడా అందుకొనెను. ప్రాంచెస్ బర్నియర్ ప్రసిద్ధ ఫ్రెంచ్ వైద్యుడు తన యాత్రా గ్రంథంలో పండిత రాయలు అప్పటి కాశీ పండితులందరిలో ముఖ్యాచార్యుడని వ్రాసెను.

పరాజితులైన పండితులు పండితరాయల ప్రతిభను సహింపలేక అతని కీర్తికి కళంకమును ఆపాదించదలచి అనేకములైన అపవాదులను ప్రచారము చేసిరి.

పరోక్షముగా జరిగిన ఆ ప్రచారమునకు జగన్నాధ పండితుడు అన్యాపదేశ కవితా ముఖంగా "కస్తూరికాం తృణ భుజాం"......నిక్షిపతి చేత్సకలోపకారః" అని వైరి వర్గమునకు గుణపాఠము చెప్పెను.

కవితా సౌందర్యమునకు అన్యాపదేశోక్తి ఒక విచిత్రాలంకారము,

కిం మాలతి! మ్లాయసి మాం విహాయ
చుచుంబ తుంబీ కుసుమం షడంఘ్రిః।
లోకే చతుర్భి శ్చరణైః పశుస్స్యాత్
సషడ్భి రత్యర్థ పశుర్న కిం స్యాత్॥ —అను శ్లోకములో



చతుష్పాద జంతువును, షట్పద జంతువును పేర్కొని, చతుష్పాదము కల పశువుకంటే షట్పదియైన భ్రమరము ఏకార్థపశువు అను అర్థమున మత్సరగ్రస్తులైన వారికి చెంపదెబ్బకొట్టినట్లు సమాధానమిచ్చెను.

తృతీయ ప్రకరణమున జహంగీరు చక్రవర్తి సభలోని పండితరాయల కవితా చమత్కారమును ప్రశ్నోత్తరాలంకారమునకు లక్ష్యంగా "శ్యామం యజ్ఞోపవీతం........సరితాం సర్వతస్సంగమేన" అను శ్లోకమును ఉదహరించెను.

ఇట్టి ప్రఖ్యాత విద్వాంసుడైన పండితరాయలు షాజహాన్ చక్రవర్తి ఆస్థానమున అర్థసింహాసన మలంకరించి అనితర సాధ్యమైన అనర్ఘ పదవిని సంపాదించెను. ఆతని ఆశ్రయమున మహాకవి సంతృప్తుడై అన్యుల సన్మాన సత్కారములను తృణప్రాయముగా భావించినట్లు "ఢిల్లీశ్వరోవా జగదీశ్వరోవా....లవణాయవాస్యాత్" అను శ్లోకము స్పష్టము చేయుచున్నది.

చతుర్థ ప్రకరణమునందు పండితరాజ విరచితమైన పంచలహరీ రచనా వైదగ్ధ్యమును ఈ రచయిత బహుధా ప్రశంసించెను. సుధాలహరిలో సూర్య కిరణస్తుతి ప్రతిపాదకమైన భావనా విశేషములను ఉపనిషన్మంత్రములతో సమన్వయముచేసి ప్రకృతి శాస్త్ర రహస్య ప్రకాశనముకూడా కావించిన ఖండవిల్లి వారి పరిశీలనాశైలి ప్రశంసనీయము.

గంగా లహరిలో "స్ఫురత్కామక్రోధ ప్రబలతర .... అను 26వ శ్లోకమున" నకోప్యేతావంతం ఖలు" అను 30వ శ్లోకమున గంగా మాహాత్మ్యమును బహుముఖములుగా వర్ణించిన తీరు చిరస్మరణీయము.

పండితరాయలు తనకు పరమ గురువైన శ్రీకృష్ణ పండితుని యందలి గౌరవముచే గురువుకు ద్రోహము చేసిన భట్టోజీ దీక్షితునిపై ప్రతీకారము చేయదలచి ఆయన రచించిన "మనోరమా" వ్యాఖ్యకు "మనోరమా కుచ

మర్దనము" అనే ఖండన గ్రంథాన్ని రచించి పరమ గురువుపై పరాభక్తిని ప్రకటించెను.

పండిత రాయలు రచించిన గ్రంథములన్నింటిలో రసగంగాధరము సర్వాలంకారికులకు శిరోధార్యమైన అనర్ఘ మణిహారము. శబ్దార్థములు కావ్యమని ప్రతిపాదించిన అన్యులకంటే రమణీయార్థ ప్రతిపాదక శబ్దమే కావ్యమని పండితరాయలు తన రసగంగాధరమున సోదాహరణముగా నిరూపించెను.

ఇతని భామినీ విలాస కావ్యమును ఆధారముగా చేసుకొని మత్సర గ్రస్తులైన పండితులు లవంగీ సంసర్గ దోషమును ఆపాదించిరి. ఆ అపవాదమును ఈ రచయిత కడు సమర్థనీయముగా ఖండించి బహు గ్రంథముల నుండి ప్రమాణములను సేకరించి ప్రతిపక్షుల మాత్సర్యమే ఈ అపవాదమునకు మూలమని పండిత రాయల రచనలలో అందునను శృంగార ప్రధానమైన భామినీ విలాస కావ్యమున లవంగీ విషయక ప్రసంగమే మాత్రము లేకుండుటను ఉదహరించి పండితరాయల పవిత్రకీర్తి పతాకను సారస్వతాకాశాన ప్రభావితము చేసినారు.

ఇట్లు శ్రీ ఖండవిల్లి సూర్యనారాయణశాస్త్రిగారు తమ మేధా కౌశలముచే నిశిత పరిశీలనా పాటవముచే బహుగ్రంథ పరిశీలనచే పండితరాయల కవితా ప్రశస్తిని నిరూపించి లవంగీ సంసర్గ మిథ్యాపవాదమును, సప్రమాణముగా. సోదాహరణముగా, సయుక్తికముగా ఖండించి సారస్వత లోకమునకు పవిత్ర నీరాజనమందించిరి. గుప్తమైన పండితరాయల ప్రతిభను పరిశీలనా రూపముగా ప్రకటితము గావించి సారస్వతేయులకు మధురోపాయనమును అందించిన శాస్త్రిగారు సర్వథా వందనీయులు, అభినందనీయులు.

స్వస్తి

— మల్లాప్రగడ శ్రీరంగారావు



**Dr. R. A Padmanabha Rao I B (P) S**
Station Director
All India Radio.

ఖండవిల్లి వారు లబ్ధ ప్రతిష్ఠులు. వారిది పండిత కుటుంబం.

శ్రీ సూర్యనారాయణశాస్త్రిగారు ఈ గ్రంథంలో జగన్నాథ పండితరాయలను గూర్చి ఒక పరిశోధనా పత్రాన్ని సమర్పించారు. ఆధునిక కాలంలో పరిశోధన పేర గిరిశోధన జరుగుతోంది. ఇందులో అలాగాక పండితరాయలను గూర్చి క్షుణ్ణంగా పేర్కొన్నారు.

జగన్నాథ పండితరాయల జన్మస్థలాన్ని గూర్చిన వివాదాన్ని సాకల్యంగా పరిశీలించారు. వైదేశిక పండితుల సాక్ష్యంగూడా ఉటంకించారు ఢిల్లీ దర్బారులో కొలువు సంపాదించి తన ప్రతిభా పాండిత్యాలను ప్రదర్శించి ప్రభువుల మెప్పు పొందాడు. పండితరాజ పదవి ప్రాప్తించింది. అక్కడ అయన మహోచ్ఛదశ నందుకొన్నాడు.

సూర్యనారాయణశాస్త్రిగారు పండితరాజు రచనల నన్నిటినీ ప్రస్తావించి వాటిలోని రస మాధుర్యాన్ని చవి చూపించారు. మనోరమా కుచమర్దనం అనే ఖండన గ్రంథాన్ని వ్రాయడానికి దారితీసిన పరిస్థితుల్ని వివరించారు. రసగంగాధరంలో పండితరాయల బహుముఖ వైశిష్ట్య ప్రదర్శనం అద్భుతం. సూర్యనారాయణశాస్త్రిగారి వాదనా పటిమ ఉపపత్తులతో కూడి భావ గాంభీర్యంగా సాగిపోయింది.

ముక్తక శ్రేణికి చెందిన భామినీ విలాస ప్రస్తావన శృంగార విలాస వైశిష్ట్యము సోపపత్తికంగా వివరించబడ్డాయి. 15 గ్రంథాల పట్టిక వివరంగా ఇచ్చారు. లవంగీ విషయకంగా మిథ్యాపవాదం పండితరాయలపై పడిందని రచయిత ప్రగాఢమైన నమ్మకం దానికి ఆధారాలు చూపారు. ఈ గ్రంథం సంస్కృత కవి పండితులకు ఆస్వాదయోగ్యమైన రసకుల్య! ఇది ప్రచురితం కావడం ముదావహం. ఇలాంటి పరిశోధనా గ్రంథాలు ఇటీవలి కాలంలో అరుదుగా వస్తున్నాయి.

—ఆర్. అనంత పద్మనాభరావు

## శ్రీ కోరాడ మహాదేవశాస్త్రి రిటైర్డ్ ప్రొఫెసర్

బ్రహ్మశ్రీ ఖండవల్లి సూర్యనారాయణశాస్త్రి గారు జగమెరిగిన విద్వాంసులు. తూర్పు గోదావరిజిల్లా "కోనసీమ"లో శ్రీ జగన్నాథ పండిత రాయల జన్మస్థలమైన "మునిఖండ" (ముంగండ) గ్రామానికి చెందినవారు.

వీరు గురుకులంలో 12 సం॥లు కృష్ణయజుర్వేదాధ్యయనం చేశారు. పరినిష్ఠితులైన పండితులవద్ద,వ్యాకరణ,వేదాంత,అలంకార,జ్యోతిశ్శాస్త్రాలను అధ్యయనంచేసి విజ్ఞులవద్ద ఆధునిక విమర్శన పద్ధతులను తెలుసుకున్నారు.

ఈ విశిష్ట సంస్కారంతో వీరు శ్రీమద్రామాయణమును, శ్రీ కాళిదాస కవీంద్రుని కావ్యాలను పరిశీలించి 66వ సంవత్సరంలో ప్రప్రథమంగా "కాళిదాస హృదయము" అను ప్రామాణిక గ్రంథమును రచించి, ఆంధ్ర శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయాధికారుల అంతరంగాలను ఆకర్షించారు.

శ్రీ పండితరాజు యొక్క సత్య చరితాన్వేషణకై శ్రీ శాస్త్రిగారు మైసూర్, కాశీ, రాజస్థాన్, జయపూర్ చిదంబరం యూనివర్సిటీ పండితుల సిద్ధాంత వ్యాసాలను పరిశీలించి సంస్కృత భాషలో—

"శ్రీ జగన్నాథ పండితరాజ మహాకవిః" అనే ప్రామాణిక సత్య చరిత్ర గ్రంథాన్ని రచించి ప్రచురించారు.

ఇంకా మరాఠీ భాషలో "పండితరాజ చరిత్ర" వ్రాసిన బొంబాయి వాస్తవ్యులు ప్రొ॥ ఆర్. బి. ఆఠవలే వంటి ప్రామాణిక పండితులు శ్రీ శాస్త్రి కృతమైన ఈ సంస్కృత సత్య చరిత్ర అన్ని విధాలా ప్రామాణిక గ్రంథ మైనట్లు తమ నిష్కర్షను తెలిపారు.

మరొక విశేషమేమనగా ఈ గ్రంథములో 5వ ప్రకరణంలో పండిత రాజు యొక్క అపూర్వము అద్భుతములైన కొన్ని వర్ణనములు శ్రోతల చిత్తాలను చిగురింపచేస్తూ ముస్లిం ప్రభువుల చిత్తాలను మెత్తబరచి, హైందవ సంస్కృతికి ఈ ప్రభువులవల్ల గతంలో జరిగిన అనర్థాలు ఇటుపై జరగ కుండగ అరికట్టినవి.

మన పండితరాజు ధర్మమా అని ఆంధ్రుల కీర్తి దశదిశలా వ్యాపించి అజరామరమయింది. ఇటువంటి శ్రీ సూర్యనారాయణశాస్త్రి యొక్క "సంస్కృత పండితరాజ చరిత్రకు" శ్రీ శాస్త్రికృతమైన యథా మాతృకమైన ఆంధ్రానువాదము ప్రస్తుతంలో ఆంధ్ర పాఠకుల హస్తకమలములను అలంక రించి "శ్రీ జగన్నాథ పండితరాజ సత్య చరిత్ర" మాతృకవలె ఆంధ్ర మహా శయులకు మహత్ప్రయోజనకారి కాగలదని నా నిశ్చితాభిప్రాయము

అనంతపురం
20-8-96

ఇట్లు,
డా॥ కోరాడ మహాదేవశాస్త్రి

**VIDWAN C. L. NARAYANA B.A.,**
GRI Sanskrit Pandit
Vivekananda Centenary High School
Azitsingh Nagar
VIJAYAWADA-15

బ్రహ్మశ్రీ వేదమూర్తులైన ఖండవిల్లి సూర్యనారాయణశాస్త్రి మహోదయులకు సహస్రాధిక నమస్సులు.

మీరు నా యందలి వాత్సల్యముతో పంపిన "శ్రీ జగన్నాథ పండిత రాజ సత్య చరిత్ర"ను అత్యంత ప్రీతితో చదువుట జరిగినది. నా వంటి అల్పజ్ఞుని అధికుని చేయుటకే మీరిట్లు నన్నాదేశించితిరని భావించుచున్నాను. "పుష్పమాలాను షంగేణ సూత్రం శిరసి ధార్యతే"ఖలు.

ఇక సత్య చరిత్రమున పండితరాజ బాల్యమున చెప్పబడిన క్రమశిక్షణ విషయములు నేటి పాలకులు, విద్యావేత్తలు, తల్లిదండ్రులు అవశ్యము తెలిసికొనదగినవి.

పండితరాజ జైత్రయాత్ర, సమగ్రదృష్టి, వైరివర్గమును ఉచితమైన రీతిలో ఎదుర్కొన్న విధము ఉదాత్తము; లవంగీ గాథ అసత్యమని, కేవలము పండితరాజు కీర్తిప్రతిష్ఠలను సహించలేని అసూయాపరుల కల్పిత గాథయని సోపపత్తికముగా చేసిన మీ నిరూపణము సర్వజన ఆమోద యోగ్యము. తన గ్రంథముల దోషములకు తావివ్వక ఇతర గ్రంథములలో గల దోషములను సవరించి, పూరించుటలో వారి ప్రజ్ఞావిశేషములు నిరుప మానములు. ఇందులకై మీరు చూపిన అభిప్రాయములు నిర్దుష్టములైనవిగా భాసిల్లుచున్నవి.

పండితులకు, విమర్శకులకు, సంస్కృత పఠన పాఠనాభిలాషులకు మీ ఈ పొత్తము "కరదీపిక" యనుటలో నెట్టి అతిశయోక్తియుగా నేరదు.

వయో వృద్ధులు, జ్ఞానవృద్ధులు, వేద విద్యన్మూర్తులు, పండితరాజ జన్మస్థల నివాసులైన మీకు గాక మరెవ్వరికీ కార్యము సాధ్యము.

ఇట్టి మహత్కావ్యముచే ఆంధ్రలోకమును అనుగ్రహించిన మీకు శత సహస్రాధిక నమోవాకములు.

ఇట్లు,
బుధజన విధేయుడు
విద్వాన్, చల్లా లక్ష్మినారాయణ
కార్యదర్శి
శ్రీ జగన్నాథ పండితరాజ పీఠమ్
విజయవాడ శాఖ

# మనవి

దిగ్గజాలవంటి పండితులకు సింహస్వప్నమై భాసిల్లిన శ్రీ జగన్నాథ పండితరాజుపై ప్రచారంలో ఉన్న అపవాదును తొలగించి వారి సత్య చరితను లోకానికి తెలుపుటకై శ్రీ శాస్త్రిగారు భారత దేశంలోని ప్రధాన పండితుల అభిప్రాయాలను స్వీకరించి ప్రధాన గ్రంథాలను పరిశీలించి లవంగీ గాథా విషయకమైన అపవాదునుతొలగిస్తూ సహేతుకంగా నిరూపిస్తూ ఈ గ్రంథాన్ని రచించినారు "స్పర్ధయా వర్ధతే విద్యా" అనునట్లు స్పర్ధవలన విజ్ఞాన దాయకాలైన అనేక గ్రంథా లుద్భవిస్తాయి. ఈర్ష్యతో విద్య - విజ్ఞానం నశిస్తాయి. పండితులకు పండితులే శత్రువులైనట్లు ప్రతిపక్షీయులు జగన్నాథునిపై ఆరోపించి ప్రచారం చేసిన అసత్యగాథను రూపుమాపుటకు శ్రీ శాస్త్రిగారు చేసిన కృషి మాటలకందనిది. వీరి ఈ పరిశ్రమను అర్థం చేసికొని ఆంధ్ర లోకం హర్షిస్తే శ్రీ శాస్త్రిగారి శ్రమకు ఫలితం తప్పక లభించగలదు. ఆంధ్రుడై తన పాండితీ ప్రాభవంచేత జగద్విఖ్యాతి గాంచిన శ్రీ జగన్నాథ పండితరాజు మన మనస్సులలో సదా నిలిచి యుండగలడని మనవి చేస్తున్నాను.

బ్రహ్మశ్రీ వేదమూర్తులైన ఖండవిల్లి సూర్యనారాయణశాస్త్రి గారు నా యందలి వాత్సల్యంతో ఈ జగన్నాథ పండితరాజ సత్య చరిత్ర"ను పరిశీలించి ముద్రించు పనిని నాకప్పగించినారు. ముద్రణ విషయకములైన దొసగులున్నచో పాఠక సహృదయులు మన్నించగలరని కోరుచున్నాను.

శ్రీ శాస్త్రిగారి శుభాశీస్సులను సదా కోరుచున్న

బుధజన విధేయుడు
ఉపద్రష్ట వేంకట కృష్ణయ్య
అధ్యక్షుడు
శ్రీ జగన్నాథ పండితరాజ పీఠమ్
విజయవాడ - శాఖ

27-7-96

ఓం

# శ్రీ జగన్నాథ పండితరాజ సత్య చరిత్ర

శ్రీ మహాగణాధిపతయే నమః

శ్రీ శారదాంబా దేవ్యై నమః

లోక కల్యాణ సంపాదన సమర్థులైన వాల్మీకి మున్నగు మహాకవులవలె జగన్నాథ "పండితరాజ" మహాకవి కూడ తన జన్మస్థలమును గూర్చి తన గ్రంథాలలో తెలుపుకొనలేదు. "వసుధైక-కుటుంబక" భావ భాసితులైన మహాకవులకు విశాల విశ్వములో తమ జన్మస్థల నిర్దేశం ఇష్టం లేకపోవచ్చును. కనుక ఇటువంటి మహాకవులయొక్క జన్మస్థల కాలాదులు, సత్యవిషయ సజ్జితములైన చరిత్ర గ్రంథములనుండి తెలియదగి ఉన్నాయి.

## జన్మభూమి నిర్దేశం

ఉత్తరప్రదేశ్‌లోని "ముజఫర్" పట్టణ మందున్న "ధర్మసమాజ" సంస్కృత కాలేజీలో అధ్యాపకులైన ఆచార్య శ్రీరామచంద్ర మిశ్రులు తమ "సంస్కృత సాహిత్యేతి హాస" గ్రంథంలో పండితరాజుయొక్క జన్మభూమిని గూర్చి ఇలా వ్రాశారు.

"తైలింగ దేశాఽవయవమున గండాఽభిధ (ముంగండ) గ్రామవాసీ, వేగినాటి జాతీయః జగన్నాథ - పండితరాజః పూర్వగోదావరీ మండలస్య (తూర్పు గోదావరిజిల్లా) భూషణమాసీత్ తస్య అభిజనంనామ (ఇంటిపేరు) "ఉపద్రష్ట" ఇత్యాసీత్ అని వ్రాసినారు. ఇట్లే యమ్. కృష్ణమాచార్య పండితులు "హిస్టరీ ఆఫ్ క్లాసికల్ శాంస్క్రిట్ లిటరేచర్" అనే తమ గ్రంథంలో—

"Jagannadha was a Tailinga Brahmana of the Veginati Sect of the village Munganda in East Godavari Dt. His family name was upadrasta" అని చెప్పినారు. ఇంకా 'విమర్శ కాగ్రేసర, యల్. అర్. వైద్య, శివరామ్ మహాదేవ పరాంజపే ప్రొఫెసర్ పూనా దక్కన్ కాలేజ్, ఇదే విధంగా ఆంధ్రదేశీయులైన ప్రసిద్ధ చరిత్రకారులు, ఆంధ్ర వేగినాటి శాఖీయులు కోనసీమవాసులైన వృద్ధపండితు లందరును, ఇట్లే "కీర్తన రత్నాకర" శ్రీ కారుపల్లి శివరామ్‌దాసుగారు, "కవి సార్వభౌమ" జగన్నాథ పండితరాయ చరిత్ర అనే తమ కన్నడభాషా గ్రంథమందును (చూ. S. P. L. Press Mysore 1932) వీరందరును పండితరాయల జన్మభూమి, తూర్పు గోదావరి జిల్లాకు చెందిన "మునిఖండ" (ముంగండ) గ్రామమేనని ఏకగ్రీవంగా అంగీకరించారు. ఇంకో విశేష మేమనగా అగ్రహార పంచకంలో "మునిఖండ" గ్రామమునకు మాత్రమే.

1. "పండితరాజ గ్రామము" అనే ప్రత్యేక ప్రసిద్ధి కాశీలో ఇప్పటికినీ వాడుకలో ఉండటం నేను స్వయంగా కాశీలో విన్నాను వేగినాటి కులములో తను పుట్టినట్లు పండితరాజు తన "ఆ సఫవిలాస" గ్రంథాంత గద్యంలో స్పష్టంగా తెలిపినాడు. పండితరాజ పౌత్రుడు కూడ ఈ విషయాన్ని తన "భామినీ విలాస - భూషణ" వ్యాఖ్యాన గ్రంథంలో విశదీకరించినాడు. "ఇతి శ్రీమదఖిలాంధ్ర వేగినాటి కులావతంస "పండిత రాజ" జగన్నాథ వినిర్మితే భామినీ విలాసే" ఆంధ్ర వేగినాటి శాఖీయులైన బ్రాహ్మణులు ఇప్పటికినీ ముగండ గ్రామంలో అధికంగా నివసించటమే గాక "ఉపద్రష్ట" అనే గృహనామం కలవారు, "మేము పండితరాయల వంశంలో పుట్టిన వారమని చిరకాలం నుండీ నొక్కి వక్కాణిస్తున్నారు. ఇందులకు గల బలమైన చారిత్రక ప్రమాణ మిది.

ఇప్పటికి సుమారుగా 60 ఏళ్ళ క్రితం "ఉపద్రష్ట సుబ్రహ్మణ్య శాస్త్రి గారు" అనే ముంగండ గ్రామ వాస్తవ్యులు (వేగినాటి శాఖీయులు) ముంగండలో ఉండటం నేనెరుగుదును. వీరు "శ్రీ వేదమాత్రాది స్తుతిరేఖా



నక్షత్రమాల్యం" అనే తమ 103 వ లఘుకృతిలో, "ఆద్యాంబికా స్తుతి" సందర్భంలో చెప్పిన పద్యమిది.

"నిత్యశ్రీ మునిఖండ నామ్ని సుపురే గోదావరీ తీరగే
సత్యశ్రీ పద వేదవాద రుచిరే సత్సర్వ విద్యాఽకరే।
భృత్యంమాం ఉపదేష్టృ పండిత మహారాయాఽన్వవాయాఽకరం
సత్యం మాంకురుతేఽఖిలాఽఢ్య మిహ సుబ్రహ్మణ్య మాద్యాంబికా"॥

పరంపరగా వచ్చుచున్న ఈ నిదర్శనములన్నీ పండితరాజుయొక్క జన్మస్థలం "మునిఖండ గ్రామమే" అని అభివ్యక్తం చేస్తున్నాయి.

కాని ఈ పండిత కిశోరుని బాల్య వయస్సునందే తండ్రి "పేరుభట్టు" పండితుడు సపరివారంగా తన "మకామును ముంగండనుండి కాశికి మార్చటం చేత, ఈ మహాకవియొక్క బాల్యచరిత్ర ఆంధ్ర దేశీయులకు అపరిచితమైన విషయం విచారకరం.

## బాల్యము - విద్యాభ్యాసము

"ఉపద్రష్ట" వారందరు ఋక్ శాఖీయులు. ఋక్ శాఖీయుడైన జగన్నాథ బాలుడు "గర్భాఽష్టమ వయస్సునందే తండ్రిచే "ఉపనయన సంస్కారంచే సంస్కరింపబడి తండ్రి వద్దనే ఋగ్వేదమును, ఆవేదంతోబాటే క్రమంగా కావ్య నాటకాఽలంకార, వ్యాకరణ శాస్త్ర గ్రంథములను సలక్షణం గాను, "క్రమశిక్షా" పూర్వకముగాను అధ్యయనం చేసినాడు. ఉపనయనంలో నాల్గవరోజున, "మేధా జనన" సంస్కారంచేసి ప్రణవ, శ్రద్ధా, మేధా దేవతలను నూతన వటువు పూజిస్తాడు. ఈ మేధా జనన సంస్కారం, మేడిచెట్టు క్రింద చేసిన వేదికమీద (గోమయాదులతో శుద్ధంచేసి) దానిమీదకు ఆవాహనచేసిన ప్రణవ, శ్రద్ధా, మేధా దేవతలను పూజించి, నూతన వటువు జపహోమాలను చేయవలసి ఉంది. ఇలా చేసినచో ఆ ముగ్గురు దేవతల అనుగ్రహంచేత' వేదాఽధ్యయనమునకు, ఆ అధ్యయన ధారణకు కావలసినంత మేధాశక్తి, ధారణా శక్తి నూతన వటువులో ఉదయించి ఆ వటువు తన భావి జన్మలో కూడా, పూర్వజన్మలో అధ్యయనం చేసిన వేద శాస్త్రాదులను సులభంగా

ధారణ చేయగలుగుతాడు. కనుక ఉపనయంలో నాల్గవ రోజున అవశ్యంగా ఈ సంస్కారం ఆచరింపవలసి ఉన్నది.

ఇట్లే జన్మలో సంపాదించిన సంస్కారాలు అనగా అలవాట్లు తరవాతి జన్మలో కూడా, "పూర్వజన్మ సంస్కారములు" అనే పేరుతో సంక్రమిస్తాయి. ప్రస్తుతంలో జగన్నాథ బాలునకు ఈ జన్మాంతర సంస్కారాల ప్రభావంవలన పుట్టిన మేధా ధారణా శక్తుల ప్రభావంచేతనే ఆ బాలుడు 16 ఏళ్ళ వయస్సు నాటికే వేదశాస్త్రాదులందు మంచి నేర్పు సంపాదింపగలిగినాడు.

పేరుభట్టు తన పుత్రునికి అధ్యయన కాలంలో నేర్పిన "క్రమశిక్షణ" యొక్క ప్రభావం, జగన్నాథ బాలుణ్ణి అచిరభావిలోనే సర్వశాస్త్రములలో విశిష్ట విజ్ఞాన విరాజితునిగా తీర్చిదిద్దినది. అద్భుత పాండితీప్రాభవప్రకాశితునిగా కూడ మలచినది. ఈ విశిష్ట విషయమునే ఈ పండితుడు తరవాత తన "భామినీ విలాస" కావ్యంలో ఇలా చిత్రించినాడు.

"గీర్భిర్గు రూణాం పరుషాఽక్షరాభిః
తిరస్కృతా, యాంతి, నరామహత్వం ।
అలబ్ధశా ణోత్కషణా నృపాణాం
న జా తు మౌళౌ మణయో వసంతి॥ (ప్రాస్తావిక 73 శ్లో)

అనగా, తమ విద్యాభ్యాస కాలంలో బాలుడు గురువులచే కఠినపు మాటలతో తగినంతగా దండింపబడిన నాడే వారు అచిరభావిలో ఉత్తమ పౌరులై ఉన్నత విద్యావంతులై ఉన్నత పదవులను, గౌరవములను పొంద గలరు. ఉత్తమమైన "మణి"జాతిలో పుట్టిన "మణికూడా ప్రాథమిక దశలో, లోషన్సులో కడిగి రాపిడిపెట్టటం వంటి బాగుసేతలు పొందనిదే మహారాజుల మకుటాన్ని అలంకరించదు కదా!

ఈ పద్యార్థం ద్వారా మహాకవి తన 25 ఏళ్ళ లేత వయస్సులోనే, షాజహాన్ చక్రవర్తి ద్వారా మహోన్నతమైన "పండితరాజ" పదవిని పొంది చక్రవర్తియొక్క విద్వత్సభలో "సర్వాఽధ్యక్ష పదవిని" పొందటం వంటి



అపూర్వాద్భుత గౌరవాదులు పొందుటకును, తండ్రి తనకు ప్రాథమిక దశలో ఇచ్చిన "క్రమశిక్షణ"యే మూలమైనదని ధ్వనింపజేసినాడు

ఈ "క్రమశిక్ష"ను గూర్చి ఒక అజ్ఞాత మహాకవి చెప్పిన శ్లోకం, నేటి విద్యార్థులకు పదే పదే పఠనీయము, ప్రాతఃస్మరణీయము.

"ద్విజ బాలఃకరీరశ్చ, యంత్రితోఽయంత్రితఃక్రమాత్
నరేంద్రమౌళి మానంచ, నర్తకీ పద్ధతిం వహేత్॥"

అనగా, బ్రాహ్మణ బాలుడు లేత వయస్సులో "క్రమశిక్ష"ణలో పెరిగిన పక్షంలో, అచిర భావి కాలంలో మహారాజుల మకుటములచే గౌరవింప బడతాడు. ఎట్లనగా బాలుడు తన చిన్నతనంలో ఉత్తమ గురువుల "క్రమ శిక్షణలో విద్యాభ్యాసంచేసి 20 ఏళ్ళ వయస్సు వచ్చేసరికి ఉన్నత విద్యలో ఉత్తీర్ణుడై "ఉత్తమ పౌరుడు"గా తీర్చిదిద్దబడతాడు. మహారాజు పండితునకు పాదాభివందనం చేసినపుడు కిరీటం పండితుని పాదాక్రాంతమవుతుంది.

ఈవిధంగా గౌరవింపబడి క్రమంగా ఉన్నతోద్యోగంలో ప్రవేశించి అధికంగా ఆర్థికపుష్టిని, గౌరవపుష్టిని పొంది సుఖజీవనయాత్ర చేయగల్గుతాడు. ఇక వెదురుబొంగు తన లేతవయస్సులోనే వంచబడి పల్లకీబొంగు ఆకారంలో తయారైన ఇనుపచువ్వతో కలిపి కట్టబడి ఒక సంవత్సర కాలంవరకూ ఆ శిక్షణలో ఉన్నయెడల పల్లకీ బొంగు ఆకారంగల వంపులో పెరిగి ఆ వంపు నకు ఆ లేత వెదురు అలవాటువడుతుంది. అనగా అదేవంపులో అది స్థిర పడుతుంది. ఆ వంపులో పెరగటమే దానికి "క్రమశిక్షణ" అన్నమాట. అలా పెరిగిన వెదురుబొంగును తెచ్చి పల్లకీ కట్టినపుడు ఆపల్లకీలో కిరీటధారిఅయిన మహారాజు కూర్చున్నప్పుడు ఆయన కిరీటంకంటే ఆ వంగిన వెదురుబొంగు ఉన్నతస్థానంలో ఉంటుందికదా! ఆ ఉన్నతస్థానప్రాప్తియే దానికి గౌరవ స్థానంలో జీవించడంవంటిది. మరి ప్రాణంలేని వెదురుబొంగునకుకూడా మహారాజు కిరీటంకంటె అధికమైన ఉన్నతస్థాన ప్రాప్తికి కారణం, దాని లేత వయస్సులో దానికి ఇచ్చిన "క్రమశిక్షణ" అనగా వంచబడిన ఇనుపచువ్వ ఆకారంలో పెరగటమేకదా!

ఇక లేతవయస్సులో వంచబడి పెరగని, అనగా "క్రమశిక్షణ"లో పెరగని వెదురు నిట్టనిటారుగా పెరిగి లావెక్కిపోతుంది. అటువంటి వెదురు బొంగును వెతికి తెచ్చి దొమ్మరివాళ్ళ వీధుల్లో దానిని పాతిపెట్టి దానిమీదకు ఎక్కి గారడీచేస్తూన్నప్పుడు వాళ్ళ కాళ్ళతాపుళ్ళు తింటూ ఆ (వంచబడని) బొంగుకు హీనహీనంగా బ్రతకవలసిన దుర్గతి అబ్బుతుందికదా!

ఇటువంటి దుర్గతికి కారణం, దాని చిన్నతనంలో క్రమశిక్షణలో అది పెరగకపోవటమేకదా! ఇక "క్రమశిక్షణ"లో విద్యాఽభ్యాసం చెయ్యని మానవునికి ఉన్నతోద్యోగప్రాప్తి ఉండదుగాన అట్టి మానవుడుకూడా హీనంగా జీవించవలసి వస్తుందని మీదిశ్లోకంలోని భావం. ఇంతకూ తేలినదేమనగా—

తల్లిదండ్రులు తమ పుత్రునికి అతడి బాల్యంలో తగినంత క్రమశిక్షణ ఇచ్చి పెంచినప్పుడే అతడి భావిజీవితం సుఖశాంతి గౌరవాలతో గడుస్తుందనీ, "క్రమశిక్షణ"లో పెరగని సంతానంయొక్క భావిజీవితం ఏ నక్సలైట్లుగానో, తయారై ఇటు తల్లిదండ్రులకుగాని, అటు దేశానికిగాని ఉపయోగపడక భూభారంగా మాత్రమే తయారౌతుందనేది సారాంశం.

పండితరాజు భావికాలంలో తన మహోన్నత పదవీప్రాప్తికి పరమ కారణమైన తండ్రియే తనకు మొదటి "మహాగురువు" అని జనకపాదులకు ఇలా వందనంచేసినాడు.

"పాషాణాదపి పీయూషం
స్యందతే యస్య లీలయా!
తంవందే పేరుభట్టాఽఖ్యం
లక్ష్మీకాంతం మహాగురుమ్"

(చూ. "రసగంగాధరం ప్రథమాఽననం 3వ శ్లోకం)

జగన్నాథబాలుని తల్లిదండ్రులు "లక్ష్మి" "పేరుభట్టు" తండ్రియొక్క పాండిత్య ప్రకాశలీలకు బండరాయికూడా అమృతాన్ని స్రవిస్తుంది. అట్టి తల్లి దండ్రులకు వందనమాచరించెదననీ మీదిశ్లోకంలో తెలిపినాడు.



ఇట్లు పేరుభట్టు తనయుని తానే మొదట ఋగ్వేదమును, కావ్యనాటక, అలంకారశాస్త్ర, వ్యాకరణశాస్త్రములను క్షుణ్ణంగా క్రమశిక్షణతో చదివించి, శాస్త్రిలలో ఉన్నతవిద్యాఽభ్యాసమునకై సపరివారముగా తన మకామును కాశికి మార్చినాడు. కాశీలోని మహా పండితులవద్ద పేరుభట్టు షట్‌శాస్త్రిలను చదివినట్లు పండితరాజు తన "రసగంగాధరం"లోని 2వ శ్లోకంలో ఇలా చెప్పినాడు.

"శ్రీమద్ జ్ఞానేంద్రభిక్షోరధిగత సకల బ్రహ్మవిద్యాప్రపంచః
కాణా దీరాక్షపాదీరపి గహనగిరో యో మహేంద్రా దవేదీత్।
దేవాదేవాఽధ్యగీష్టస్మరహరనగరే శాసనం జైమినీయం
శేషాంకప్రాప్త శేషాఽమలభణి తిరభూత్సర్వ విద్యాధరోయః॥
(2వ శ్లోకం)

తా. "తన తండ్రి" పేరు భట్టు పండితుడు కాశీలో "జ్ఞానేంద్ర భిక్షువు" అనే గురువువద్ద వేదాంతవిద్యను, మహేంద్రపండితునివద్ద న్యాయ వైశేషిక దర్శనములను, ఖండదేవునివద్ద జైమినిమహర్షి ప్రోక్తమైన పూర్వ మీమాంసాశాస్త్రమును, శేష వీరేశ్వరపండితునివద్ద మహాభాష్యమును అభ్య సించెను. ఇట్లు ప్రామాణిక పండితులవద్ద సంప్రదాయసిద్ధంగా అధ్యయనం చేసి సర్వశాస్త్రిల్లో ప్రామాణిక పండితుడుగా గణుతికెక్కిన తండ్రినే మహా గురువుగాచేసికొని సలక్షణంగా అధ్యయనంచేసి జగన్నాథ బాలుడు అంతకంటె అధికంగా ప్రామాణిక పండితుడై "తండ్రిని మించిన తనయుడు అనిపించు కొన్నాడు. ఈ "సత్యమును" పండితరాజు, తరవాత ఇలా తెలిపినాడు.

"కుంభః పరిమితమంభః పిబతి పహో
కుంభసంభవాం బోధిం। అతిరిచ్యతేసుజన్మా
కశ్చిజ్జనకం నిజేన చరితేన॥

అనగా లోకంలో ఆయాపరిణామాల్లో కుమ్మరి తయారుచేసిన కుండ ఎక్కడ ముంచినా తన పరిమాణానికి తగినంత నీటినే గ్రహిస్తుంది. కుండ పరిస్థితి ఇట్లుండగా 'కుండ కొడుకు అనిపించుకొన్న అగస్త్య మహర్షి (అగస్త్యః

కుంభసంభవః) మూడు గుక్కలలో సముద్రాన్నంతా త్రాగేశాడు. ఒక్కొక్క పుణ్యాత్ముడు బైలుదేరినాడంటే అతడు అగస్త్యునివలె తండ్రిని విద్యాకీర్తి మహిమాదులలో ఎన్నోరెట్లు అధిగమిస్తాడు. ఈ సత్యం, పండితరాజు విషయంలో నూటికి నూరుపాళ్ళుగా సార్థకమయింది.

పేరుభట్టు కాశీలో తన గురుపుత్రుడైన శ్రీ శేషవీరేశ్వరపండితునివద్ద జగన్నాథబాలుని ప్రవేశపెట్టెను. ఆ బాలుడు సూక్ష్మమైన తన బుద్ధిపాటవంతో గురువు బోధించిన శాస్త్రీయ రహస్యములన్నిటినీ ఆకళించుకొని (అవగాహన) గురువులోని శాస్త్రీయ విజ్ఞానమునంతటినీ అచిరకాలములోనే "ఆపోశన" పట్టెను. దీనితో ఈ బాలపండితుని శాస్త్రీయ ప్రతిభ, అప్పుడే సానబట్టిన మణివలె సహజకాంతులతో మెరయసాగెను. అప్పటికీతని వయస్సు పద్దెనిమిది ఏళ్ళుమాత్రమే.

"ఉత్తమ గురువులయొక్క శాస్త్రజ్ఞాన ప్రకాశ ప్రభావములు ఉత్తమ శిష్యులలో ప్రవేశించును" అనే పెద్దల మాటకు మన బాలపండితుడే ప్రత్యక్ష ప్రమాణం.

ఈ బాల పండితుడు తన గురువునుగూర్చి-

"—అఖిలశాస్త్ర మహావర్ణమందాఽచలాయమాన
మానసానాం అస్మద్గురు పండిత వీరేశ్వరాణాం— – "

అని తన మనోరమాఖండన, గ్రంథంలో చెప్పిన గురుప్రశంసా వాక్యాన్నిబట్టి శ్రీ శేష వీరేశ్వరపండితుడు సర్వశాస్త్రాల్లో పారంగతుడని తెలుస్తూంది.

ఇంతటి మహాపండితుని ప్రబోధ ప్రభావంతో ఈ బాలపండితుడు సర్వశాస్త్రాల్లో దృఢమైన "వ్యుత్పత్తి"ని సంపాదించి, "మదమలిన కపోల భిత్తులు" కల మదపుటేనుగుల మీదకు ఉత్సాహంతో ఉరుకుటకు సిద్ధపడిన సింహకిశోరంవలె కాశీలోని పండిత దిగ్గజాలతో శాస్త్రార్థాలకై డీకొనుటకు సిద్ధపడుచుండెను. తన ఈ పాండిత్య తృష్ణను తన భామినీవిలాసంలో ఇలా తెలిపినాడు.



"దిగంతే శ్రూయంతే మదమలినగండాః కరటినః
కరిణ్యః కారుణ్యాఽస్పదమసమశీలాఃఖలు మృగాః
ఇదానీంలోకేఽస్మిన్ననుపమ శిఖానాం పునరయం
నఖానాం పాండిత్యం ప్రకటయత్య కస్మిన్మృగపతిః"

అనగా "మృగరాజు" అనిపించుకొన్న సింహం తన వాడిగోళ్ళ పాండితిని ప్రదర్శించుటకు సరిపడిన దిగ్గజాలు తనకు అందుబాటులో లేకపోవటంచేతను, లేళ్ళు మొదలైనవి తనకు "ఉజ్జీ"గా సరిపడకపోవటంచేతను, తన వాడిగోళ్ళ పాండితిని ప్రదర్శించుటకు తగిన "ఉజ్జీ" లేనందుకు వాపోవుచున్నదిట" అంటే పండితరాజు శాస్త్రార్థాలు చేయుటకు తనతో సమానమైన పండితులు అందుబాటులో లేనందుకు విచారిస్తూన్నాడని ఇందలి భావం.

## శాస్త్రార్థాలలో బాలపండితుని విజయాలు

ఇట్లే బాలపండితుడు కాశీ పండితులతో శాస్త్రార్థాలు చేస్తూన్నప్పుడు తన గురువుగారినుండి గ్రహించిన శాస్త్రీయ సిద్ధాంత రహస్యాలను అద్భుత ప్రతిభతో మేళవించి పూర్వపక్షం చేస్తూన్నప్పుడు ఎదుటి పండితులకు "ఉక్కిరి బిక్కిరి"కాగా వారు దిగ్భ్రాంతిచెంది ఎలా వాదించాలో తెలియక మౌనంవహించేవారు. ఇలా చాలామంది కాశీపండితులు బాలపండితునిచే శాస్త్రవాదాల్లో ఓడింపబడినారు. ఇలా ఓటమిపొందినవారిలో శ్రీ అప్పయ్య దీక్షితులవారు, శ్రీ భట్టోజీ దీక్షితులుగారు ముఖ్యులు. వీరు కాశీపండితులలో ఆకాలానికి ముఖ్యులు.

## బాలపండితుడు మౌల్వీలను ఓడించుట

"మౌల్వీలు" అనబడే మహమ్మదీయ పండితులు కొందరు ఒకప్పుడు రెండు విపరీత వాదాలను లేవదీసి ప్రచారంచేయసాగినారు.

మొదటివాదం ఇది :-

"ప్రసిద్ధమైన సంస్కృతభాష అరబ్బీభాషనుండి పుట్టినది."

2)

రెండవ వాదం ఇది :-

"పరశురాముడు ఇరువదియొకసార్లు క్షత్రియులను వరసపెట్టిచంపినాడు. కనుక ప్రస్తుతంలో క్షత్రియజాతి అంతరించినది. మౌల్వీలయొక్క ఈవిపరీత వాదప్రచారం రాజస్థానీయ జయపురపాలకుడైన మొదటి శ్రీసవాయీ జయ సింహ మహారాజును, వ్యాకులపరచినది. ఆ విపరీత వాదాలను పూర్తిగా ఖండించగల పండితవర్యునికొరకుగాను ఆ మహారాజు కాశీ అంతటా వెతకగా అతని దృష్టికి అప్పటికి అక్కడ ఉన్న బాల జగన్నాథ పండితుడు కనిపించి నాడు. అప్పుడా మహారాజు బాలపండితునకు వారి అసత్య సిద్ధాంతాలను తెలిపి, వారి అరబ్బీభాషతోనే వారి వాదాలను ఖండించవలసిఉన్నదనీ, కనుక 'అజమీరు'కి వెళ్ళి అరబ్బీ, ఫార్సీ, ఉర్దూబాషలలో మంచిపాండిత్యాన్ని సంపాదించి వీలైనంత తొందరలో తిరిగిరావలసినదనీ చెప్పి వలసిన ధన రాసినిచ్చి ప్రోత్సహించెను. అతడి ఆజ్ఞాఽనుసారంగా ఆపండితుడు "అజమీర్" వెళ్ళి ఆ 3 భాషలలో మంచి పాండిత్యాన్ని సంపాదించి శీఘ్రకాలంలో తిరిగి కాశీనగరానికి వచ్చాడు. అప్పుడా మహారాజు ఆ పండితుణ్ణి బాదశాహ సభకు తీసుకొవెళ్ళి మౌల్వీలను సభకు రావించినాడు. వారి సిద్ధాంతాలను ఆ పండి తుడు తనకు వినిపించవలసినదని కోరగానే వారు వినిపించినారు. వెంటనే ఆ బాలపండితుడు వారి భాషలోనే వారి వాదాల నిలాఖండించసాగాడు.

"ప్రసిద్ధ సంస్కృతభాష" అని ముందుగా మీరన్న మాటనుబట్టి అప్పటికే సంస్కృతభాష స్వతంత్రభాషగా ప్రసిద్ధిచెందిఉన్నట్లు మీరే అంగీక రించినట్లయింది, తరవాతమాట మీరు బుద్ధిపూర్వకంగా కల్పించినదని చెప్పక తప్పదు. ఎందుకనగా సంస్కృతభాష వేదభాషగా, దేవభాషగా పురాతన కాలంనుంచీ, యుగయుగాలనుంచీ అందరిచేత ఆరాధింపబడుతూ వస్తూన్న మూలభాష అంతటి పురాతన భాష, అర్వాచీనంగా పుట్టిన అరబ్బీ భాషలోంచిపుట్టిన దనడం అసంభవమే ఔతుంది. కనుక మీ మొదటివాదం ఖండితమయింది. ఇక రెండవవాదంకూడా నిలిచేదికాదు. ఎందుకనగా,

పరశురాముడు 21వసారి క్షత్రియులను చంపిన సమయానికి వెనకటి వలెనే ఆ క్షత్రియ భార్యలు గర్భవతులై ఉంటారుకదా! క్రమంగా వారి భార్యలకు కలిగిన పురుషసంతానం పెరిగి పెద్దదికాక తప్పదుకదా! తిరిగి



వారికి కలిగిన సంతానంకూడా పెరిగి పెద్దదికావటం అనేది సృష్టిధర్మమేకదా! కనుక "ఇక క్షత్రియజాతి అంతరించిపోవటం" అనే మీవాదం అర్థంలేనిదే అవుతుంది. ఇట్లు మీ రెండవవాదంకూడా ఖండితమయింది."

ఈవిధంగా బాలజగన్నాథ పండితుడు, బాదశాహ (చక్రవర్తి)కి ప్రత్యక్షంగా పరిచితుడైనట్లు "శ్రీ పురుషోత్తమ" సాహిత్యాచార్య మహాశయుడు తన "హిందీ రసగంగాధర గ్రంథభూమికలో విస్తరించి నిరూపించినాడు.

## బాలపండితునకు "కవిసార్వభౌమ" బిరుదప్రాప్తి

ఈ బాలపండితుని వలన తనకుకలిగిన "ఘనవిజయమునకు" విస్మితుడైన శ్రీసవాయీ జయసింహమహారాజు ఈ పండితుణ్ణి జయపురమునకు తీసుకొనివెళ్ళి "కనకాఽభిషేక" పూర్వకముగా "కవిసార్వభౌమ" బిరుదమును సమర్పించినాడు. అటుపిమ్మట మహారాజు కాశీలోని తన సంస్కృతకళాశాలలో అతనిని "ముఖ్యపండితుడు"గా ప్రవేశపెట్టినాడు.

ఈవిషయం పండితరాజ సత్యచరిత్రతో సమలంకృతమైన కన్నడభాషా మయ చరిత్ర గ్రంథంలో తెలుపబడింది.

(చూ. శ్రీ కారుపల్లి శివరామదాసుచే రచితమైన "కవిసార్వభౌమ" పండితరాయ చరిత్ర" కన్నడ భాషాగ్రంథం S. P. L. Press Mysore 1932

## జగన్నాథ పండితునిగూర్చి వైదేశిక పండిత సాక్ష్యం

"ఫ్రాంచెస్ బర్నియర్" అనేప్రసిద్ధ ఫ్రెంచివైద్యుడు, (ఇతడు షాజహాన్ చక్రవర్తికి సామంతుడు)

"Travels in the Mughal Empire by Burnier"

అనే తన యాత్రాగ్రంథంలో ఇలా వ్రాశాడు. (ఆ వ్రాతకు ఆంధ్రానువాదం)

"—అప్పుడు కాశీలో జయపుర మహారాజుయొక్క సంస్కృత కాలేజీలో ముఖ్య పండితుడుగా ఉన్న శ్రీ జగన్నాథపండితుడు, అప్పటి కాశీ పండితు

లందరిలో ముఖ్యాచార్యుడుగా ఉండెను.—" మరియు జగన్నాథ పండితునికి ప్రియశిష్యుడైన "దారాషుకో" యొక్క "హైందవ ధర్మప్రియత"ను గూర్చి ఆ బర్నియర్ తన యాత్రాగ్రంథంలో విశేషంగా వ్రాసెను—" (చూ. బర్నియర్ యాత్రాగ్రంథం 342 పేజి)

శ్రీ బర్నియర్ వ్రాతనుబట్టి శ్రీ జగన్నాథపండితునియొక్క అపూర్వాఽద్భుతశేముషీవైదగ్ధ్యము, శాస్త్రీయ ప్రతిభా ప్రకాశములు అనేవి అనితర సాధ్యములని అభివ్యక్తమైనది.

ప్రథమ ప్రకరణం సంపూర్ణం

# ద్వితీయ ప్రకరణం

శ్రీ జగన్నాథ పండితునిచే శాస్త్రార్థాలలో ఓడింపబడిన కాశీపండితులు మాత్సర్యగ్రస్తులై అందరును ఏకమై జగన్నాథపండితుని ఘనకీర్తికి కళంకాన్ని ఆపాదింపదలచి లేనిపోని అపవాదులను జగన్నాథునిపై ఆరోపించసాగారు. ఆ అపవాదులు జనసామాన్యంలో బాగా నాటుకొనేవిధముగా బాగా ప్రచారం చేయసాగారు. ఈ ప్రచారం అంతా వైరివర్గంద్వారా పరోక్షంలో సాగుచున్నది గాన పండితరాజుకూడా పరోక్షంగానే ఆ వైరివర్గానికి చెందునట్లు "అన్యాపదేశకవితా" ముఖానవారికి సూటిగా సమాధానం చెప్పినాడు.

## అన్యాఽపదేశకవితాఽవతారము

శ్రీ జగన్నాథ పండితుడు తన అవకాశ సమయాలలో అన్యాపదేశ పద్యాలను అధికంగానే అనగా సుమారుగా పదమూడువందల పద్యాలను రచించినాడు. వాటిలో కొన్ని పద్యాలనుమాత్రమే ఇట ఉదహరిస్తాను.

"కస్తూరికాం తృణభుజామటవీ చరాణాం
విన్యస్యనాభిషు వధాయవృధాచకార।
మూఢోవిధి స్సకిలదుర్జనలోలజిహ్వా
మూలేషు నిక్షిపతిచేత్సకలోపకారః"

(ప్రాస్తావిక విలాసం)



అనగా అడవులలో ఆకూ అలమూతిని ఎవరికీ ఏ అపకారము చెయ్యకుండా జీవించుచున్న కస్తూరీ మృగాల బొడ్డులో కస్తూరిని సృజించిన బ్రహ్మ నిష్కారణంగా వాటి వధకు కారకుడైనాడు. కనుక ఆ బ్రహ్మ శుద్ధమూఢుడు· లోకంలో కొండెపుమాటలతో అలజడిని కల్పించి జనసామాన్యంయొక్కశాంతి జీవనమునకు భంగంకావిస్తూన్న కొండెగాళ్ళ నాలుకల మూలభాగాల్లో బ్రహ్మ ఆ కస్తూరిని నిర్మించి ఉండవలసింది. బ్రహ్మ అలా చేసిఉంటే వేటగాళ్ళు ఆ కస్తూరికోసం కొండెగాళ్ళ నాలుకలను కోసిఉండేవారు. నాలుకలు లేక మాట్లాడలేని ఆ కొండెగాళ్ళవలన లోకంలో అలజడి అంతరించిఉండేది. కాని బ్రహ్మ అలాచేయక అమాయకములైన ముగ్ధమృగముల బొడ్డులో కస్తూరిని సృజించడంద్వారా బ్రహ్మ తెలివిలేనివాడనిపించుకున్నాడు: అని సృష్టికర్తఅయిన బ్రహ్మకు మన బాలకవి బ్రహ్మ చక్కని సలహాను తెలుపటం ద్వారా తన శత్రువర్గంవారికి తగిన గుణపాఠాన్ని అందించినాడు. నిజానికి కొండెగాళ్ళంటేనే వారు లోకానికి నిష్కారణ శత్రువులని"

"లుబ్ధకధీవరపిశునాః నిష్కారణమేవ వైరిణో జగతి"
అనే సూక్తి తెలిపింది మరొక అన్యాఽపదేశం.

"కింమాలతి! మ్లాయసి మాంవిహాయ
చుచుంబ తుంబీకుసుమం షడంఘ్రిః।
లోకే చతుర్భిశ్చరణైః పశుస్స్యాత్
స షడ్భి రత్యర్థ పశుర్నకింస్యాత్॥

(ప్రాస్తావిక (అన్యోక్తి) విలాసం 5వ శ్లోకం)

తా. తుమ్మెద మాలతీపుష్పముమీద వాలదు. అది దాని సహజ గుణం; దీనిని కవి ఇట చిత్రంగా చిత్రించినాడు.

ఈ పద్యభావం ఇది. ఓ మాలతీ పుష్పమా! తుమ్మెద నీలోని మకరందాన్ని గ్రోలడంద్వారా అది నిన్ను గౌరవించడంలేదని నీవు విచారించ నవసరంలేదు. ఎందుకంటే దానికి "మంచీ చెడ్డా" తెలియదు. ఎందుకో చెపుతాను విను. లోకంలో 4 కాళ్ళు ఉన్న జంతువుమ "పశువు అంటారు.

తుమ్మెదకు ఆరుకాళ్ళు ఉన్నాయి కనుకనే దానికి "షడంఘ్రి" అనే పేరు వచ్చింది. నాలుగు కాళ్ళున్న దానిని "పశువు" అంటారుకదా! మరి తుమ్మెదకు మరో రెండుకాళ్ళు అధికంగా ఉన్నాయికదా! అందువల్ల అది "అరపశువు" అనిపించుకుంటుంది. కాగా పశువు + అరపశువు = "పశున్నర పశువు" ఔతుంది. పశువుకే మంచీ చెడ్డా తెలియనప్పుడు, పశున్నర పశువుకి అసలేమీ తెలియదుకదా? కనుక అటువంటి తుమ్మెదనుగూర్చి నీవేమాత్రం విచారింపకు సుమీ. లోకంలో నీ ప్రసిద్ధ నామాన్నిబట్టి మహారాణులుకూడా నిన్ను మహితంగా గౌరవిస్తారు; శిరోధార్యంగా ఆదరిస్తారు. పండితరాజుయొక్క ఈ విచిత్ర చిత్రణమునుబట్టి అన్యాపదేశప్రహారంతో వైరివర్గంవారికి సూటిగా తగిన బుద్ధి చెప్పినాడు. మరొక అన్యా ఉపదేశం-

"హేమ్నఃఖేదో న భేదేన ఛేదేన కషణేన వా।
తదేవహి పరందుఃఖం, యద్గుంజాసమతోలనం॥

తా. కంసాలి బంగారాన్ని సుత్తితో కొడతాడు. నిప్పులోపెట్టి కాల్చి కరిగిస్తాడు. సన్నంగా తీగగా సాగదీస్తాడు. ఇలా కంసాలి ఎన్నిపనులు చేస్తున్నా బంగారానికి దుఃఖంలేదు. కాని కంసాలి ఆ లోహరాజమును త్రాసులో తూచినప్పుడు "ఇది ఇన్ని గురివింతగింజల ఎత్తు ఉన్నది" అంటాడు. ఆ లోహరాజము ఒక్క ఆ తక్కువ మాటకే దుఃపడుతుంది." దీనిలోని ముఖ్యార్థం ఇది- ఒక మహాపండితుణ్ణి ఒక వ్యక్తి ఎన్నోవిధాలుగా కఠిన పరీక్షలు చేస్తాడు. ఆ పరీక్షలకాపండితుడు బాధపడడుగాని, ఒక అల్పాఽల్ప వ్యక్తితో తనను పోల్చినందుకే ఆ సుప్రసిద్ధ పండితుడు బాధపడతాడు." ఈ అన్యాఽపదేశ పద్యాలకు బుద్ధిమంతులు మరికొన్ని ముఖ్యార్థాలను ఊహించవచ్చు.

ఈవిధంగా జగన్నాథ పండితుడు తనచే ఓడింపబడి తనకు వైరి వర్గంగా తయారై తనపై పరోక్షంలో అసత్యారోపణలు చేస్తూన్నవారకి పరోక్షంగా అన్యాఽపదేశరూపంలో సమాధానం చెప్పటమనేది అనివార్య మయింది. దీనితో అన్యాపదేశ కవితాశాఖ అభివృద్ధి చెందినది. ఇట్లీ కవిరాజు ఆయాసందర్భాలలో చెప్పిన ప్రాస్తావిక పద్యాలలో ఎన్నోరకాల శబ్దాఽర్థాలంకారాలను నూత్నపద్ధతిలో ప్రయోగించటంద్వారా అలంకారశాస్త్రానికి ఇతరశాస్త్ర శాఖలకుకూడ నూతనోత్తేజం ఏర్పడింది.

# తృతీయ ప్రకరణం

ఇటుపైని శ్రీ జగన్నాథపండితుడు తన ధర్మపత్ని అయిన "కామేశ్వరి"తో కూడి కాశీనుండి బైల్దేరి మహారాజుల ఆస్థానాలను కొన్ని దర్శింపదలచి ఢిల్లీ చేరినాడు. అచ్చట ఆ జగన్నాథ పండితుడు "జహంగీర్ చక్రవర్తి సభలో మొదట ప్రవేశించినట్లు తన "రసగంగాధరం"లో ఆఖరి పద్యంవలన తెలుస్తూంది. ఈపద్యం పండితరాజు "ప్రశ్నోత్తరాఽలంకారానికి లక్ష్యంగా చెప్పినది.

"శ్యామం యజ్ఞోపవీతం తవ కిమితిమషీసంగమాత్ కుత్రజాతః
సోఽయం శీతాం శుకన్యాపయసికథ మభూత్ తజ్జలంకజ్జలాక్తం।
వ్యాకుష్యన్నారదీన క్షితిరమణ రిపుక్షోణిభృత్వక్ష్మలాక్షీ
లక్షాఽక్షిణాఽశ్రుధారాసముదిత సరితాః సర్వతస్సంగమేన"॥

ఈ పద్యంతో "రసగంగాధర" గ్రంథం సమాప్తమయింది.

ప్రశ్న- శ్యామం యజ్ఞోపవీతం తవకిమితి?
జహంగీర్ చక్రవర్తి జగన్నాథునితో-
నీ యజ్ఞోపవీతం ఎందుకు నల్లగా ఉంది?

ఉత్తరం-మషీసంగమాత్ = మసి అంటుకొన్నది.

ప్రశ్న- "కుత్రజాతః? = ఆ మసి ఎక్కడిది?

ఉత్తరం- "సోఽయం శీతాంశుకన్యాపయసి"
యమునానదీ జలాలలో స్నానంచేసినపుడంటినది.

ప్రశ్న- కథమభూత్? = ఆ యమునాజలాలకు అంతటి నలుపు ఎలా వచ్చింది?

ఉత్తరం- "తజ్జలంకజ్జలాక్తం" ఆ జలాలలో కాటుక కళ్ళ నీళ్ళు ఎక్కువగా కలియుటంచేత అని పండితరాజు ఆ కాటుక కళ్ళు ఎవరివో ఆ కళ్ళ నీళ్ళు ప్రవాహాలుకట్టి నదీజలాలు అన్నిటినీ ఎలా నలుపుచేశాయో

పెద్దదైన దీర్ఘ సమాసంలో చెప్పినాడు.

పండిత రాజ సమాధానం ఇది—

"—వ్యాకుప్యన్నూరదీనక్షితి రమణ రిపుక్షోణిభృత్
పక్ష్మలాక్షీ లక్షాఽక్షీణాఽశ్రుధారా-
సముదిత సరితాం సర్వ తస్సంగమేన॥"

"నూరదీన" అనే మరోపేరుకల జహంగీర్ ప్రభువు తన శత్రువులను చంపుటచేత లక్షలాదిగాఉన్న వారి భార్యలు రాత్రింబవళ్ళు దుఃఖించుటచేత వారి కాటుక కంటి నల్లని నీటిధారలు క్రమంగా నదులై ఆ నల్లని నదులు నాల్గువేపులనుండీ వచ్చి యమునాజలాలలో కలియుటచే ఆ యమునాజలాలన్నీ నలుపెక్కినవి. ఆ జలాల్లో స్నానంచేసిన నాయొక్క జందెం శ్యామ వర్ణం కలదయింది." అని జగన్నాథపండితుని సమాధానం.

జహంగీరుయొక్క రాజ్యకాలం క్రీ.శ. 1605-27. జహంగీరడిగిన ప్రశ్నలకు తత్కాలజనితాఽద్భుత దివ్యనవ్య కవిప్రతిభతో చక్కని చిక్కని సమాధానమిచ్చి చక్రవర్తియొక్క మనస్సును ఆకర్షించిన ఆంధ్రదేశీయ యువకపండితుడు చక్రవర్తిచే సమ్మానింపబడి జహంగీర్ సభలో కొంతకాలముండెను ఈ సమయం క్రీ.శ. 1626వ సంపత్సర ప్రాంతమై ఉండవచ్చునని చారిత్రికుల కథనం.

## జగత్సింహ మహారాజసభలో జగన్నాథకవి ప్రవేశం

### "జగదాఽభరణ" ప్రబంధ నిర్మాణం

జహంగీర్ ఆస్థానమునుండి జగన్నాథుడు "ఉదయపురములో కొత్తగా పట్టాఽభిషిక్తుడైన (క్రీ.శ. 1628) రాణా జగత్సింహ ప్రభువుయొక్క సభలో ప్రవేశించెను. ఆ కవి జగత్సింహ ప్రభువుయొక్క వర్ణన రూపమైన "జగదాభరణము" అనే ప్రౌఢమైన అలంకారిక కావ్యమును రచించి ఆ ప్రభువునకే సమర్పించెను. ఈ కావ్యంలో ఒక అలంకారములో మరియొక అలంకారమును పరస్పర సంసృష్టి సమ్మిశ్రణరూపంలో ప్రవేశపెట్టిన కావ్యప్రణాళీరీతులు, ఈ కవీశ్వరునియొక్క అలంకార శాస్త్రీయమైన అద్భుతాఽపూర్వప్రతిభను ప్రకాశింపజేస్తున్నాయి. ఒకటి రెండుదాహరణలు



"అస్వాదేన రసో రసేనకవితా కావ్యేనవాణీ తయా
లోకాంతః కరణాఽనురాగరసికః సభ్యస్సభా చామునా
"దారిద్ర్యాఽనలదహ్యమాన జగతీపీయూష ధారాధర
క్షోణీనాధ! తయాభవాంశ్చ భవతా భూమండలం భాసతే॥"(11వపద్యం)

ఈ శ్లోకంలో "మాలాదీపకం" అనే అలంకారం కలదని పూర్వులన్నారు. కాని దీపకాలంకారము "సాదృశ్యమూలకతా"నియమంకలది కనుక ఇది దీపకాఽలంకారం కాదనీ, ఇది ఏకావళ్యలంకారభేదమనీ (జగన్నాథుని) మతము.

"త్వాం సుందరీ నివహ నిష్ఠ రధైర్య గర్వ
నిర్వాపణైక రసికం సమరే నిరీక్ష్య।
కేషామరిక్షితి భృతాం నవరాజ్యలక్ష్మీః
స్వామిప్రతీత్వ మపరిస్ఖలితంబభార॥" (27వ పద్యం)

ఈపద్య తాత్పర్యమిది.

హే జగత్సింహప్రభో! నీవు సౌందర్యవతుల గట్టిదైన సౌందర్య గర్వాన్ని పూర్తిగా హరించుటలో ఆరితేరిన రసికుడవు. అటువంటి నిన్ను యుద్ధంలో చూసిన ఏ శత్రురాజుల నూతన రాజ్యలక్ష్మి పరిస్ఖలనంచెందని పాతివ్రత్య ధర్మాన్ని ధరించలేదు? అంటే పరిస్ఖలితమైన పాతివ్రత్య ధర్మాన్నే ఆ నవరాజ్యలక్ష్మి ధరిస్తూందన్నమాట. వాక్యంలోని పదముల కూర్పు నేర్పు, ఆ నేర్పువలన ఆవిర్భవించే అర్థసౌందర్యాలు, ఆసౌందర్యాల వలన శ్రోతలలో ఆవిర్భవించే ఆనందాకూరములు కావ్యానికి తీయదనాలను, నిగ నిగలను, మెత్తందనాలను తక్షణమే తెచ్చియిస్తాయి.

ఇక ఈ శ్లోకంలోని అలంకారాలు :-

ఇందు శత్రువుల రాజ్యలక్ష్మి జగత్సింహమహారాజా! నిన్ను పొందినది అనేది కవి చెప్పదలచిన ముఖ్యార్థం. ఆ అర్థము "పాతివ్రత్య స్ఖలన రూపముగా చెప్పబడుటచేత "పర్యాయోక్తము" అనే అలంకారమైనది - ఇంకా "నవరాజ్యలక్ష్మికి" నాయికత్వ సిద్ధికొరకుగాను "సమాసోక్తి" అలంకారమును

అపేక్షించుచున్నది. ఇట్లే శ్లోకంలో అలంకారద్వయం పరస్పరాఽపేక్షితమై సంసృష్టిరూపంలో సహజాలంకారంగా ఉంది.

ఈ జగదాఽభరణ కావ్యంలో మన యువ మహాకవి తరచుగా "శార్దూల విక్రీడిత" వృత్తాన్ని వాడి తద్వారా జగత్సింహుని యొక్క పరాక్రమాది గాంభీర్యవృత్తాన్ని ధ్వనింపజేసినాడు. ఈ "ధ్వని" లక్షణంచేతనే కావ్యానికి "ఉత్తమత్వం" ఏర్పడుతుంది. కనుకనే గొప్ప అలంకారికుడని పేరుపొందిన

"శ్రీమదానంద వర్ధనాఽచార్యులవారు"
"ఉత్తమంకావ్యం ధ్వని రితివ్యపదిశ్యతే"

అని ఉత్తమ కావ్యలక్షణాన్ని నిబంధించినారు.

జగత్సింహుడు క్రీ.శ. 1658 సం॥రం వరకే రాజ్యపాలనం చేసినాడు. ప్రాణనారాయణుని రాజ్యకాలం 1666 వరకేనని చారిత్రకుల ఆశయం. కనుక "జగదాభరణ కావ్యరచనాఽనంతరమునందే మహాకవి ప్రాణనారాయణుని సభలో ప్రవేశించి కొలదిమార్పులతో జగదాభరణ కావ్యాన్నే ప్రాణాభరణ కావ్యంగా మార్చెనని అందలి పద్యముల తీరువల్లనే తెలుస్తూంది.

జగత్సింహుని రాజ్యకాలంవలె షాజహానుని రాజ్యకాలంకూడా క్రీ.శ. 1628-1658 వరకే అని చరిత్ర గ్రంథాలు తెలుపుతున్నాయి కనుక 1658 సం॥రం తర్వాతనే పండితరాజు, ఔరంగజేబ్ ప్రతిబంధ సామగ్రీ ప్రభావంతలన షాజహాన్ సభను అనివార్యంగా విడిచిపెట్టి ప్రాణనారాయణ సభలో ఆఖరి ఆశ్రయంగా ప్రవేశించినట్లు "పండితరాజకావ్య సంగ్రహము" ("ఉస్మానియావర్సిటీలోని సంస్కృత అకాడమీ"చే ప్రకటితం) వలన వ్యక్తమౌతూంది.

రాణా జగత్సింహుని పట్టాభిషేక సందర్భంలో జహంగీర పుత్రుడైన షాజహానుడు తన సింహాసన ప్రాప్తికిగాను మిత్రుని సహాయమర్థించుటకై మిత్రవర్యుడైన జగత్సింహమహారాజువద్దకు వచ్చెను. ఈ సందర్భంలో ఒక చారిత్రక విషయం అవశ్యకమని యెంచి ఇచ్చట చూపెదను. శ్రీ "టాన్" పండితుడు తన "రాజస్థాన చరిత్ర" గ్రంథంలో ఈవిధంగా వ్రాసినాడు.



"ఉదయపూర్ ప్రభువైన రాణా జగత్సింహుడు తన మిత్రుడైన షాజహానునకు "మీవారు" సంస్థానమునందే ఢిల్లీరాజ్య పట్టాభిషేకమును చేసి ఢిల్లీ రాజ్యసంబంధమైన సింహాసన ప్రాప్తిని సంఘటింపజేసెను."

మీదజెప్పిన చారిత్రక సన్నివేశంవలన వక్ష్యమాణరీతిగా ఊహించుటకు వీలుకలుగుచున్నది. "తన పట్టాభిషేక సమయంలో షాజహాన్ చక్రవర్తి అక్కడవున్న జగన్నాథపండితవర్యునియొక్క అపూర్వాద్భుత శాస్త్రీయ ప్రతిభతో ప్రభావితుడై ఇతరులకు లభ్యంకాని "పండితరాజ" బిరుదమును అతనికి (ఆ పండితవర్యునకు) "మీవారు" సంస్థానమునందే సమర్పించెను. ఆ అపూర్వ పదవీప్రాప్త్యనంతరమందే శ్రీ జగన్నాథపండితుడు ఉదయపుర ప్రభువైన జగత్సింహునకు "జగదాభరణ" ప్రబంధమును రచించి సమర్పించెను." అని ఈ క్రింది పండితరాజీయ వాక్యములు వ్యక్తంచేస్తున్నవి.

"...శ్రీరాణాకలికర్ణనందన జగత్సింహ ప్రభోర్వర్ణనం శ్రీమ"త్పండితరాజ" పండిత జగన్నాథోవ్యధాసీ దిదమ్" ఈ పండితుడు ఇంతవరకు షాజహాన సభలో ప్రవేశించలేదు. ఈ సందర్భంలో డా॥ "ఆర్యేంద్రశర్మ" వర్యులు సంపాదకత్వంలో 1958 సం॥రంలో సంకలితమైన "పండితరాజ కావ్య సంగ్రహము" అనే గ్రంథంనుండి కొన్ని ఆంగ్లవాక్యాలను ఉదహరించెదను. ఈ వాక్యములచేత పండితరాజుయొక్క విభిన్న రాజసభా ప్రవేశకాలము స్పష్టంగా తెలియబడగలదు. పైనపేర్కొన్న సంకలనగ్రంథం ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని "సంస్కృత అకాడమీ"నుండి ప్రకాశితమైనది.

"......It is clear from the internal evidence that "Panditaraja" lived at the courts of four rulers Jahangir, Jagatsimha Shahjahan and Prananarayana Jahangir reigned from 1605-27 and Shahjahan succeded him in 1628. Jagatsimha became the ruler of Udayapur also in 1628. Shahjahan reigned for about 30 years. His death in 1658. Was followed by a War of succession. Prananarayana regined from 1633-66, except for a short break of Two years

(1659-61) When he had to plee to Bhutan to escape capture at the hands of Mirjumal, governor of Bengal in all likelihood therefore Panditaraja spent the first few years of literary activity at the court of Jahangir After his death in 27 all was not well at Agra and Panditaraja migrated to Udayapur (the court of Jagatsimha) After, things had settled down in Agra and Shahjahan became the ruler. Pandita. Raja probably returned to the Mughal courts perhaps at the invitation of Shahjahan..."

## షాజహాను సభయందు మహాకవి ప్రవేశం

ఈవిధంగా జగన్నాథకవి జహంగీర్ సభనుండి వచ్చి ఉదయపుర ప్రభువు సభలో కొంతకాలముండి పిమ్మట షాజహాన్ ప్రభువుయొక్క ప్రార్థన చేతను రాణా జగత్సింహుని ప్రేరణచేతను షాజహాన్ చక్రవర్తి సభలో ప్రవేశించెను. ఆ సమయానికి మహాకవి ఎనిమిది భాషలలో విశారదుడై విరాజిల్లెనని పండితరాజ శిష్యుడైన "కులపతిమిశ్ర" తన కావ్యంలోతెలిపెను. ఈ మిశ్రపండితుడు "రసరహస్యము", "భక్తిచంద్రిక" మొదలైన ఏబది రెండు గ్రంథాలను రచించెను.

## జగన్నాథపండితునకు "పండిరాజ" పదవీప్రాప్తి

క్రొత్తగా షాజహాన్ సభలో ప్రవేశించిన జగన్నాథకవి విద్వత్సభలో అరబ్బీ, పార్శీ ప్రభృతి భాషా పృచ్ఛకులకు తన కవితా ప్రతిభతో ప్రభావితములైన సమాధానములను నిరాఘాటంగా ఇచ్చెను.

దీనితో సర్వభాషా భూషిత పండిత మండిత విద్వత్సభ అంతయు అద్భుతరసములో మునిగిపోయెను.

వెంటనే పండిత కల్పవృక్షమనదగిన షాజహాన్ చక్రవర్తి ఆనంద భరితుడై జగన్నాధకవికి తగిన సమ్మానముచేసి తన నెమిలి సింహాసనము ప్రక్కన కూర్చుండబెట్టి అన్యపండిత లభ్యముకాని, "పండితరాజ"



పదవిని సమర్పించెను. అది మొదలుకొని మన ఆంధ్రదేశీయ పండితునకు "పండితరాజ" అనే అపూర్వ సుప్రసిద్ధ పౌరుషనామధేయము లోకములో వ్యవహార ప్రసిద్ధమాయెను. అంతటి మహోన్నత బిరుదలాభముతో ప్రముదితుడైన "పండితరాజు" చక్రవర్తిని ఉద్దేశించి ఆశుకవితాధోరణిలో హార్దికాశీరలంకృతమైన పద్యమును అప్పటికప్పుడు ఇట్లు పఠించెను.

"శ్రీరస్తు శ్రితరక్షణ క్షణ గుణ శ్రీరస్తు నిత్యోత్సవ
శ్రీరస్తు ప్రథమాన కీర్తి విభవ శ్రీరస్తు గిరస్తుతే।
శ్రీరస్త్విత్యతి వేలపండితవచః శ్రీరస్తు భూరస్త్వహో
శ్రీ దిల్లీశ్వర! షాజహాన! విపులస్తే మాభిరామాఽకృతే॥

ఆ ఆశీస్సునకు ఆనందభరితుడైన సార్వభౌముని ఆజ్ఞానుసారముగా మహామంత్రి మంత్రి సామంత పురోహితాదులతో అలంకృతమైన ఆ మహాసభయందు పండితరాజును చీని చీనాంబర స్వర్ణాభరణములతో సమ్మానించెను

ఆ సమ్మానము ఒక్క "పండితరాజు"కే కాదు నిశ్చయముగా సంస్కృత వాణికికూడ సమధిక సమ్మానమాయెను. ఇంకను ఈమహోత్సవం ముమ్మాటికీ హిందూ మహమ్మదీయులమధ్య సఖ్యతారూపమైన సాంఘికాఽభ్యుదయము సకల దేశాఽభ్యుదయప్రాప్తికి ప్రారంభోత్సవమయ్యెను.

## "పండితరాజ" పద పరమార్థము

"పండితరాజు" అనే పదం "బిరుదము" ఒక "మహోన్నతపదవి" అనే రెండర్థాలలో ప్రయోగింపబడినట్లు వక్ష్యమాణ నిదర్శనాలు తెలుపుతున్నాయి. ఉదా :-

(1) "ఇతి "పండితరాజ" విరచితా ఆఖ్యాయికా సమాప్తా"

(2) "శ్రీమత్పండితరాజ సత్కవి జగన్నాథోవ్యతానీ దిదం"
(ప్రాణాభరణాంతంలో)

(3) "పండితరాజా" ఉపరాభిధేన జగన్నాథేన....
(మీమాంసాఖండనంలో)

ఈ 3 సంఖ్యలుకల వాక్యాలలో కవి ప్రయుక్తమైన "పండితరాజ" పదం కవియొక్క బిరుదమైనట్లు తెలియుచున్నది.

(4) "శ్రీ షాజహాన ప్రసాదాఽధిగత "పండితరాయ" పదవీ విరాజితేన........" అనే ఆసఫవిలాసాంతగతవాక్యం ఒకానొకపదవిని, అనగా ఉన్నతోద్యోగమును స్మరింపజేస్తూంది.

క్రీ.శ. 17వ శతాబ్ది కాలంలో రాజాఽస్థానాలలో ఉండి, మతవిషయక వ్యవహార నిర్వహణమందును "ధర్మ" నిర్ణయమందును నిపుణులైన న్యాయ మూర్తుల కొరకే "పండితరాయ" బిరుదము ఇవ్వబడుచున్నది అని జస్టిస్ మహాదేవ గోవిందరానడే పండితుడు తన "మహారాష్ట్ర చరిత్ర గ్రంథంలో విశదీకరిస్తూ.... "పండితరాజు" కూడ అష్టమంత్రులలో ఒకడు అని శివాజీ మహారాజుయొక్క అష్టమంత్రి కథనసందర్భంలో ఈవిధంగా వ్రాసినాడు.

"....Next came Panditarao the head of the ecclestastical department and below him sat the chief Justice ..."

ఈవిధంగా "పండితరాజ"(య) అనే పౌరుషనామంకల మన ఆంధ్ర పండితుడు షాజహాన్ ప్రభువుయొక్క ఆస్థానమందు తత్పదవినికూడ అలంకరించెనని, "పండితరాయ పదవీ విరాజితేన" అనే పండిత రాజీయవాక్యం ప్రకటిస్తూంది.

## షాజహాన విద్వత్సభలో పండితరాజీయ మహోచ్ఛదశ

ఈవిధంగా పండితరాజు షాజహాన విద్వత్సభయందు సార్వభౌమునిచే అనుగ్రహింపబడిన "సర్వాఽధ్యక్షపదవియందు భ్రాజమానుడయ్యెను. అంతటి మహోన్నతపదవియందున్న కాలములో "పండితరాజు" సార్వభౌమాఽను గ్రహప్రాప్తములైన సర్వవిధ సత్కార సమ్మాన సమాదరణరూపమైన సంపదలతోను, తన ధర్మపత్ని, పతివ్రతయైన "కామేశ్వరి"చే సంప్రాప్తములైన భోగభాగ్యములతోను, తులతూగుచుండెను. సర్వాఽధ్యక్షపదవీకాలములోనే నవీనకావ్య, ప్రబంధ, శాస్త్రగ్రంథములను అలంకారశాస్త్రములో నవీన ఏకైక సిద్ధాంత గ్రంథమనదగిన "రసగంగాధర" గ్రంథరాజమును ప్రాచీన శాస్త్ర అలంకార గ్రంథములపై శాస్త్రీయ సిద్ధాంతములతో కూడిన ఖండన గ్రంథాలను,



ఇతర సాహిత్య గ్రంథాలను అవలీలగారచిస్తూ నవీన సిద్ధాంత సజ్జిత నవీన సాహిత్య సామ్రాజ్యమునకు సార్వభౌముడై, సర్వైశ్వర్య సమాయుక్తుడై పండితరాజు తన మహోచ్ఛదశా సమలంకృతమైన ఆ ముప్పదియేండ్ల సమయమును స్వల్ప సమయమునువలె ససమ్మోదముగ గడపెను.

ఒకప్పుడు ఒక మహారాజువచ్చి పండితరాజును తన ఆస్థానంలో కొంత కాలము గడుపవలసినదిగా కోరగా ఆ మహాకవి చెప్పిన సమాధానమిది.

"ఢిల్లీశ్వరోవా జగదీశ్వరోవా
మనోరథాన్ పూరయితుం సమర్థః।
అన్యైఃనృపాలైః పరిదీయమానం
శాకాయ వాస్యాల్ల వణాయవాస్యాత్॥

అనగా కోరికలను తీర్చగలిగినవారు ఇద్దరు మాత్రమే. అందులో మొదటివారు ఈ భూలోకంలో ఢిల్లీశ్వరుడు. రెండవవారు, జగదీశ్వరుడైన పరమేశ్వరుడు. వీరిద్దరును కాక మిగిలిన మహారాజులు నాకిచ్చెడి ద్రవ్యం నాకు ఒకరోజునకు ఉప్పుకో పప్పుకో సరిపడుతుంది.

ఇక్కడ "ఢిల్లీశ్వర" పదం ఒక్కషాజహాన సార్వభౌమునకిమాత్రమే వర్తిస్తుంది, కారణం-

"...ఢిల్లీవల్లభపాణి పల్లవతలే నీతం నవీనం వయః"
అనే భామినీ విలాసాంత గత పండితరాజీయ వాక్యం, షాజహాన ప్రభువును ఉద్దేశించియే చెప్పబడింది.

## షాజహానసభలో "రాయముకుంద" పండితుడు

మొట్టమొదటగా "రాయముకుందుడు" అనే హైందవపండితుడు షాజహాన విద్వత్సభలో సభాఽధ్యక్షుడుగా ఉండెను. ఇతడు హైందవపక్షముగా హైందవ ధర్మపాలకుడైన ఒక పండితశేఖరుడు. ఇతడు "అసఫ్ఖాన్" యొక్క కీర్తివర్ణన రూపమైన కావ్యమును వర్ణించుమని పండితరాజును ప్రోత్సహించెను. అతడి ఆజ్ఞతో పండితరాజు "అసఫవిలాసము" అనే అఖ్యాయికను (ఇది కావ్యభేదం) నిర్మించెను. ఈ కావ్యమందు మన పండితరాట్ "రాయ

ముకుంద" పండితునియొక్క "హైందవ ధర్మపాలన ప్రవణత"ను గూర్చి ఇలా వర్ణించినాడు.

"....ప్రతిదిన ముద్యదనవద్య హృద్య గద్య పద్యానేక విద్యా విద్యోతి తాంతః కరణైః కవిభిరుపాస్యమానేన, కృతయుగీకృత కలికాలేన, కుమతి తృణజాల సమాచ్ఛాదితవే దవనమార్గ విలోకనాయ సముద్దీపిత సతర్క దహనజ్వాలా జాలేన, మూర్తిమతేవ నవాబాసఫఖానమనః ప్రసాదేన.... మాధురకులసముద్రేందునా "రాయముకుందేన" అదిష్టేన "శ్రీ సార్వభౌమ సాహిజహాన ప్రసాదాఽధిగత "పండితరాజ" పదవీవిరాజితేన, తైలంగ కులాఽవతంసేన, పండితజగన్నాథేన

"అసఫవిలాసాఽఖ్యేయ మాఖ్యాయికా నిరమీయత, పండితరాజు చెప్పిన పై గద్యభాగాన్నిబట్టి "వైదిక సంస్కృతి సర్వస్వసంరక్షణ విష యంలో హైందవ ధర్మ సంరక్షణ దీక్షా దీక్షితుడైన "రాయముకుంద" పండితునియొక్క ప్రత్యేక సామర్థ్యం ప్రస్ఫుటంగా ప్రకాశింపజేయబడుతూనే ఉంది.

## బాదశాహ విద్వత్సభలో ముఖ్యపండితులు

శ్రీ షాజహాన విద్వత్సభయందు "రాయముకుందపండితునివలె "కవీంద్రాచార్య సరస్వతి" అనే విఖ్యాత విద్వత్కవి ఉండెను. ఈవిద్వత్కవి తన వైదుష్యంవలన సంతుష్టుడైన షాజహాన చక్రవర్తినుండి "సర్వవిద్యా నిధాన" అను బిరుదమును పొందెను. దారాశికోహుని కొరకుగాను ఈవిద్వత్కవి యోగశాస్త్ర మర్మములను, ఇట్లే వేదాంత శాస్త్రీయమర్మములనుకూడ విశదం చేసినాడు.

కాశీయందును, ప్రయాగపట్టణమునందునుకూడ హైందవ యాత్రికుల చేత చక్రవర్తికి ఇంతకుముందునుండీ ఇవ్వబడుచున్న "పన్నును" ఈవిద్వత్కవి, "ఈ పన్ను శాస్త్రనిషిద్ధమైనద"ని తెలిపి శాసనమునుండి తొలగింపజేసెను. విద్వత్కవియొక్క ఈ ధార్మిక క్రియచేత సంతుష్టుడైన సార్వభౌముడు ఈ పండితకవికి లాహోర్‌నగరంలో 1500 ల రూప్యములను పారితోషికముగా సమర్పించెను.



ఈ విధంగా "కవీంద్రాచార్య సరస్వతి" విశేషజనాఽనురాగమును సంపాదించినట్లు చరిత్ర తెలుపుచున్నది. ఇంకా ఈ విద్వత్కవిదారాశాహ్ కొరకు సంస్కృత "యోగవాసిష్ఠమును సంగ్రహంగా హిందీలోని కనువదించెను. ఇంతేకాక ఈ మహాపండితుడు "మనోరమా ఖండనము" "కాశికా సంగ్రహము" "తంత్రవార్తిక వ్యాఖ్య" మొదలగు శాస్త్రగ్రంథాలను, ఇట్లే షాజహాన ప్రశంసారూపమైన "కవీంద్ర కల్పలత" అనే గ్రంథాన్ని కూడ నిర్మించెను.

హరినారాయణ మిశ్రుడు :

ఈ సంస్కృత పండితుడు కూడ సార్వభౌమ విద్వత్సభలో విఖ్యాతిని పొందెను.

మధుసూదన సరస్వతి :-

ఇతడు ప్రఖ్యాతమైన అద్వైత వేదాంత గ్రంథమును రచించెను. ఈ మహాపండితుడు పండితరాజునకు సమకాలికుడు. ఇతనియొక్క నిశితమైన న్యాయశాస్త్ర పాండిత్యం, సాటిలేని అద్వైత సిద్ధాంత ప్రకాశన దక్షత్వం, (సామర్థ్యం) అనే ఈ ప్రత్యేక ప్రతిభలను ఆధారం చేసుకుని "పుంభావ సరస్వతి" సదృశుడైన ఈ మహాపండితుడు" అద్వైత్య వేదాంత శాస్త్రము అంతటి మహోన్నత స్థానమును అలంకరించెను. ఇంతేకాక "సిద్ధాంతబిందువు" అనే ఈ కవీశ్వరుని గ్రంథం శ్రీ శంకర భగవత్పాదులవారి "దశశ్లోకీ" గ్రంథానికి కూలంకషమైన వ్యాఖ్య వంటిది. మరియు "గూఢాఽర్థ దీపిక" అనే ఈతని గ్రంథ రాజము, శ్రీ శంకరులవారి "గీతాభాష్యంతో సమానమైనదని అఖిల పండితుల ఆశయం. ఇదే విధంగా, "సంక్షేప శారీరక వ్యాఖ్యానం" "అద్వైతరత్న రక్షణం" "వేదాంత కల్పలతిక" "భక్తి రసాయనము" అనే ఈ గ్రంథాలు ప్రసిద్ధములైనవి. ఇంకా "ఆనంద మందాకినీ స్తవం" అనే గ్రంథం శ్రీకృష్ణునిమీద రచింపబడినది. ఈ గ్రంథాలన్నియు ఈ కవిశేఖరుని యొక్క ప్రత్యేక కవితా కౌశలమును వివరించి విశదీకరిస్తున్నవి. ఈ పండి [illegible] కూడ పండితరాజునకు సమకాలికుడు.

ముకుంద" పండితునియొక్క "హైందవ ధర్మపాలన ప్రవణత"ను గూర్చి ఇలా వర్ణించినాడు.

"....ప్రతిదిన ముద్యదనవద్య హృద్య గద్య పద్యానేక విద్యా విద్యోతి తాంతః కరణైః కవిభిరుపాస్యమానేన, కృతయుగీకృత కలికాలేన, కుమతి తృణజాల సమాచ్ఛాదితవే దవనమార్గ విలోకనాయ సముద్దీపిత సతర్క దహనజ్వాలా జాలేన, మూర్తిమతేవ నవాబాసఫఖానమనః ప్రసాదేన.... మాధురకులసముద్రేందునా "రాయముకుందేన" అధిష్టేన "శ్రీ సార్వభౌమ సాహిజహాన ప్రసాదాఽధిగత "పండితరాజ" పదవీవిరాజితేన, తైలంగ కులాఽవతంసేన, పండితజగన్నాథేన

"ఆసఫవిలాసాఽఖ్యేయ మాఖ్యాయికా నిరమీయత, పండితరాజు చెప్పిన పై గద్యభాగాన్నిబట్టి "వైదిక సంస్కృతి సర్వస్వసంరక్షణ విషయంలో హైందవ ధర్మ సంరక్షణ దీక్షా దీక్షితుడైన "రాయముకుంద" పండితునియొక్క ప్రత్యేక సామర్థ్యం ప్రస్ఫుటంగా ప్రకాశింపజేయబడుతూనే ఉంది.

## బాదశాహ విద్వత్సభలో ముఖ్యపండితులు

శ్రీ షాజహాన విద్వత్సభయందు "రాయముకుందపండితునివలె "కవీంద్రాచార్య సరస్వతి" అనే విఖ్యాత విద్వత్కవి ఉండెను. ఈవిద్వత్కవి తన వైదుష్యంవలన సంతుష్టుడైన షాజహాన చక్రవర్తినుండి "సర్వవిద్యా నిధాన" అను బిరుదమును పొందెను. దారాశికోహుని కొరకుగాను ఈవిద్వత్కవి యోగశాస్త్ర మర్మములను, ఇట్లే వేదాంత శాస్త్రీయమర్మములనుకూడ విశదం చేసినాడు.

కాశీయందును, ప్రయాగపట్టణమునందునుకూడ హైందవ యాత్రీకుల చేత చక్రవర్తికి ఇంతకుముందునుండీ ఇవ్వబడుచున్న "పన్నును" ఈవిద్వత్కవి, "ఈ పన్ను శాస్త్రనిషిద్ధమైనద"ని తెలిపి శాసనమునుండి తొలగింపజేసెను. విద్వత్కవియొక్క ఈ ధార్మిక క్రియచేత సంతుష్టుడైన సార్వభౌముడు ఈ పండితకవికి లాహోర్‌నగరంలో 1500 ల రూప్యములను పారితోషికముగా సమర్పించెను.



ఈ విధంగా "కవీంద్రాచార్య సరస్వతి" విశేషజనాఽనురాగమును సంపాదించినట్లు చరిత్ర తెలుపుచున్నది. ఇంకా ఈ విద్వత్కవిదారాశాహ్ కొరకు సంస్కృత "యోగవాసిష్ఠమును సంగ్రహంగా హిందీలోని కనువదించెను. ఇంతేకాక ఈ మహాపండితుడు "మనోరమా ఖండనము" "కాశికా సంగ్రహము" "తంత్రవార్తిక వ్యాఖ్య" మొదలగు శాస్త్రగ్రంథాలను, ఇట్లే షాజహాన ప్రశంసారూపమైన "కవీంద్ర కల్పలత" అనే గ్రంథాన్ని కూడ నిర్మించెను.

హరినారాయణ మిశ్రుడు :

ఈ సంస్కృత పండితుడు కూడ సార్వభౌమ విద్వత్సభలో విఖ్యాతిని పొందెను.

మధుసూదన సరస్వతి :-

ఇతడు ప్రఖ్యాతమైన అద్వైత వేదాంత గ్రంథమును రచించెను. ఈ మహాపండితుడు పండితరాజునకు సమకాలికుడు. ఇతనియొక్క నిశితమైన న్యాయశాస్త్ర పాండిత్యం, సాటిలేని అద్వైత సిద్ధాంత ప్రకాశన దక్షత్వం, (సామర్థ్యం) అనే ఈ ప్రత్యేక ప్రతిభలను ఆధారం చేసుకుని "పుంభావ సరస్వతీ" సదృశుడైన ఈ మహాపండితుడు" అద్వైత్వ వేదాంత శాస్త్రమునందు మహోన్నత స్థానమును అలంకరించెను. ఇంతేకాక "సిద్ధాంతబిందువు" అనే ఈ కవీశ్వరుని గ్రంథం శ్రీ శంకర భగవత్పాదులవారి "దశశ్లోకీ" గ్రంథానికి కూలంకషమైన వ్యాఖ్య వంటిది. మరియు "గూఢాఽర్థ దీపిక" అనే ఈయన గ్రంథ రాజము, శ్రీ శంకరులవారి "గీతాభాష్యంతో సమానమైనదని అభిజ్ఞ పండితుల ఆశయం. ఇదే విధంగా, "సంక్షేప శారీరక వ్యాఖ్యానం" "అద్వైతరత్న రక్షణం" "వేదాంత కల్పలతిక" "భక్తి రసాయనము" అనే ఈ గ్రంథాలు ప్రసిద్ధములైనవి. ఇంకా "ఆనంద మందాకినీ స్తవం" అనే గంథం శ్రీకృష్ణునిమీద రచింపబడినది. ఈ గ్రంథాలన్నియు ఈ కవిశేఖరుని యొక్క ప్రత్యేక కవితా కౌశలమును వివరించి విశదీకరిస్తున్నవి. ఈ పండితేంద్రుడు కూడ పండితరాజునకు సమకాలికుడు.

4)

"శ్రీ విశ్వనాథ న్యాయ పంచాఽననుడు" :-

వంగ దేశీయుడైన ఈ పండితుడు "మహా మహోపాధ్యాయ" బిరుదాంచితుడు. ఇట్లే—

"జగదీశతర్కాఽలంకార భట్టాచార్యుడు, (1600-50)

"గదాధర భట్టాచార్యులు" (1600-50)

"నీలకంఠ దీక్షిత, వెంకటేశ్వర దీక్షితాదులైన పదకొండుగురు పండిత దిగ్గజములు పండిత రాజునకు సమకాలికులే, ఇంతటి మహాపండితులమధ్యలో మన "పండితరాజుయొక్క పండితరాజ"త్వము, అనితర లభ్యమైన అతని "ప్రత్యేకత"ను వెయ్యి విధాలుగా ప్రకాశింపజేస్తూనే ఉన్నది.

ఈ మీద చెప్పబడిన పండిత దిగ్గజము లందరును దేశకళ్యాణ కారకములైన వివిధ శాస్త్రీయ గ్రంథాలను రచించి, వైదిక సంస్కృతి సర్వ స్వసంరక్షణ విషయంలో దివ్యదీక్షా దీక్షితులై నారనుటలో సందేహంలేదు.

షాజహాను రాజ్యంలో లేనప్పుడు మామగారైన ఆసఫ్‌ఖాన్ అల్లుని స్థానంలో ఉండి రాజ్యకార్యాలను నిర్వహింపవలసి వచ్చిన కారణంచేత ఆసఫ్‌ఖాన్ కొంతకాలం రాజ్యం చేసినాడు. ఆ సమయమందే రాయముకుంద పండిత ప్రోత్సాహంచేత "పండితరాజు" "ఆసఫ విలాసము" అనే ఆఖ్యాయికను రచించి "ఖాన్" ప్రభువునకు సమర్పించెను. చక్రవర్తికి వలె ఆసఫ్‌ఖానునకును పాండిత్య దాతృత్వాది గుణములు విశేషంగా ఉన్నట్లు "ఆసఫ విలాస" కృతినుండి తెలియుచున్నది.

(తృతీయ ప్రకరణం సంపూర్ణం)

# చతుర్థ ప్రకరణము

## శ్రీ పండితరాజు-పంచలహరులు

1. లక్ష్మీ లహరి :-

ఈ లహరి 41 శిఖరిణీ వృత్తములతోకూడి "మృదులాక్షరాలు" కల కమనీయ కవితా రీతితోకూడి ఉన్నది. "పండితరాజ" బిరుదం రాకముందే ఈ లహరి రచితమై ఉన్నట్లు :-



"జగన్నాథస్యా కర్ణయ మృదులవర్ణాఽవలిమిమామ్" అనే 41వ శ్లోకం తెలుపుతూంది. కొన్ని ఉదాహరణాలు. మహాలక్ష్మియొక్క మహితాఽద్భుత సమ్మోహనశక్తిని ఈ క్రింది శ్లోకంలో మహాకవి ఇలా వెలయించినాడు.

"స్మరో నామం నామం త్రిజగదభిరామం తవపదం
ప్రపేదే సిద్ధింయాం కథ మివన రస్తాం కథయతు।
యయా పాతం పాతం పదకమలయోః పర్వత చరో
హరో హా! రోషాఽర్ద్రామను నయతి శైలేంద్ర తనయామ్॥

(శ్లో. 11)

తా॥ మహేశ్వరుడు "జితేంద్రియుడని" లోకంలో ప్రసిద్ధి కలదు. ఇంతటి జితేంద్రియుని కూడా మదనుడు నగజాకుమారి సన్నిధిలో ఇంద్రియ జితుణ్ణి చేసి, అతనిని ఆ పర్వత రాజపుత్రి పాదాలమీద పడునట్లు చేసినాడు. ఇంతటి సమ్మోహనశక్తి, ఆమదనునికి, మహాలక్ష్మి పాదారవింద సేవనం వలననే ప్రాప్తించినదని జగన్నాథ కవీంద్రుని భావన. మహాలక్ష్మియొక్క ఇట్టి సమ్మోహనశక్తిని కవీంద్రుడు ఈ లహరిలో అద్భుతముగా చిత్రించినాడనుటకు మరో రెండు దాహృతులు. ఇక, ప్రపంచ సృష్టి స్థితిలయములకు, లక్ష్మీమాత యొక్క క్రీగంటి ప్రసారమే మూలమని కవి ఈ శ్లోకంలో ఇలా చిత్రించినాడు.

"అగణ్యైరింద్రాద్యైరపి పరమపుణ్యైః పరిచితో
జగజ్జన్మ స్థానప్రలయ రచనా శిల్పనిపుణః!
ఉదంచత్పీయూషాంబుధిలహరిలీలా మనుహరన్
అపాంగస్తే మందం మమకలుష బృందం దలయతు॥

(లక్ష్మీ - 5 పద్యం)

తా : శ్రీ మహాలక్ష్మి యొక్క క్రీగంటి ప్రసారం, ఇంద్రునకు దేవేంద్ర పదవిని ప్రసాదించినట్టిది. జగత్తుయొక్క సృష్టి స్థితిలయాలను రచించునట్టి శిల్పంలో ఆ అపాంగము నేర్పుకలది. ఇంకా చంద్రోదయ వేళపైకి ఉబుకు చున్న అమృత సముద్రంలోని అలల లీలను హరిస్తున్నది. అమ్మవారియొక్క ఆ అపాంగము నా పాపపుంజమును పరిహరించుగాక!

ఈ వర్ణనం శ్రీ శంకర భగవత్పాదులవారి "సౌందర్య లహరీ" గత ప్రథమ శ్లోకంలోని భావచ్ఛాయలను తలపిస్తూంది.

"శివశ్శక్త్యాయుక్తోయది, భవతి శక్తః ప్రభవితుం
నచేదేవం, దేవోనఖలు కుశల స్పందితుమపి।
అతస్త్వామారాధ్యాం హరిహర విరించాదిభిరపి
ప్రణంతుం స్తోతుంవా, కథమకృత పుణ్యః ప్రభవతి॥

ఇక కవి, దేవియొక్క నితంబబింబ శోభాదులను వర్ణిస్తూ ఆ శోభలను "మృదులవర్ణావలి" కల ఈ క్రింది శ్లోకములో ప్రతిబింబింప జేసినాడు.

"కలక్వాణాం కాంచీమణి గణ జటాలమధివహన్
వసానః కౌసుంభంవసన మసనం కౌస్తుభరుచాం।
మఃనిర్వాతైః ప్రాతః శుచివచన జాలై రతినుతం
నితంబస్తే, బింబం హసతి నవమంబాఽంబరమణేః॥

తా: హే అంబ ! ఓ తల్లీ! నీ నితంబము, క్రొత్తగా ఉదయిస్తూన్న సూర్య బింబమును అపహసించుచున్నట్లున్నది. ఆ అపహాసమునకు తగిన కారణములను కవి, అద్భుత కవి భావనతోకూడిన విశేషణములతో ఈశ్లోకంలో ప్రదర్శించినాడు. "రస గంగాధరం"లో చెప్పిన "కావ్య లక్షణములన్నీ ఈ పద్యంలో మూర్తీభవించినవి.

ఇక ఈ మహాపండితుడు తనకు "మంత్ర శాస్త్రం"లో కల ప్రత్యేక ప్రావీణ్యమును ఈ లక్ష్మీ లహరిలోని పదవ శ్లోకంలో ఇలా ప్రదర్శించినాడు.

"శశామాయాబీజా, హిమకరకలాఽక్రాంత శిరసా
విధాయోర్ధ్వంబిందుం, స్ఫురితమితి బీజం జలధిజే।
జపేద్యః స్వచ్ఛందం, సహిపునరమందం గజఘటా
మదభ్రామ్యద్ భృంగైః, ముఖరయతి వేశ్మాని విదుషామ్"

(లక్ష్మీ లహరి. శ్లో॥ 10)



తా: శశా=అంబికయొక్క పాశాంకుశములు. అనగా పాశ="అమ్"- అంకుశ="క్రోమ్" అనగా బీజాక్షర ద్వయము, మాయాబీజా=హ్రీం+క్లోమ్ ఈ రెండూ "లక్ష్మీ బీజములు" అనగా "మన్మథ బీజము"లు అన్నమాట. ఈ మన్మథ బీజాక్షర సంపుటంయొక్క సమాశ్రయణ ప్రభావంచేతనే శ్రీకృష్ణ పరమాత్మ తన మురళీ గానాఽమృత ప్రసారం చేసినాడు. ఈ ప్రసారం ఎట్టి దనగా, మన్మథ బీజాక్షర సంపుటమును ఆశ్రయించుటచేత పుట్టిన సమ్మోహన సారం కలది; అట్టి సారంచేతనే ఆ శ్రీకృష్ణ మురళీమోహన గానామృతము సర్వ సమ్మోహన జనకమై పరకీయమైన పదార్వేల గోపికా స్త్రీలనివహాన్ని అద్భుతంగా ఆకర్షించింది.........."ఈ విధంగా ఈ శ్లోకంలో 5 బీజాక్షరములు ఏర్పడును. ఈ లక్ష్మీ బీజాక్షర పంచక రూపమైన మంత్రమును యఃజపేత్=ఏ సాధకుడు జపించునో సహిపునః=అట్టి సాధకుడు స్వయంగా లక్ష్మీకటాక్షం కలవాడై మహా సంపన్నుడై తనను ఆశ్రయించిన పండితుల గృహములను, "గజఘటా-మదభ్రామ్యద్ భృంగైః, ముఖరయతి" అనగా ఏనుగుల గండ స్థలగతములైన తుమ్మెదల ఝుంకార ధ్వనులతో ప్రతిధ్వనించునట్లు చేయును.

"గజాంతైశ్వర్యమాప్నుయాత్" అనే ఆశీస్సు ననుసరించి ఏనుగులు ఐశ్వర్యమునకు తుది హద్దుగాన, ఈ మంత్ర జపంచేసిన పండితుణ్ణి ఆశ్రయించిన పండితులు కూడ మహా సంపన్నులగుదురని మహాకవి భావం. ఈ భావాన్ని కవి, సంపదలకు ఫలరూపములైన ఏనుగులమీది భృంగ ఝుంకార వర్ణనముల ద్వారా అలంకారిక రీతిలో ధ్వనింపజేసి తన నూతన కావ్య లక్షణమునిట మెరయించినాడు.

2. సుధాలహరి - సూర్యకిరణ స్తుతిరూపమైన ఈ లహరి, ఉపనిషన్మంత్ర భావాలతోను, ప్రకృతి శాస్త్ర, సంప్రదాయాలతోనుకూడి, అనుప్రాసాది శబ్దా లంకార శోభితమై, రసాఽనుగుణ వర్ణన సామర్ధ్యాన్ని చాటుచు, 30 స్రగ్ధరావృత్తాలు కలదై ఉన్నది. విశేషంగా సూర్యకిరణ సేవనం వలన మానవులకు లభించే ప్రత్యేక ప్రయోజనాలిందు వర్ణితములై ఉన్నాయి. ఈ క్రింది పద్యంలో అంత్యాఽనుప్రాస ప్రయోగచాతురిని గమనించండి.

"త్రాతామీ౽వార్త రక్షాః, ప్రతిదిన విహితా౽నే కగీర్వాణ రక్షాః,
భక్తానాం కల్పవృక్షాః, స్ఫురదనలగత స్వర్ణభాసాం సదృక్షాః।
లోకక్షేమా౽త్త దీక్షాః, నలినపరిషదాందత్త సౌభాగ్యలాక్షాః,
దుర్వృత్త ధ్వంస దక్షాః మమరవికిరణాస్సంత్వఘానాం విపక్షాః॥

(శ్లో. 3)

ఇందలి అంత్యా౽నుప్రాస ప్రయోగ చాతుర్యంవలన ఈ కవీంద్రుడు, సూర్యకిరణాలలో ఉన్న వివిధ శక్తులనూ, ప్రయోజనాలనూ వీనుల విందుగా విశదం చేసినాడు. విశేషంగా ఈ కవి, సూర్యకిరణ సేవనంవలన మానవుల అంతరంగాలలోని, దుష్టప్రవృత్తులూ, పాపాలూ దూరమౌతాయని, "దుర్వృత్త ధ్వంసదక్షాః" అనే ప్రత్యేక విశేషణంతో వర్ణించి, తన ప్రకృతి శాస్త్ర పరిశీలన పాటవాన్నీ, వైదికభావ ప్రకటన చాతుర్యాన్నీ ప్రదర్శించినాడు.

ఇట్లే, ఆదిత్యకిరణ సేవన ఫలంగా కలిగిన పాపపరిహారంచేత, మానవుల క్షయరోగంకూడ ఉపశమించగలదని ఈ లహరిలోని 22వ శ్లోకం ద్వారా తెలిపినాడు.

ఇక ఇందలి 10వ శ్లోకంలో- "దురాశాదులకు వశం కావటంకూడ పాపమూలకమే" అనియు, ఆ పాపంపోయిన పిమ్మటే "పుణ్యం" కల్గుననియు ఆ పుణ్య ప్రభావంచేతేనే దురాశాదులు శాంతించుననియు వర్ణించెను.

ఇంకా ఇట, "పూర్వజన్మలో చేసిన పాపం ఆ పాపులను వ్యాధి రూపంగా బాధించును" అనే సూక్త్యర్థాన్ని కూడ ధ్వనింపజేసినాడు.

ఈ విధంగా సూర్య పరమాత్మను ఆరాధించుటవలన మానవ లోకానికి కలిగే ఉత్తమ ప్రయోజనాలను ఎన్నింటినో ఈ సుధాలహరిలో ప్రకృతిశాస్త్ర రహస్య ప్రకాశన పురస్సరంగా అభివర్ణించినాడు.

ఈ సూర్యకిరణముల దివ్యప్రభావం, ముల్లోకాలలోని వారియొక్క పాపా౽రణ్య శ్రేణిని దహించటంలో సర్వసమర్థమైనదనీ, మంగళకరములైన సూర్యకిరణాలు ప్రపంచ ప్రజలందరికినీ "క్షేమమును కలిగించుగాక" అనీ 19దవ శ్లోకంలో ఇలా వర్ణించినాడు.



"యాసాం దివ్యప్రభావః, త్రిజగదఘవన
శ్రేణిదాహైకదావః, క్షేమంతన్వంతు, తా వః
శివమయవపుషోవాసరే శస్య గావః"

మయూర కవియొక్క సూర్య శతకమునందలి శ్లోకములకును, ఈసుధా లహరీ గత శ్లోకములకును భావ, రీత్యాదులలో కొన్నిచోట్ల పోలిక ఉన్నవి. ఈ పోలికలు

"పండితరాజ జగన్నాథ మహాకవిః"

అనే నా, పండిత రాజీయ సంస్కృత చరిత్ర గ్రంథంలో సవివరంగా చూప బడినవి. (చూ. 33-35 పే)

ఈ లహరియొక్క అంత్య శ్లోకంలో (30 శ్లో) ఆదిత్య దేవునియొక్క అద్భుత ప్రభావాదులను ఉపనిష దర్థాలతో మేళవించి, స్వీయ వేదాంత పాండిత్యంతో ప్రభావితుడైన మన

"పండితరాజ మహాకవి"

ఇలా వర్ణించినాడు.

"ఊర్ధ్వం పాపా౽వలి భ్యఃస్థిత ఇతి జగదేయస్య వేదైరుదాఖ్యా
నిన్యుఃకప్యాసనాభంఖలు సహచరతాం నేత్రయోఃపుండరీకం।
ఓష్ఠావృక్ సామయస్య, ద్రుతకనక నిభశ్మశ్రుకేశా౽ఖిలాంగః
సోయం సర్వాంతరాత్మా తవ దిశతుతరాంవాసరే శర్మతాని॥

తా : సూర్య పరమాత్మ సర్వవిధ పాపాలకు ఉపరితలమందు ఉన్న కారణంచేత ఆ పరమాత్మకు "ఉద్" అనే పేరు, వేదములయందు ప్రసిద్ధమై ఉంది. ఈ ప్రథమ పాదంలోని అర్థానికి వేద ప్రమాణ మిది.

"తస్యో "దితి" నామ సఏష సర్వేభ్యః పాప్మభ్యః
ఉదితి ఉదేతిహవై సర్వేభ్యః పాప్మభ్యోయ ఏవంవేద"

(ఛాందోగ్యో పనిషత్తు 1-6)

ఇక ద్వితీయ పాదగత కవి భావానికి వేద ప్రమాణ మిది.

"తస్య యథా కప్యాసం పుండరీకమేవ మక్షిణీ—"(ఛాందోగ్యం 1-6)

3వ పాదగత భావానికి ప్రమాణం—

"....తస్యర్రుక్ చసామచగేష్ణౌతస్మాదుద్గీథః..."

"...యఏషోంతరాదిత్యే హిరణ్మయః పురుషోదృశ్యతే

హిరణ్యశ్మశ్రుః హిరణ్యకేశ ఆ ప్రణఖాత్సర్వ ఏవ సువర్ణః

ఇచ్చటి పద్యంలో...ఓష్ఠావృక్ సామయస్య" అనే దానికి "సూర్యుని 2 పెదిమలు, ఋగ్వేదసామవేద రూపాలు" అని అర్థం.

పై 3 పాదాలలో గల కవి భావాలకు—

ఛాందోగ్యవాక్యాలు మూలములు.

ఏవంవిధ విశేషణ విశిష్టుడైన సూర్యపరమాత్మ అన్ని జీవులలో "అంతరాత్మ"గా ఉన్నాడని "తైత్తిరీయోపనిషత్తులో" ఇలా ఉంది.

"...ఏక స్తేనేదంపూర్ణం పురుషేణ సర్వమ్"

ఇట్టి సూర్య పరమాత్మ ప్రపంచ ప్రజలందరికి "సర్వవిధ మంగళములనూ సర్వదా సమకూర్చుగాక" అని పండిత రాజీయములైన హార్థికాఒశీస్సులు అప్పటికీ, ఇప్పటికీ, మరెప్పటికీ కూడ ఈ పద్య "జయఘంట" ద్వారా ప్రతి ధ్వనిస్తూంటాయి. ఈ పద్యభావంలో 3 వేదాలకును చెందిన వైదిక విషయము లతో సూర్య పరమాత్మ వర్ణితుడైనాడు. అట్టి పరమాత్మ మనకు సర్వ మంగళములను ప్రసాదించువాడు. కనుక ఈ వైదికా శీరలంకృతమైన పద్యం పండితరాజీయోత్సవ సభల్లో ముందుగా పఠింప దగిన పద్యమని మదీయాంతరంగిక ప్రేరణ. ఈ పద్యగత భావం "అగస్త్య మహర్షి" ప్రోక్తమైన "ఆదిత్య హృదయం"లోని వాక్య భావాలను స్మరింపజేస్తూంది.

"...పాయత్యేష తపత్యేష వర్షత్యేష
గభ స్తిభిః ఏషసు ప్తేషు జాగర్తి భూతేషు
పరినిష్ఠితః...వేదాశ్చక్రతవశ్చై వ క్రతూనాం
ఫలమేవచ...ఏనమాపత్సు కృచ్ఛేషు,
కాంతారేషు భయేషు చ కీర్తయన్ పురుషఃకశ్చిత్
నావసీ దతి రాఘవ"



## 3. గంగా లహరి :

"గంగా" మాతయొక్క ప్రత్యేక ప్రభావాన్ని గూర్చి ఒక స్మృతి సూక్తి ఇలా వర్ణించింది.

"గంగే! గంగేతియో బ్రూయాద్యో జనానాంశతైరపి।
ముచ్యతే సర్వపాపేభ్యో విష్ణులోకం సగచ్ఛతి॥"

అనగా-వందలాది యోజనాల దూరంలో ఉండి, "గంగా" నామాన్ని స్మరించినవాడు కూడా సర్వపాప వినిర్ముక్తుడై విష్ణు లోకాన్ని పొందగలడు.

ఈ "గంగా లహరి"ని రచించే సమయానికి కూడా మన జగన్నాథ కవికి "పండితరాజ" బిరుదం రాలేదు అని ఈ లహరిలోని (చివర గల) 52వ శ్లోకం తెలుపుతూంది.

"ఇమాంపీయూష లహరీం జగన్నాథేన నిర్మితాం।
యఃపఠే త్తస్య సర్వత్ర జాయంతే సర్వసంపదః॥"

ఇందలి మొదటి శ్లోక మిది.

"సమృద్ధం సౌభాగ్యం సకల వసుధాయాః కిమపిత
న్మహైశ్వర్యం, లీలా జనిత జగతఃఖండ పరశోః।
శ్రుతీనాం సర్వస్వం, సుకృతమథమూర్తం సుమనసాం
సుధా సౌందర్యం, తే సలిలమ శివం నఃశమయతు॥

కవి ఇందు, గంగమాతకు చెప్పిన విశేషణాల వలన ఆ మాతయొక్క ప్రత్యేక పవిత్రతా ప్రభావాది సుగుణ గణం ప్రకటితమయింది. ఈ లహరి భాగీరథీ భక్తులకు పారాయణ యోగ్యమైనది. కనుకనే కవి, గంగామాత యొక్క పావనత్వాది గుణములను ఇందు బహుముఖములుగా వర్ణించినాడు. ఉదాహణకు కొన్ని ఉదాహరిస్తాను.

"స్ఫురత్కామక్రోధ ప్రబలతర సంజాత జటిల
జ్వర జ్వాలా జాల జ్వలితవపుషాంనః ప్రతిదినం।
హరంతాం సంతాపం కమపిమరుదుల్లాస లహరీ
చ్ఛటా చంచత్పాథఃకణ సరణయో దివ్య సరితః॥ (26 శ్లో)

తా॥ పరమపావనీ! భాగీరథీమాతా! ప్రబలమగుచున్నమా కామ క్రోధాఽగ్ని నుండి పుట్టిన మంటలు, మా శరీరాలను ప్రతిదినమూ కాల్చివేయు చున్నవి.

కనుక నీ దివ్య నదిలోని చల్లటి జలబిందువులు మా సాంసారిక తాపాఽగ్నులను పూర్తిగా చల్లార్చు గాక.

ఇక ఈ "గంగామాత" ఎంతటి పాపాత్ములనైనను సులభంగా ఉద్ధరించ గలదు గాన అటువంటి పాపాత్ములకోసం నిరీక్షిస్తూన్నట్లు ఈ క్రింది శ్లోకంలో వర్ణించినాడు.

"నకోప్యేతావంతంఖలు సమయదూరభ్యమిలితో
య దుద్ధారా దారాద్భవతి జగతో విస్మయభరః
ఇతీమామీహాంతే మనసి చిరకాలం స్థితవతీ
మయం సంప్రాప్తోఽహంసఫలయితుమంబ! ప్రణయనః॥

(శ్లో॥ 30)

తా॥ అమ్మా! భాగీరథీ మాతా! ఎంతటి పాపాత్ముణ్ణి ఉద్ధరిస్తే జగజ్జను లందరు ఆశ్చర్యచకితు లౌతారో అంతటి పాపాత్ముడు ఇంతవరకు నా (గంగ) వద్దకు రాలేదు" అనే భావం నీ మనస్సులో చిరకాలం నుండీ ఉన్నది. అటు వంటి నీ భావాన్ని సఫలం చేయటానికి నేను (జగన్నాథ కవి) వచ్చాను. నన్నుద్ధరించు.

జగన్నాథునికి ఇంతటి పాపప్రాప్తికి మూలం యజ్ఞ యాగాదుల నిర్వహణంతో పావన గాత్రుడైన శ్రీ అప్పయ్య దీక్షితులవారిని శాస్త్రార్థాల సందర్భంలో నిందా వాక్య ప్రయోగాలతో కించపర్చటమే అని మనం ఊహించటానికి ఇట వీలులేకపోలేదు.

ఇక ఈ క్రింది జగన్నాథీయ శ్లోకాలు, గంగా మాతయొక్క జగత్పావ నత్వ ప్రభావాదులను "ఉక్తివైచిత్ర్యం"తో చక్కగా తెలుపుచున్నాయి.

"ప్రభాతే స్నాతీనాం నృపతి రమణీనాం కుచతటీ
గతోయావన్మాతర్మిలతితవ తోయైర్మృగమదః।
మృగాస్తావద్వైమానిక శత సహస్రైః పరివృతా
విశంతి స్వచ్ఛందం విమలవపుషో నందనవనమ్॥ (7వ శ్లో)



తా॥ ప్రభాత సమయంలో గంగా స్నానం చేస్తూన్న రాజ భార్యల యొక్క స్తనములందలి కస్తూరి, గంగా జలములలో కలుస్తూంది. ఆ పవిత్ర గంగా జల సంబంధంచేత ఆ కస్తూరికి చెందిన మృగాలు కూడ పవిత్రత చెందిన జీవనం కలవై పవిత్ర దేహాలతో అనగా దివ్యదేహాలతో తమకై వచ్చిన విమానముల నధిరోహించి దేవేంద్రుని నందనవనంలో ప్రవేశిస్తూన్నవి" అని, పండిత రాజీయ దివ్యవర్ణనం. ఈ వర్ణనంలో గంగా మాతయొక్క సహజ పవిత్రత, నిగూఢంగా మన అంతరంగాల్లో ధ్వనించి ఈ పద్యం ఒక్కటీ ఒక ఉత్తమ కావ్యంగా తయారయింది.

"ఉత్తమం కావ్యం ధ్వని రితి వ్యపదిశ్యతే"

అని, ఆనంద వర్ధనాచార్యులవారి ఆలంకారిక సూత్రం.

"రమణీయార్థ ప్రతిపాదక శ్శబ్దః కావ్యమ్"

అని పండిత రాజీయాఽలంకారిక సూత్రం.

ప్రస్తుత గంగా వర్ణనంలోని ఈ రమణీయత తొణికిసలాడుతూ, పాఠకుల చిత్తాలను చిగురింపజేస్తూంది.

ఇటువంటిదే మరో పద్యం

"మహాదానైర్ధ్యానైర్బహువిధవితానైరపి చయ
న్నలభ్యంఘోరాభి స్సువిమలతపోరాశి భిరపి।
అచింత్యం త ద్విష్ణోః పదమఖిల సాధారణతయా
దదానాకేనాఽసి త్వమి హతులనీయా కథయనః॥

తా: అనగా మహాదాన, ధ్యాన, మహా యజ్ఞాది పుణ్యకర కార్య నిర్వహణంచేత కూడా పొంద శక్యం కాని "మోక్ష పదమును" పవిత్ర భాగీరథీ మాతా! నీవు, జనసామ్యానికి సులభప్రాప్యంగా చేస్తున్నావు. కనుక ఓ గంగామాతా! నీవు ప్రపంచంలోని ఏ వస్తువుతో పోల్చదగి ఉన్నావో నాకు తెలియటంలేదు అమ్మా! దయతో నాకు తెలుపవమ్మా!

ఈ చిత్ర విచిత్ర వర్ణనం విన్నవారిని విస్మితులనుజేస్తూ తద్వారా వారి చిత్తాలను రంజింపజేస్తూ పఠితల మానసాలను పవిత్రతా గుణభాసితలుగా చేస్తూంది. ఇక ఈ క్రింది పద్యంలో పండితరాజు, "గంగామాతకు ఒక దివ్యాఽకారమును నిర్మించి మన యెదుట ప్రత్యక్షీకరింప జేస్తున్నాడు.

"శరచ్చంద్ర శ్వేతాం శశి శకలశ్వేతాల మకుటాం
కరైః కుంభాంఽభోజేవర భయనిరాసౌచ దధతీం।
సుధాధారాఽకారాఽభరణ వసనాం శుభ్రమకర
స్థితాంత్వాం యే ధ్యాయంత్యు దయతి నతేషాం పరిభవః॥

(శ్లో. 48)

"గంగామాత"ను దర్శించిన వెంటనే భక్తిమయ భావనతో పఠింప దగిన శ్లోక మిది. ఈ పద్యంలో చూపిన గంగాదేవి దివ్యాకారమును మనస్సుల్లో హత్తింప జేసుకొని ధ్యానించిన వారికి ఎక్కడా ఏ అవమానము ఉండదని పండితరాజు పాఠకులకు "హామీ" ఇచ్చినాడు.

ఇక ఈ క్రింది పద్యంతో గంగా లహరీ కావ్యం సంపూర్ణమౌతుంది.

"విభూషితాఽనంగ రి పూత్తమాంగా
సద్యఃకృతాఽనేక జనాఽర్తి భంగా।
మనో హరోత్తురంగ చలత్తరంగా
గంగా మమాంగా న్యమలీ కరోతు"॥ (52వ శ్లోకం)

శిష్ట భారతీయులు తమ స్నాన క్రియకు ముందు గంగామాతను ఇట్లు స్తుతిస్తారు.

"గంగే గంగేతియో బ్రూయా ద్యోజనానాంశ తైరపి।
ముచ్యతే సర్వపాపేభ్యో విష్ణు లోకంస గచ్ఛతి।"
అంబ ! త్వద్దర్శనా న్ముక్తిః, నజానే స్నానజం ఫలం
స్వర్గాఽరోహణ సోపాన మహాపుణ్య తరంగిణి॥"

## 4. అమృత లహరీ :

యమునా నదీ వర్ణన రూపమైన ఈ "అమృత లహరి" ఏకాదశ (11) శ్లోక పరిమితమైనది. "పండితరాజ" బిరుదప్రాప్త్య నంతరమే ఈ లహరి రచితమైనట్లీ పద్యం ప్రకటిస్తుంది.

"అయం పండిత రాజేన శ్రీ జగన్నాథ శర్మణా।
స్తవః కాళిందనందిన్యాఃనిర్మలో నిరమీయత॥"



ఈ లహరీ నిర్మాణ సమయానికి మహాకవికి ఇంతకుముందున్న రాజ గౌరవ ధన సంపాదనాది భౌతికాఽభిలాషలు అంతరించి, యమునానదీ తటములో మునివృత్తితో జీవించవలెననే అభిలాష ఆవిర్భవించునట్లు ఈ క్రింది వర్ణనంవలన వ్యక్తమౌతూంది.

"దానాంధీకృత గంధ సింధుర ఘటాగండ ప్రణాళీమిలత్
భృంగాఽలీ ముఖరీ కృతాయ నృపతి ద్వారాయ బద్ధోంఽజలిః।
త్వత్కూలే ఫలమూల శాలిని మమ శ్లాఘామురీకుర్వతో
వృత్తిం హంత ! మునేః ప్రయాతు యమునే! వీతజ్వరా వాసరాః॥

(శ్లో॥ 3)

ఈ మహాకవి యమునా తీరమందు తన జీవిత శేషమును గడుపుటకు మిక్కిలి అభిలాషకలవాడై ఉన్నట్లు —

"....స్మారం స్మారమ పారపుణ్య విభవం కృష్ణేతి వర్ణ ద్వయం।
చారంచార మిత స్తత స్తవతటే ముక్తోభవేయం కదా?॥ (శ్లో॥ 8)

అనే శ్లోకం తెలుపుచున్నది.

"సంప్రత్యుఝ్ఝిత వాసనం. మధుపురీ మధ్యే హరిస్సేవ్యతే।
అనే భామినీ విలాసాంతగత పద్యభాగంవలన ఈ కవి తన చివరిదశను, మధురానగరిలో శ్రీ హరిసేవనములో గడపిన విషయం విశదమౌతుంది.

"సంప్రత్యంధక శాసనస్య నగరేతత్త్వం పరంచింత్యతే॥
అనే పాఠం ప్రక్షిప్తంగా పిమ్మట ప్రవేశపెట్టబడినట్లు ఈ క్రింది నిదర్శనాలు ఋజువు చేస్తున్నవి.

"విష్ణు లహరి" అనే నామాంతరం గల కరుణా లహరిలోని.

1. "మయాఽయమాత్మా భవతే నివేశితః"
2. "త్వదన్యమీ శాన తృణాయ మన్యతే"
3. "....పురుషోత్తమ పతిం। అపాస్య తంత్వాం నిరపత్రపాసతీ, సతీమతిర్మే కథ మన్యమేష్యతి? మొదలైన పద్యభాగాలు, "ఈ కవీశ్వరుడు తన జీవితశేష కాలమును మధురలో శ్రీహరి సేవనంలో గడపినట్లు నొక్కి వక్కాణిస్తున్నాయి.

**కరుణా లహరి :**

అరువది పద్యములతో అలరారుచున్న ఈ లహరి విష్ణు స్తుతిపరమైనది కనుకనే "విష్ణు లహరి" అనే ప్రశస్తి ప్రాప్తించినది.

పండిత రాజీయ పంచలహరులలో ఈ కరుణా లహరి ఆఖరిదని చెప్ప వచ్చును. కారణమేమనగా-ఈ కవి తన బంధుజన వియోగానంతర మందు దురవస్థను అనుభవిస్తూ తన వియోగ బాధను విశదంచేస్తూ ఈ లహరిలోని ఎక్కువ పద్యాలను "వియోగినీ వృత్తాలు"గా వ్రాసినాడు

ఈ కవి తన దురవస్థను ఈ"వియోగినీ వృత్తం"లో ఇలా వర్ణించినాడు.

"అయి! దీనతరం దయానిధే దురవస్థం సకలైస్సముజ్ఝితం।
అధునాపినమాంనిభాలయన్ భజసే హా! కథమశ్మ చిత్తతామ్॥(శ్లో॥13)

"అయి! గర్తముచే పతన్ శిశుఃపధికేనాపి నివార్యతే జనాత్।
జనకేనపతన్ భవార్ణవేనని వార్యోభవతా కథం విభో॥

ఇట్లు శ్రీకృష్ణ వర్ణన పర పద్యము లిందు దీనదీనంగాను, స్వవియోగ వృత్తవ్యంజకములుగాను రసానుగుణముగను వర్ణింపబడినవి.

తన శ్రీకృష్ణ భక్తిని గూర్చి ఈ కవీశ్వరుడు ఇలా వర్ణించినాడు.

"ప్రణిపత్య హరే! భవంతమద్ధా వినిబద్ధాంజలి రేకమేవయాచే।
జనురస్తు కులేకృషీవలానా మపి గోవింద పదారవింద భాజామ్॥
(శ్లో॥ 55)

దీనినిబట్టి ఈ భక్త మహాకవి తన చరమ దశను మధురానగరంలో శ్రీకృష్ణ సేవనంలో గడిపినట్లు ఘంటా పథముగా చెప్పవచ్చును. విశేషంగా ఈ కవీశ్వరుడు, గతంలో తాను చేసిన పండిత దూషణాదులకు పశ్చాత్తప్తుడై భౌతిక విషయ విముఖుడై క్రమంగా శ్రీకృష్ణాఽనుగ్రహమునకు పాత్రుడైనట్లు కూడ మనం భావించవచ్చును.

ఇట్లీ విష్ణు లహరితో పండితరాజీయ పంచలహరులు పూర్తి చెందినవి.



## మనోరమా కుచమర్దనం

శ్రీ భట్టోజీ దీక్షిత రచితమైన "మనోరమ" అనే వ్యాకరణ గ్రంథంపై పండిత రాజకవి "మనోరమా కుచమర్దనము" అనే ఖండన గ్రంధాన్ని వ్రాసినాడు. కారణ మేమనగా - భట్టోజీ దీక్షితులు - తన "మనోరమ"లో తన గురు మతమును ఖండించి తద్వారా "గురుద్రోహి" అయినాడు. దీక్షితుని గురువు, జగన్నాథ పండితుని గురువునకు తండ్రి జగన్నాథుని గురువుయొక్క తండ్రి శ్రీకృష్ణ పండితుడు జగన్నాథ పండితునకు"పరమ గురువు"అయితనకు పరమ పూజ్యు డగుచున్నాడు.

ఇట్లు తన పరమ గురువునకు ద్రోహం చేసిన భట్టోజీపై క్రుద్ధుడై అతడి వ్యాకరణ గ్రంథమును ఖండించెనని ఈ ఖండన గ్రంధాఽదిలో గల పండిత రాజీయ వాక్యము లిట్లు తెలుపుచున్నవి.

"....ఇహకేచిత్, నిఖిల విద్వన్మకుట మయూఖ మాలాలాలిత చరణ కమలానాం, గీర్వాణ గణగౌరవ గ్రామ మాంసల మహిమ మండితాఽఖండ మహీ మండలానాం, శేషవంశాఽవతం సానాం శ్రీకృష్ణ పండితానాం, చిరా యార్చిత పాదుకయోః ప్రసాదా దాసాదిత శబ్దాఽను శాసనాః, తేషుచ పారమేశ్వరం పదంప్రయాతేషు కలికాల వశంవదీ భంవతః తత్ర భవద్భిరుల్లి ఖితం "ప్రక్రియా ప్రకాశం" ఆశయాఽనవబోధ నిబంధనైః దూషణైః స్వ నిర్మిత మనోరమాయాం ఆకుల్యకార్షుః. సాచ (మనోరమా) ప్రక్రియా ప్రకాశ కృతాంపౌత్రైః-"...అఖిలశాస్త్ర మహార్ణవ మంధాఽచలాయమాన మానసానాం అస్మద్గురు పండిత వీరేశ్వరాణాం తనయైః దూషితాఽపి స్వమత పరీక్షణార్థం పునరస్మాభిః నిరీక్ష్యతే..."

అని భట్టోజీ గావించిన "గురుద్రోహానికి" ప్రతి క్రియగా అతడి గ్రంథాన్ని ఖండించినట్లు మన మహాకవి తెలిపినాడు.

చక్రవర్తి విద్వత్సభలోని మరో ఇద్దరు పండితులుకూడ "మనోరమను" ఖండించినారు. ఈ పండితరాజు షాజహాన విద్వత్సభలో సర్వాధ్యక్షుడై, సర్వశాస్త్రీయ ప్రతిభా ప్రకాశములతో సర్వతంత్ర స్వతంత్రుడై ఉన్న సమయంలోనే వ్రాసిన గ్రంథ రత్నం.

# ర స గం గా ధ ర ము

నిత్య నూతనమైన ఈ అలంకార శాస్త్రగ్రంథం, పండిత రాజీయ గ్రంథముల మధ్యలో "నాయకమణి"గా విరాజిల్లుచున్నది. తన సర్వశాస్త్ర వైదుష్యం, సర్వతంత్ర స్వతంత్రత, స్వీయోఽద్భుత కవిప్రతిభ అనేవి ఆధారముగా పండితరాజు ఈ నూతనాఽలంకార శాస్త్రగ్రంథమును, సర్వాఽలంకార శాస్త్ర గ్రంథములకు "శిరోభూషణంగా" ఉండేటట్లు రచించినాడు.

"వందలాది సంవత్సరాలు గడచిననూ ఈ అలంకార గ్రంథంమీద ఇప్పటివరకు ఏ ఒక ఖండన గ్రంథము పుట్టలేదు." అనే విశిష్ట కథనంచేతనే ఈ గ్రంథంయొక్క సర్వోత్తమత్వం, సర్వాఽధికత్వం, నవీన ప్రణాళీత్వ సిద్ధాంతవత్వాదులు అనేవి సర్వాలంకార శాస్త్ర గ్రంథముల మధ్య ఈ గ్రంథ రత్నం యొక్క "శిరోమణిత్వమును" "రసేశ్వరత్వమును" నిరూపిస్తూనే ఉన్నాయి. ఈ విషయమునే ఈ గ్రంథంలోని ద్వితీయ శ్లోకం ద్వారా ఇలా ధ్వనింపజేసినాడు.

"నిమగ్నేన క్లేశైర్మనన జలధేరంత రుదరం
మయోన్నీతో లోకేలలిత రసగంగాధరమణిః।
హరన్నంతర్ధ్వాంతం హృదయ మధిరూఢో గుణవతాం
అలంకారాన్సర్వానపి గళిత గర్వాన్ రచయతు॥

తా॥ అనగా "యుక్తి+హేతువు" అనే రెండు సాధనాలతో ఒక విషయాన్ని మనస్సులో బాగా ఆలోచించుటనే "మననము" అంటారు. అటువంటి "మనన" సముద్రంలో—అనేక క్లేశాలతో దాని అట్టడుగు భాగం వరకూ మునిగినా (పండితరాజు) చేత, నూత్న శోభా సమలంకృతమైన—

"ర స గం గా ధ ర ము"

అనే కొంగ్రొత్త మణి భూలోకంలోనికి, ఇదే మొదటిసారిగా తీసుకో రాబడినది, ఈ "రమణీయమణి" సద్గుణములు కలవారి హృదయాలలో ప్రవేశించి, వారి, లోపటి చీకట్లను హరించును. (లౌకికమైన మణి బయటి చీకట్లను మాత్రమే హరించగలదు) కనుక పండితరాజీయమైన ఈ నూతన మణి, అన్ని అలంకార శాస్త్రాలయొక్క గర్వమును హరించుగాక" అని తన



నూతనాఽలంకార గ్రంథంయొక్క ప్రత్యేకతను, విశిష్టతను ఈ శ్లోకం ద్వారా ధ్వనింపజేసినాడు.

ఈ అలంకార గ్రంథానికి గల మరో విశిష్టత.

"నిర్మాయ నూతన ముదాహరణాఽను రూపం
కావ్యం మయాఽత్ర నిహితం న పరస్య కించిత్।
కిం సేవ్యతే సుమనసాం మనసాఽపిగంధః
కస్తూరికాజనన శక్తి భృతా మృగేణ॥"

అనగా - "భామినీ విలాసము" అనే మదీయ గ్రంథంనుండే ఉదాహరణ పద్యాలను గ్రహించి ఈ అలంకార గ్రంథంలో లక్ష్యాలుగా చూపితిని" పరుల లక్ష్యాలను ఇందులో చూపలేదు. ఉత్తమ "పరిమళం"కల కస్తూరిని స్వయంగా పుట్టించగల కస్తూరికా మృగానికి, పుష్పాలనుండి పరిమళం గ్రహించడం అనేది అనవసరం కదా! ఇట్లు ఈ నూతనాఽలంకార గ్రంథంలోని లక్షణాలు లక్ష్యాలుకూడ పండితరాజు రచించినవే. ఈ గ్రంథానికి ఇది మరో విశిష్టత అన్నమాట "గంగాధరుడు" అనబడే మహేశ్వరుడు మొదట పంచముఖాలు కలవాడు.

ఈ రసశాస్త్ర గ్రంథానికి కూడ, "గంగాధర" శబ్ద సంబంధంచేత పంచాఽననములు ఉండటం యుక్తమని తోచును. కాని ఈ "గంగాధర" గ్రంథానికి 5 ఆననములు లేవు.

(రెండాఽననములు మాత్రమే ఉన్నవి.)

ఈ సందర్భంలో పండిత దుర్గాప్రసాద మహోదయుల వాక్యాలిట వినదగి ఉన్నవి.

"...ఈ "రస గంగాధర" గ్రంథం, పండితరాజీయ గ్రంథాలలో ముఖ్యమైనది. కాని ఈ గ్రంథం, భారతదేశంలోని గంగాధర ప్రతులన్నిటిలో అసమాప్తంగానే లభించుచున్నది. ఇంతవరకు మేము చూసిన 9 ప్రతులలో ఒకటికూడ "ఉత్తరాఽలంకార ప్రకరణం" దాటినదిలేదు. నాగేశభట్టకృత రస గంగాధర గ్రంథటీక కూడ "ఉత్తరాలంకారము" వరకే ఉన్నది. కనుక

"పంచాననాత్మక గ్రంథం ఎప్పటికైనను దొరకవచ్చును" అనేది దురాశ మాత్రమే. "ఒకవేళ ఈ గ్రంథ రచయిత అంతవరకే వ్రాసి స్వర్గస్థుడై ఉండవచ్చును అనే ఊహకు తావులేదు. ఎందుకనగా ఈ గంగాధర గ్రంథాన్ని వ్రాసిన పిమ్మటనే "చిత్ర మీమాంసా ఖండనము"ను వ్రాసినట్లు ఈ ఖండన గ్రంథాదిలో కలదు.

కనుక ఇలా అనుకొనవచ్చును.

అప్పయ్యదీక్షిత ద్వేషముతో "చిత్రమీమాంసను అనుకరించదలచిన పండితరాజు కూడ తన గంగాధర గ్రంథమును చిత్రమీమాంసవలె అసమాప్తముగనే నిలిపివేసెను. "చిత్ర మీమాంసను" బుద్ధిపూర్వకముగానే ఆప్పయ్యదీక్షితులు పూర్తి చేయలేదని ఆ గ్రంథం చివరగల శ్లోకము ఇలా తెలుపుచున్నది.

"అప్యర్థ చిత్రమీమాంసా
సముదే కస్య మాంసలా।
అనూరురివ తీక్ష్ణాంశోః, అర్ధేందురివ ధూర్జటేః॥

తా॥ అనగా సూర్యరథంపై గల అనూరుడువలెను, ఈశ్వరుని శిరస్సుపై గల చంద్రరేఖవలెను "చిత్ర మీమాంసా" గ్రంథంకూడ అసంపూర్ణంగా ఉండియే ఆందగించును," ఈ నిదర్శనమునుబట్టి పండితరాజు తన "రస గంగాధర, గ్రంథమును అప్పయ్యదీక్షితుని గ్రంథంవలె బుద్ధిపూర్వకముగనే అసమాప్తంగా నిర్మించెనని తెలుస్తూన్నది.

## రాజస్థానీయ జయపుర పండితుడు గావించిన "రసగంగాధరము"ను గూర్చిన - బహుముఖ వైశిష్ట్య ప్రదర్శనం

"మహామహోపాధ్యాయ" ఇత్యాద్యనేక బిరుదాలంకృతులును, "సనాతన" ధర్మవేత్తలును, వాగ్మితావాచస్పతులును, జయపుర మహారాజ సంస్కృత కాలేజికి సర్వాధ్యక్షులును అయిన "శ్రీ గిరిధర శర్మా" చతుర్వేది మహాభాగులు" రస గంగాధరము" యొక్క షష్ఠ సంస్కరణమందు తమ "ప్రారంభికవక్తవ్యం"లో "రస గంగాధరము"నుగూర్చి ఇట్లు తెలుపు



చున్నారు. శ్రీవారి ఈ కథనంచేత "పండితరాజు"యొక్క "ప్రత్యేక పాండితీ ప్రాభవం" స్పష్టం కాగలదు. శ్రీ చతుర్వేది మహాభాగులయొక్క విద్వత్తావిలసిత పరిష్ట వాక్యాలకు యథాతథంగా చేసిన నా ఆంధ్రానువాద మిది.

"..దేవతలయందు గంగాధరుడు వలె అలంకార శాస్త్ర గ్రంథాలలో ఈ "రస గంగాధర" గ్రంథం అద్వితీయమై, వర్ణించలేనంత మహిమను అవిష్కరిస్తూంది" అనే విషయంలో వివేకశాలియైన ఏ ఒక విద్వాంసుడును విభిన్నతను చూపడని తలచెదను.

న్యాయ మీమాంసాది శాస్త్రముల మార్గమును అనుసరిస్తూన్న గంగాధర గ్రంథమందలి విమర్శ పద్ధతి, శ్రీమదభినవగుప్త పాదాచార్యులవారి ద్వారా అలంకార శాస్త్రమందు నాటబడినది.

శ్రీ వాగ్దేవతయొక్క అపరావతారమైన శ్రీ మమ్మట భట్టపాదులవారి ద్వారా ఆకుదొడగినది.

శ్రీమదప్పయ్య దీక్షిత ప్రభృతుల ద్వారా మొగ్గ దొడిగినది. అటువంటి "విమర్శ పద్ధతి" శ్రీ జగన్నాథ పండితుని ద్వారా ఫలవంతముగా చేయబడినదనుటలో సంశయంలేదు. అలంకార శాస్త్రంయొక్క అసలైన తత్త్వం తెలిసిన విద్వాంసుడు "కవి"యైనచో అతడెట్టివాడై ఉండును? అనే విషయంలో "పండితరాజు" నిదర్శనంచేతనే ఊహించుటకు శక్యమగును."

"మా గురు చరణులు" తమ—

"భారతేతి వృత్తసార" గ్రంథంలో ఇట్లు తెలిపిరి.

"....పండితరాజు" తర్వాత అటువంటి సంస్కృత కవి పుట్టలేదు. మేము ఈ విషయాన్ని కూడ తెలుపుటకు సాహసించుచున్నాము. అదేదనగా-

".. ఇటువంటి అలంకార శాస్త్ర విమర్శకుడు, అతడికి ముందుకాని తరవాతగాని ప్రపంచంలో పుట్టలేదు. "రస గంగాధర"మనే ఈ అలంకార శాస్త్ర గ్రంథంపుట్టి ఉండనిచో నిశ్చయంగా సాహిత్య పదార్థములయొక్క "మార్మిక పరిచయం" (లోతులను తెలిపెడు పరిచయం) స్థానం లేకుండా పోయెడివి" అనుటలో అత్యుక్తి లేశమైనా లేదు.

(54 పే) "శ్రీ పండితరాజు"చేత "రస" ప్రవాహం ప్రవహింపజేయబడినట్లే" "అలంకారములు" కూడ నిర్మలీకృతములై అపూర్వమైన శోభతో కూర్చబడినవి.

"రస గంగాధరము"ను అధ్యయనం చేయకుండా, "రస పదార్థమనగా ఎట్టిది?" అనే ప్రశ్నకు సమాధానం రాదు. ఇట్లే రస పదార్థమందు గుణ సమావేశం ఎట్లు జరుగును?" స్థాయి వ్యభిచారి భావము లెట్టివి? అనే విషయముల యందు ("రస గంగాధరము" శ్రద్ధగా చదవనిదే) స్పష్టమైన ప్రతిపత్తి, (అనగా నేర్పు) కలుగదు. ఇట్లే "అలంకార" పదార్థంకూడ స్పష్టంగా భాసించదు. కనుక ఆలంకారికమైన అలంకార సంబంధమైన, సర్వవిధ విశేషములును, "రస గంగాధరము"ను శ్రద్ధగా చదివినచో కరతలాఽమలకము" కాగలదని కనుకనే అలంకార శాస్త్రంయొక్క "ఉచ్ఛశిక్ష"యందు దేశ విదేశాలలో ఈ నూతన గ్రంథ రత్నమునకు పరమ సమాదరం లభించింది.

(చూ. "ప్రారంభికం వక్తవ్యం")

జయపుర మహారాజ సంస్కృత కాలేజీలో సాహిత్య మహాధ్యాపకులును. "సాహిత్యాచార్య" "సాహిత్యవారిధి" కవి శిరోమణి, "దేవర్షి భట్ట శ్రీ మధురానాథ శాస్త్రి మహోదయులు తమ "రస గంగాధరోపోద్ఘాతము"నందు (6వ సంస్కరణం) తెలిపిన కథనములో కొంత భాగం ఇది. (14 పే)

## రస గంగాధర శైలి

"అలంకారాన్ సర్వానపి గళిత గర్వాన్ రచయతు" అనే పండిత రాజీయ వాక్యానికి కొన్ని నిదర్శనాలను చూపెదను.

"నిర్లక్ష్మీకాఽభవత్ప్రాచీ ప్రతీచీం యాతి భాస్కరే।

ప్రియే విపక్షరమణీ రక్తే కా ముదమంచతి?"

(చూ. "రస గంగాధరమందు సమాసోక్తి ప్రకరణం)

1916 లో నిర్ణయసాగర ప్రెస్సునందు ముద్రితం 3వ సంస్కరణ 376 పేజి)



పై పద్యం మొదటి పాదంలో సమాసోక్తిలో భాస్కరుని యందు నాయకత్వం ప్రకటితం కాకపోగా ద్వితీయపాదంలోని "ప్రియ" పదంచేత సమర్థన రూపమైన "అర్థాంతరన్యాసాఽలంకారం ఎట్లు సిద్ధించును? కారణం నాయకత్వాఽరోపం కూడ రూప సమారోపమే. ఇక్కడ ఏమి చెప్పెదరో సమాధానం చెప్పండి" అని పండిత రాజీయ ప్రశ్న.

ఇట్లే పండితరాజు "మిథ్యాఽధ్యవసితి" అనే అలంకారాన్ని ఖండించినాడు.

ఇక తనకు వెనుకఉన్న ఉపమాఽలంకారంయొక్క లక్షణాలను ఈ పండితరాజు తన "ఆలోచన" అనే "గీటురాతి" మీద రాపిడిపెట్టి ఆ లక్షణాలు తన ఆలోచనా నికషమందు (గీటురాయి) "గీటు"నకు రానందున (నిర్దోషమని రుజువు కానందున) ఆ లక్షణా లన్నిటిని త్రోసివేసి స్వయంగా అప్పటికప్పుడు ఉపమాలక్షణమును ఇట్లు నిబంధించినాడు.

"చమత్కృత్యాధాయకం, వాక్యార్థోప
స్కారకం, సాదృశ్యముపమా"

అని స్వీయ నూతన లక్షణమును దృఢాఽక్షరాలతో నిర్మించినాడు. ఈ నూత్న లక్షణమునకు ఏ పండితుడును స్వల్పదోషమును కూడ చూపలేదు.

## మార్మికమైన తత్వ విమర్శ

ఈ శీర్షిక క్రింద నిరాఘాటము, నిత్యనూతనము, అపూర్వము అయిన తన శాస్త్రీయ ప్రతిభా ప్రకాశాలతో, తనకు పూర్వమందున్న ఆలంకారిక లక్షణములను దోష ప్రదర్శన పూర్వకముగా వెనుకకునెట్టి, ఎక్కడను ఏ విధముగను ఇతరులు దోషములు చూపుటకు శక్యముకాని విధంగా "బంగారు పునాదులతో" క్రొత్త లక్షణములను నిర్మించగల పుణ్యం ఒక పండితరాజునకు మాత్రమే లభించినది.

ఉదాహరణకు :-

"అలంకార సర్వస్వకారుడు" మొదలైన ప్రామాణికులచేత "అలంకారము"గా నిరూపింపబడిన అర్థము మన కవిరాజుచేత స్పష్టాఽక్షరములతో, అనగా శాస్త్రీయమైన గట్టి నిరూపణములతో తిరస్కృతమైనది. ఎట్లనగా—

పద్మములను జయించిన చంద్రుడు కూడ ఏ ముఖముచేత విజితుడో ఆముఖముచేత పద్మములు విజితములని వేరే చెప్పవలెనా? ఇక్కడ "వేరే చెప్పవలెనా?" అనే మాటకు సరియైన సంస్కృత వాక్యం.

"కిముత వక్తవ్యం?" అనేది. ఈ సంస్కృత వాక్యమును "కైముత్య న్యాయము" అందురు. ఈ న్యాయమున్నచోట "అర్థాపత్తి" అనే అలంకారముదయించునని ప్రాచీన పండితు లందరు అంగీకరించిరి.

ఈ విషయంలో పండితరాజు—

"...ఒకనికి, మనోహరమైన మరో అర్థం దొరకనపుడు కవి స్వకీయ ప్రతిభతో కల్పించి దానికి ఆపాదించినపుడే అక్కడ "అలంకారత్వం" పట్టును. అలా అక్కడ మనోహరమైన అర్థంలేనప్పుడు "కౌముతి కన్యాయం" మాత్రమే ఉంటును కాని "అర్థాపత్య లంకారం" ఉండదు. కనుక, చమత్కారముతో కూడిన మనోహరాఽర్థము కలదే "కావ్యము అనబడునని పండితరాజీయ భావము, ఈ భావముతోనే ఈ పండిత రత్నము.

"రమణీయార్థ ప్రతిపాదకశ్శబ్దః కావ్యమ్"

అని కావ్య శబ్దమునకు నూతన లక్షణ నిర్మాణముతో తన "రస గంగాధరము"ను ప్రారంభించినాడు.

ఇట్లే పూర్వాలంకారికులు చెప్పిన "కావ్యలింగా లంకారమును, మన రాజకవి, "అది అలంకారమే కాదు." అన్నాడు. కారణ మేమనగా దానిలో విచిత్రమైన రమణీయత" లేదుట.

లలిత లలిత "పద రచన" సాటిలేని మర్మ విమర్శ

"వాగ్దేవత యొక్క అపరావతారము" అనదగిన పూర్వ పండితులు తమ గ్రంథములలో "మధుర రచన"ను గావించలేదు. ఇక పండితరాజు "మధుర సంఘటనలకు తగిన ఉదాహరణలను ఉజ్వలంగా తన గ్రంథాలలో ప్రదర్శించినాడు. ఆ ఉదాహరణలలో ప్రతిపక్షీయులు ఏ విధంగానూ దోషమును చూపజాలరు.



సాయంతన సమయంలో తన ప్రియుని ఇంటికి వెడుతూన్న ఒక విలాసిని యొక్క, విలాస విలసిత విశిష్ట గమనములోని వింత సోయగమును ఈ పండిత రాజీయోదాహరణములో దర్శింపగలము.

ఇచ్చటి ఈ విలాసినియొక్క వయ్యారపు నడకవలె, ఈ రాజకవి కవితా విలాసిని యొక్క వింత నడకలోని వింత సోయగములు మన అంతరంగములను ఆకట్టుకొనక మానవు. అటువంటి విలాసిని యొక్క గమనంలోని తీరు తీయందనాలను కనుల పండువుగా గాంచుదము గాక.

"లీలాఽలకావలివలన్నయనారవింద
లీలావశం వదిత లోకవిలోచనాయాః।
సాయాహ్ని ప్రణయినో భవనం వ్రజంత్యాః
చేతోన కస్యహరతే గతి రంగనాయాః॥"

"కస్తూరికా తిలకమాలి విధాయసాయం
స్మేరాఽననా సపది శీలయసౌధమౌలిం।
ప్రౌఢిం భజంతు కుముదాని ముదాముదారా,
ముల్లాసయంతు పరితో హరితో ముఖాని"

ఈ (ప్రద్య) విలాసినియొక్క వయ్యారపు నడక ఎవ్వరి మనస్సులనాకర్షింపక మానును? ఈ సందర్భంలో ఒక ఆలంకారిక సూక్తి అవశ్యంగా ఇచ్చట స్మర్తవ్యం.

"నచ తేషాం ఘటతేఽవధిః
నచతే దృశ్యంతే కదాఽపి పునరుక్తాః।
యేవిభ్రమాః ప్రియాణాం
అర్థావా సుకవివాణీనామ్॥"

అనగా-సుకవీశ్వరుల కవితలలోని అర్థ వైభవములకువలె విలాసినుల విలాస వైభములకు పరిమితి (హద్దు కాని "ఇవి ఇదివరకు చూసినవే" అనే పునరుక్తం కాని ఉండదు.

ఆ రెండును కూడ ఎప్పటి కప్పుడే నిత్య నూతనము లన్నమాట.

ఇటువంటి మార్మిక (శరీరంలోని మర్మములను కదలించ గల) విమర్శతో కూడిన మధుర కవితావైభవం, పండితరాజునకును అతడి "గంగాధర" గ్రంథమునకును" ప్రత్యేకమైన "విశిష్టత"గా పరిగణింపబడ కుండునా?

## ప దా ం తా ఽ ను ప్రా స

శ్రీ జగన్నాథ పండితరాజుయొక్క సమయంవరకు ఉన్న వ్రజభాషా కవులచేత ప్రయోగింపబడిన "పదాంతాఽనుప్రాస" స్థానవిశేష మహిమనుబట్టి అద్భుతమైన మాధుర్యమును సంతరించుకొన్నది. ఆ మాధుర్య గుణమహిమ చేత పద్యమంతా ఒక అపూర్వ శోభతో అలరారినది.

ఇక సంస్కృత భాషయందు కేవల "మధురాక్షర సంఘటన" అనేది సామాన్య కవికి శక్యంకాని పని...సాహిత్యకారులు సంస్కృతములో మాధుర్య గుణప్రాప్తికిగాను "ట" వర్గాక్షరములు, సంయుక్తాఽక్షర పరములు కారాదు" అని అక్షర ప్రయోగ విషయంలో కొన్ని నిబంధనలనుచేసి ఉన్నారు.

కాని ఈ నిబంధన, ప్రయోగ సమయంలో నిర్వహించటానికి సాధ్యం కాకుండెను. కనుకనే ప్రాకృత భాషపూర్ణ ప్రకర్షను పొంది ఉన్న కాలంలో సంస్కృత పదరచన క్లిష్టాఽక్షరములు కలదై ఉన్నట్లు తేలినది.

పండితరాజు ఉత్తర భారతంలో ఉన్న సమయంలో వ్రజ (హింధీ) భాషా కవులు సంస్కృత సాహిత్యంనుండి సుందర సుందరములైన అంశములను గ్రహించి తమ వ్రజభాషను సర్వతోముఖాఽభివృద్ధి కల దానినిగా తీర్చి దిద్దినారు. "విహారీలాల్" అనే సుప్రసిద్ధ వ్రజభాషా కవి తమ భాషలోని అక్షరములకు లఘు గురుకరణాది విషయంలో గొప్ప స్వాతంత్ర్యమును అవలంబించి హిందీ రచనలో ఉజ్జ్వలమైన ఉత్కర్షను సాధించినాడు. ఈ విధంగా హిందీ సాహిత్యమునకును, దీనితోబాటు విహారీలాల్ కవికిని దేశ వ్యాప్తమైన ప్రతిష్ఠ ప్రాప్తించింది. ఈ సమయంలో ఉత్తర భారతములోని దేహలీ (ఢిల్లీ) నగరంలో తన కవితా ప్రసారం గావించుచున్న పండితరాజువంటి మహాకవి, వ్రజభాషయొక్క అప్పటి ప్రభావమును వినియే ఉండవలెను.



ఇట్లు పండితరాజు సమయంలో హిందీ సాహిత్యంయొక్క ప్రభావం "సంస్కృత పద రచన"యందు పడినదని చెప్పవలసి ఉన్నది.

వ్రజభాషా కవులు ఎప్పుడైతే శృంగార కరుణాది రసముల యందు వానికి అనుకూలమైన "మధురాక్షర విన్యాసమును పూర్తిగ నిర్వహించుచు తద్వారా రస పరిపోషణమును ప్రసరింపజేస్తున్నారో అప్పుడు సంస్కృత కవితా రచనయందు, వ్రజభాషా కవిత్వమునకున్న నియమాలు శిధిలప్రాయములైనవి" అనే సన్నివేశాన్ని ఉత్తమాఽభిమానం కల పండితరాజు సహించలేక పోయెను. కనుకనే సంస్కృత సాహిత్యమునకు చెందిన, పురాతనమైన సర్వ విషయ సముదాయమును పండితరాజు, సుసూక్ష్మము, సుతీక్ష్ణమును అయిన తన విమర్శ నికషముతో (గీటురాయితో) ప్రస్ఫుటముగా పరిష్కరించి తన

## "ర స గ ం గా ధ ర ము"

నందు సంస్కృత పద రచనా విషయంలో, చాలా నియమములను బిగించి, దృఢము చేసినాడు.

శృంగార రస పోషణాదుల యందు సంయుక్తాక్షర విషయకములైన చాల విషయములు నవీనములుగా సంయోజితములైనవి.

ఇట్లే పద రచనా విషయమందు కూడా సంస్కృత సాహిత్యంలో పండితరాజుచేత అపూర్వమైన "మార్మిక విచారణ" ప్రవేశపెట్టబడినది. ఈ అద్భుత విచారణచేత, వ్రజభాషా పోషకులుకూడ కాంతి విహీఽనులైనారు.

(వీరు "మధుర రచనా" విషయంలో సంస్కృతముకంటె మాదే పై చెయ్యి అని ప్రకటించిన వారే.)

ఇంకా పండితరాజుచేత సంస్కృతాక్షర విషయంలోకూడ అపూర్వమైన

## "మార్మిక విచారణ"

ప్రవేశపెట్టబడినది. ఇటువంటి విచారణ" ఏ ఇతర భాషా సాహిత్యంలోను కనిపించదు. ఈ నియమ నిర్మాణ మాత్రమేకాక వాటి ప్రయోగము కూడ పండితరాజుచేత ప్రత్యక్షముగా వర్ణింపబడినది. (చూ. రస గంగాధరంలో)

"ప్రసాద గుణ" లక్షణం మరియు, పండితరాజ పద్యముల యందలి "పదాంతాఽను ప్రాస"యొక్క "ప్రత్యేక శోభ" అపూర్వమైనది. (చూ. "కవి శిరోమణి") దేవర్షి భట్ట శ్రీ మధురానాధ శాస్త్రి మహోదయుల "రస గంగా ధరోపోద్ఘాతము" 6వ సంస్కరణము 1947 సం॥రం మరియు "మార్మికులు" అనబడే సుప్రసిద్ధ విమర్శకులు పండితరాజ కవితను సుసూక్ష్మమైన పరిశీలన దృష్టితో చూచినపుడు ఆ మార్మికులు "పండితరాజ పద రచన"యందు చమత్కారకమైన ఒకానొక "అనుప్రాస"ను కాని, శబ్ద మూలకమైన విశేష మును కాని తప్పక చూడగలరు. ఇట్టి విశేషములు లేకుండగ పండితరాజు యొక్క ఒక్క శ్లోకము కూడ ఉండదు.

ముఖ్యముగా "శబ్దమే" కవి ప్రతిభా ప్రదర్శనకు మూలమైనది.

రహస్యమైన ఈ పరమ సత్యమునే పండితరాజు తన రస గంగాధరము లోని మొట్టమొదటి, కావ్యలక్షణములో—

"రమణీయార్థ ప్రతిపాదకశ్శబ్దః కావ్యమ్"

అని ధ్వని ప్రధానముగా తెలిపినాడు.

అర్థ చాతుర్యముతో కూడిన శబ్దమూలక విశేషమును చూపగల కవియే ప్రశంసనీయుడు కాగలడు.

ఈ చెప్పిన విశేషములు పండితరాజునందు సంపూర్ణముగ ప్రకాశించు చున్నవని మార్మికులు తెలిసికొనగలరు.

## ఒక్కొక్కప్పటి సంఘటనల సామయిక ప్రభావము

అస్మత్కవీంద్రుని ఆలోచనా ధార, అతడి కాలములో ఉన్న ఇతర భాషా సేవకుల శైలిని అనుసరించుచుండుననుటకు నిదర్శనము.

"నీవాంచలేన సంవృత మాననమాభాతి హరిణ నయనాయాః
ప్రతిబింబిత ఇవ యమునా గభీర నీరాంతరేణాంకః॥

(పండిత రాజీయం)



"ఛిపో్ప ఛబీలో ముంహ్‌లసై నీలే అంచల చీర్।
మానో కళానిధి ఝుల్ మలై కాళిందీకేనీర్॥

అనే విహారీ లాల్ యొక్క హిందీ పద్యమును ఆ పండితరాజీయంపోలి ఉన్నది. దీనికి సంస్కృతాఽనువాదము.

"రాజతినీలపటాంతరితమే తన్ముఖ మవధేహి।
ధ్రువం కలానిధి రుల్లసతి కాళిందీ సలిలే హి॥ (సాహిత్య వైభవమ్)

ఇక, పండితరాజు కాలములో ఉన్న మొగల్ విలాసులు తమ భవనము లందు పావురముల జంటలను పంజరాలలో పెట్టి పెంచటమనే ఆచారమును, వినోదంగా భావించుచుండిరి" అనుటకు నిదర్శనంగా పండితరాజు తన రస గంగాధర గ్రంథంలో వ్రీడా (సిగ్గు) లక్షణ కథన సందర్భంలో ఈ పద్యమును చెప్పినాడు.

"నిరుధ్యయాంతీం తరసాకపోతీం
కూజత్క పోతస్య పురో దధానే।
మయిస్మితాఽర్ద్రం వదనాఽరవిందం
సా, మంద మందం నమయాంబభూవ॥

ఇచ్చట ప్రియుడు, మగ పావురమునకు దగ్గరగా ఆడ పావురమును నిలుపడమనేది "విభావము" ఈ సన్నివేశమునకు సిగ్గుపడి ప్రియురాలు తల వంచడమనేది "అనుభావము" ఇట్లే, సాత్విక సంచారీ భావము లూహించునది.

"విభావై రనుభావైశ్చ సాత్వికై ర్వ్యభిచారిభిః।
ఆ నీయ మానస్వాదుత్వం స్థాయీ భావో రస స్మృతః॥

అనగా రసాంగములైన విభావాదిభావాలచేత స్వాదుత్వమును పొంది అనుభవ యోగ్యముగా మారిన స్థాయీ భావమే "రసము" అని చెప్పబడును.

ఈ విధంగా, "సంస్కృత భాషా మాధుర్య సర్వస్వమును తెలియగోరిన వారికి అమృతభాండ స్థానీయమైన ఈ అలంకార సర్వస్వగ్రంథం సంస్కృత సాహిత్య మభ్యసించిన వారందరికినీ అభిలషణీయము, ఆరాధ్యమునై యున్నవి.

## చిత్ర మీమాంసా ఖండనము

ఈ ఖండన గ్రంథం, రస గంగాధర గ్రంథ రచనకు పిమ్మటనే రచితమై ఉన్నట్లు, ఈ ఖండన గ్రంథాఽదిలోనే ఇట్లున్నది.

"రస గంగాధరే చిత్ర మీమాంసాయాం మయోదితాః।
యేదోషా స్తేఽత్ర సంక్షిప్యకధ్యంతే విదుషాం ముదే॥

ఇక ఏ ఒక పండితుడైనను మాత్సర్యమును విడిచి, నే చెప్పిన దోషములలో తిరిగి దోషములను చూపగల్గినచో, అట్టి పండితుని పాదములను పట్టుకొనెదనని తన ఆగ్రహమును మరొక పద్యంలో జగన్నాథ పండితుడిట్లు చెప్పినాడు.

"సూక్ష్మం విభావ్యమయకా సముదీరితానాం
అప్పయ్య దీక్షితకృతా విహ దూషణానాం।
నిర్మత్సరోయది సముద్ధరణం విదధ్యాత్
తస్యాఽహ ముజ్వలమతేశ్చరణౌతవహామి॥

కనుక ఏ ఒక పండితుడును పండితరాజు చూపిన దోషములలో దోషములను చూపలేదని తెలినది.

## పండితరాజ శతక సముచ్చయము

తూర్పు గోదావరి జిల్లాలోని "తుని" సంస్థానములో ఉన్న మహారాజు క్రి.శ. 1899లో ఆంధ్ర లిపిలో, శబ్దమంజరీ గ్రంథంవంటి చిన్న సైజులో ఈ శతక సముచ్చయమును ముద్రింపజేసెను. మహారాజు, పండితరాజుయొక్క అముద్రిత శ్లోకము లన్నింటినీ ముద్రింపదలచి అట్టి అముద్రిత శ్లోకాలను, సంవత్సర కాలవ్యవధిలో సంపాదించి తనకు అందజేయవలసినదిగా పండితులను కోరెను. వారు ఆంధ్రదేశంలో తిరిగి 3 సార్లుగా తెచ్చి ఇచ్చి పద్యాలను 3 దఫాలుగా ఆగి ఆగి ముద్రించినట్లు "తృతీయ పర్యాయే ప్రాప్తానీమాని పద్యాని" అనే ముద్రిత వాక్యంవలన తెలియుచున్నది.

ఈ విధముగా ముద్రితమైన "చతుర్దశ" శతకాలలో ఇతర కవుల రచనలతోబాటు, పండితరాజ ప్రతిపక్షియులు రాయలపై తాము అసూయతో పండితరాజ పద్యకవితను అనుకరిస్తూ వ్రాసిన - "లవంగీ ప్రేమ సూచక



పద్యాలు" కూడ చోటుచేసుకొన్నవి. ఇట్టి ప్రక్షిప్త పద్యాలతో కలిపి ఈ శతక సముచ్చయ గ్రంథంలో మొత్తం 1440 పద్యాలు ముద్రితమైనవి.

ఇక ఈ "శతక సముచ్చయం" నుండి కొన్ని శ్లోకములను మాత్రమే ఉదాహరించెదను.

"విపినే ఘోరతరేఽస్మిన్ మా కురుపిక పంచమాఽరావం
కాకాఽవలి రధునా తే కులాయమావృత్యరౌతి ఘోషేణ (1-69)

తా॥ ఓ కోకిలమా! ఈ అరణ్యంలో నీ మధుర గానమును వినిపింపకుము. వినిపిస్తే నీ చుట్టూరా ఉన్న కాకులమూకలు నీ గూటి చుట్టూరాచేరి కఠిన ధ్వనులతో అరచును." ఈ అన్యాపదేశ భావమునుబట్టి ఈభావమునకు దగ్గరగా ఉన్న ముఖ్యార్థాలను ఆయా సందర్భాలకు తగినట్లు బుద్ధిమంతు లూహించవచ్చును.

## పై పద్యంలో ముఖ్యార్థం

ఓ మధుర గాయకా! అరసికులు, సహృదయత లేనివారు ఉన్నచోట నీ భక్తిమయ గానమును వినిపింపకుము. అట్టివారు నీ గానమును మెచ్చుకోరు సరికదా! నిన్ను అవమానించుటకు ప్రయత్నిస్తారు.

"నిర్గుణ శ్శోభతేనైవ విపులాఽడంబరోపివా।
ఆ పాత పుష్పరమ్య శ్రీ శ్శోభితా శాల్మ లిర్యథా॥ (3-5)

తా॥ పైకి పెద్ద ఆడంబరముగా కనిపించినను స్వతస్సిద్ధంగా మంచి గుణములులేని వస్తువు శోభించదు. ఎట్లనగా బూరుగుచెట్టు పువ్వులు ఎర్రటి రంగుతో పైకి ఆడంబరముగా కనించును. కాని దాని పువ్వులకు మంచి పరిమళం కాని, ఈశ్వర పూజకు అర్హత కాని ఉండదు.

దీతి-సహజంగా సుగుణములు కల వస్తువు పైకి ఆడంబరము లేకున్నను అందరిచేత ఆదరింపబడును. సుగుణములు లేనప్పుడు ఆడంబరాన్ని మాత్రం చూసి ఎవ్వరు ఆ నిర్గుణ వస్తువును ఆదరింపరు.

"గరతి శర్జదినవర్షతి, వర్షతి వర్షాసు నిస్వనోమేఘః।
నీచోవదతినకురుతే, నవదతి సుజనోకరోత్యేవ॥ (3-4)

తా॥ శరత్కాల మేఘము ఎక్కువగా ఉరుముచుండునే కాని క్రియలో మంచి వర్షం కురియదు. ఇట్లే నీచుడు ఆర్భాటంగా మాటలు చెప్పుచుండునే కాని క్రియలో ఏ మంచిపనినీ చేయడు. ఇక వర్షాకాల మేఘం ఉరుములు లేకుండగానే క్రియలో మంచి వర్షం వర్షించినట్లు సుజనుడు ఆర్భాటం లేకుండగా మంచి పనిచేసి చూపును.

నీతి – సజ్జనుల వలననే లోకమునకు
మేలు కలుగుచుండుననీ, దుర్జనుల
వలన లోకమునకు హాని మాత్రమే
కలుగు చుండుననీ ఇచ్చటి నీతి.

"రూఢస్య సింధు తటమను, తస్యతృణస్యాపి జన్మకళ్యాణం।
యత్సలిలమజ్జదాకుల జనన్య హస్తాఽవలంబనం భవతి॥
(7-45)

ఈ పద్య భావమిది "నదీతటము ప్రక్కనే మొలిచి ఉన్న గడ్డిమొక్క జీవితం ధన్యమైనది. ఎందుకనగా నదిలో స్నానమునకై దిగి కాలుజారి ప్రమాదమునకు గురియై మునిగిపోవనున్న దీన జనునకు ఆ మొక్క హస్తావలంబనమై ప్రాణమును కాపాడుట ద్వారా క్రమంగా లోకకల్యాణ కారకమౌతుంది.

నీతి ఆపత్సమయాలలో పరులకు సహాయపడువారి జీవితం స్వయంగా ధన్యమై లోకకల్యాణ కారకమగుచుండును.

"బహవః ఫణినస్సంతి భేక భక్షణ తత్పరాః।
ఏక ఏవహి శేషోఽయం భూభారవహనక్షమః॥ (8-64)

తా॥ కనిపించిన కప్పలను తినుచు ఒక్క తమ పొట్టను మాత్రమే పోసుకొనుచున్న పాములు లోకంలో ఎన్నో ఉండవచ్చును.

కాని సర్వ భూమండల భారమును మోయుచున్నది, ఆదిశేషుడు ఒక్కడు మాత్రమే.

నీతి - లోకంలో స్వోదరపూరణ పారీణులైన స్వార్థపరులు లక్షల మీద ఉన్నప్పుడు, త్యాగశీలుడు, లోకశ్రేయస్సంపాదన శీలుడైన మహాత్ముడు కోటి మందిలో ఏ ఒక్కడో ఉండును.



స్వార్థపరుణ్ణి గూర్చి హిందీలో ఒక సూక్తి ఇది.

"మర్‌నాభలా హై ఉస్‌కో, జో అప్‌నే లియే జియే।
జీవ్‌తా హై వహ్, జో ఔరోం కేలియే జియే॥"

అనగా, కేవలం స్వార్థంకోసమే జీవించేవాడు బ్రతికి ఉన్నను చచ్చిన వానితో సమానం. ఇటువంటి స్వార్థపరులను సంస్కృతంలో "జీవన్మృతులు" అంటారు.

ఇక పరోపకారం కోసం తమ జీవితమును అంకితం చేసినవారు, చనిపోయిన పిమ్మటకూడా బ్రతికిఉన్న వారితో సమానం కనుకనే ఇటువంటి వారిని సంస్కృతంలో "మృతజీవులు" అంటారు.

"అహో! మోహావరా కస్య కాకస్యయదసౌపురః
నరీ నర్తి సరీ సర్తి పురత శ్శిఖిహంసయోః॥ (9-35)

అనగా కాకి, నెమిలి, హంసల వద్దకు వెళ్ళి వాటి ముందర పుప్పిగంతులు వేస్తూ ఆ మయూర హంసముల కంటె తనను లాస్యతాండ వాదులలో అధికుణ్ణిగా భావిస్తూంటుంది. కరడుగట్టిన ఆ కాకముయొక్క మోహం ఎంతటిదో కదా! ఇది, "అప్రస్తుతవిషయప్రశంస" అనబడును ఈ అప్రస్తుత వర్ణనమునుబట్టి కవి చెప్పదలచిన ముఖ్య విషయం స్మరణకు రావాలి. అనగా ఈ అప్రస్తుతం, ప్రస్తుతమునకు ఆశ్రయంగా ఉండాలి. కాగా, "ప్రస్తుతాశ్రయమైన అప్రస్తుత ప్రశంసయే "అప్రస్తుత ప్రశంసాఽలంకారమని చెప్పబడును. ఇట్లు పండితరాజీయ పద్య రత్నాలు, సమాజ సంస్కరణలకు, ఉత్తమ నీతులకు, దేశశ్రేయ స్సంపాదనకును నిత్యనిలయాలుగా రూపుదిద్దుకొన్నవి.

## భా మి నీ వి లా స ము

ఈ విలాస కావ్యం "ముక్తక" కావ్య శ్రేణికి చెందినది. ఈ కావ్యంలో ప్రధానంగా ఒక చరిత్ర విషయంకాని, ఒక కథా విషయం కాని ఒక ఇతిహాస విషయం కాని ఉండక, వివిధ విషయాలకు చెందిన వర్ణనము లుండును.

ఇందు, ప్రాస్తావిక, శృంగార, కరుణ, శాంత విలాసములనే నాలుగు విలాసములు కలవు. ఈ నాల్గును మానవులయొక్క బాల్య కౌమార, యౌవన, వార్ధక్య దశలలోని స్థితిగతులను తలంపునకు తెచ్చుచుండును. కనుక ఇందలి ప్రాస్తావిక (అన్యోక్తి) విలాసమును పండితరాజు తన బాల్య కౌమారములలో

వ్రాసినట్లును, శృంగార విలాసమును, యౌవనంలోను, కరుణ విలాసమును తన గృహలక్ష్మి మరణాఽనంతర మందును, తదనంతరమున శాంత విలాస మును వ్రాసినట్లు భావించవచ్చును.

## 1. ప్రాస్తావిక విలాసము :

ఈ విలాసంలో 128 పద్యము లున్నవి. ఉదాహరణకు 3-4 పద్యాలు.

"యాతేమయ్య చిరాఘదాన్ని మిహిరజ్వాలా శతైశ్శుష్కతాం
గంతాకం ప్రతి పాంథసంతతి రసౌ సంతాప మాలాఽకులా!
ఏవంయస్య నిరంతరాఽధి పటలైః నిత్యం వపుఃక్షీయతే,
ధన్యం జీవనమస్య మార్గసరసో, ధిగ్వారిధీనాం జనుః॥" (1-15)

తా॥ ఒక పిల్ల కాల్వ తనలో ఇలా తల పోస్తూంది. "నేను వేసవిలో ఎండి పోవుదును. అప్పుడు బాటసారులు, త్రాగేనీరు దొరకని కారణంగా ఎంతగా బాధపడతారో! అని కేవలపరోపకార భావనతో దుఃఖాగ్నితో క్రమంగా ఆ పిల్ల కాల్వ శుష్కించి క్రుశించి నశిస్తూందిట. ఇట్లు పరుల కోసమై తన శరీరాన్ని త్యాగం చేస్తూన్న పిల్ల కాల్వ జీవనమే ధన్యమైనది. ఇక అంత జలసంపద ఉండి కూడా ఎవ్వరికీ ఉపయోగించని సముద్ర జీవనం వ్యర్థ మైనది. ఈ అప్రస్తుతంయొక్క ప్రశంసకు ఆశ్రయమైన ప్రస్తుత విషయ మిది. ఒకడు గొప్ప సంపన్నుడై ఉండి కూడా ఎవ్వరికీ ఏమీ ఇవ్వడు. ఇక మరొకడు బీదవాడై ఉండి కూడా పరులకు తరచుగా దానం చేస్తూంటాడు. అప్పుడు ఆ "సంపన్నుని జీవితం కంటె ఆ బీదవాని జీవితమే ధన్యమైనది" అనేది కవి చెప్పదలచిన ముఖ్య విషయం.

"నీ రక్షీర వివేకే, హంసాఽలస్యంత్వమేవ తనుషే చేత్
విశ్వస్మిన్నధునాఽన్యః, కులవ్రతం పాలయిష్యతికః॥ (13 శ్లో)

తా॥ ఓ రాజహంసమా ! నీకు బ్రహ్మచే వరంగా లభించిన, "నీరక్షీర ముల వేర్పాటు విద్యను" లోకం యెదుట ప్రదర్శించుటలో నీవు ఉపేక్ష వహిస్తే, నీవు ప్రదర్శించవలసిన ఈ ప్రత్యేక విద్యను మరెవ్వడు ప్రదర్శించ గలడు? ఈ అప్రస్తుత విషయమును ఆధారం చేసుకొని వెల్వడుచున్న ప్రస్తుత విషయం ఇది. "ఓ పండిత రాజహంసమా! నీరక్షీరములవలె బాగా కలిసి



పోయి ఉన్న, ధర్మాఽధర్మ, సత్యాఽసత్యాది విషయాలను, దేనికి దాన్ని, హంసవలె నీవు వేర్పాటుచేసి లోకంయెదుట పెట్టటంలో ఉపేక్ష వహించినచో, నీకుల విద్యవంటి ఈ వేర్పాటు విద్యను మరొక సామాన్యు డెట్లు ప్రదర్శించ గలడు? బుద్ధిమంతులు ఊహించిన కొలదీ ఇటువంటి ముఖ్య విషయాలు, పుష్పం నుండి పరిమళములువలె ఈ పద్య సుమాలనుండి భవ్య భావ పరిమళాలు వెల్వడు చుండును.

ఈ ప్రస్తుత పద్యంలోని నా చెప్పిన ముఖ్యార్థం విన్న ఒక విద్వత్పండి తుడు, ఇటువంటి దే ఐన మరో ముఖ్యార్థాన్ని ఇలా చెప్పినాడు.

"ఓ పండితరాజ హంసమా ! శాస్త్రీ! పండితరాజీయ సత్య చరిత్రతో అసత్య చరిత్ర నీరక్షీరములవలె బాగా కలిసిపోయి ఉన్నది.

కనుక శాస్త్రీ! నీవు పండితరాజీయ సత్య అసత్య చరిత్రలను దేనికి దాన్ని వేర్పాటుచేసి హంసవలె లోకం యెదుట ప్రదర్శించుటలో ఉపేక్ష వహిస్తే, నీవు చేయవలసిన ఈ కార్యమును మరో సామాన్యు లెవరు చేయగలరు?

ఈ చెప్పిన ముఖ్యార్థం అల్పజ్ఞుడైన ఈ రచయితకు ఎంతవరకు సమన్వయించునో, ఈ సత్య చరిత్ర గ్రంథాన్ని చదివిన సహృదయ పండితులే నిశ్చయించవలసి ఉన్నది.

"విద్వానేవ విజానాతి, విద్వజ్జన పరిశ్రమం"
(ప్రకృత మనుసరామః)

## మరో ప్రస్తావికం

"నితరాంనీచోఽస్మీతిత్వం ఖేదంకూప ! మాకదాపి కృథాః।
అత్యంత సరస హృదయో, యతఃపరేషాంగుణ గ్రహీతాఽసి॥ (1-8)
కవి నూతిని సంబోధించి దానితో ఇలా అంటున్నాడు.

8)

ఓ కూపమా! నీవు నీచస్థానంలో (కిందికి) ఉన్నానని దుఃఖించకు. ఎందుకంటావా? నీలో౽మంచి గుణము లున్నాయి. అవి, "సరస హృదయత" "పరగుణ గ్రహణ చతురత" అనేవి. "సరస హృదయత, అనగా నూతిలో జలం కలిగి ఉండుట అనీ, పరుల చేతిలో ఉన్న తోడుచున్న త్రాటిని నీళ్ళ వరకూ గ్రహించుట, అనీ అసలు అర్థం. ఈ అర్థాన్ని కవి చమత్కారంగా, శేషా౽లంకారమును ఇట ప్రవేశపెట్టి, అలంకార సహాయంతో "మంచి గుణములు"గా తీర్చిదిద్ది, "ఈ మంచి గుణముల కారణంగా కూపమా! నీవు దుఃఖించ నవసరంలేదు" అని తగిన కారణం కవి చూపినాడు.

ఇట్టీ పద్యంలో ఉన్న అప్రస్తుతార్థానికి ప్రస్తుతార్థం ఇటువంటిది.

"ఓ మిత్రమా! నీవు, "తక్కువ కులంలో పుట్టి ఉన్నాను" అనే కారణం చేత దుఃభింప నవసరంలేదు. ఎందుకనగా, నీలో, "సహృదయత, "పరోపకార పారీణత వంటి ఉదార గుణము లున్నవి కదా! ఇట్టీ పద్యంలో, "శేషా౽లంకారంతో" కలిసి అప్రస్తుత ప్రశంసా౽లంకార మున్నది.

ఇట్టీ ప్రాస్తావిక విలాసంలో ఎక్కువగా అప్రస్తుత విషయకమైన వర్ణనం మొదట ఉండటంచేత, ఈ "ప్రాస్తావిక-విలాసము"నకు "అన్యోక్తి విలాసము" అనే నామాంతరం కూడా వ్యవహార ప్రసిద్ధమై ఉంది.

## శృంగార విలాసము

ఇందు 183 పద్యాలున్నాయి.

"ఆవీషుకేళీర భసేన బాబా, ముహుర్మమా౽లాప ముదాహరంతీ।

ఆరాదుపాకర్ణ్య గిరం మదీయాం, సౌదా మినీయాం సుషమామ యాసీత్॥

తా॥ అనగా ఒక బాల (ఒక ప్రియుడు ప్రియురాలిని గూర్చి తన చెలి కత్తెల మిత్రుని-తో౽ కలిసి ఆడుకొనుచు నా మాటలను అనుకరించి పలుకుచు నా ప్రియుని మాటను అల్లంత దగ్గరలో విని, ఆమె విద్యుల్లతయొక్క పరమ శోభను అనుసరించెను. చూస్తూండగా మాయమయ్యెను.

ఇచ్చట 2వ పాదంలోని పద రచన, భావము కూడ "రమణీయా౽ర్థ ప్రతిపాదకములు" కావటం ద్వారాపై పద్యానికి "ఉత్తమ కావ్యత్వమును"



ధ్వనింప జేస్తున్నవి. (ఉత్తమం కావ్యం ధ్వనిరితి వ్యప దిశ్యతే" (ఇది పండిత రాజీయ కవితా భామినీ విలాస మన్నమాట.

"తదవధి కుశలీ పురాణశాస్త్ర
స్మృతి శతచారు విచారజో వివేకః।
యదవధిన పదం దధాతి చిత్తే
హరిణ కిశోర దృశోర్దృశో విలాసః॥ (శృంగార 14)

తా॥ అనగా-లేడిపిల్లయొక్క నేత్ర శోభవంటి శోభకల హరిణాక్షి యొక్క క్రీగంటి చూపుల విలాసం ఏ క్షణంవరకు విజ్ఞ పండితునియొక్క మనస్సులో ప్రవేశించదో, పురాణ, శాస్త్ర, స్మృతి గ్రంథా౽దుల పరిశీలనం వలన పుట్టిన ఆ పండితుని విశిష్టవివేకం ఆ క్షణంవరకే నిలిచి ఉంటుంది.

"గరిమాణ మర్పయిత్వా
లఘిమానం కుచతటాత్కురంగ దృశామ్।
స్వీకుర్వతే నమస్తే
యూనాం ధైర్యాయ నిర్వివేకాయ"

(శృంగార విలాసం 46వ శ్లోకం)

తా॥ అనగా యువకులు, హరిణాక్షులను చూడగానే వారి కుచతటము లకు, తమ వివేక జనితమైన "గురుత్వమును" అనగా గొప్ప తనమును అర్పించేసి ఆ కుచతటముల నుండి వారు "లఘి మానమును" అనగా చులకన తనమును స్వీకరించుచున్నారు. యువకులయొక్క అటువంటి నిర్వివేక విశిష్ట మైన "ధైర్యమునకు" వందనములు.

మనస్సు వికారం చెందటానికి తగినన్ని కారణాలు ఉన్నప్పటికీ మనస్సు వికారం చెందకుండా నిర్మల భావంతో నిలపాటుగా నిశ్చలంగా ఉండటమే "ధైర్యం" అనిపించుకొంటుంది" అని.

"మనసో నిర్వికారత్వం ధైర్యం సత్స్వపి హేతుషు" అనే ధైర్య లక్షణ వాక్యం తెలిపినది.

అటువంటి "ధైర్య" శబ్దాన్ని ఈ పద్యంలో "యువకుల ధైర్యానికి"

"యూనాం ధైర్యాయ" అని ప్రయోగించటం ద్వారా పాఠకుల చిత్తాల్లో అద్భుత రసం ఆవిర్భవించుటకు అవసరమైన వర్ణనం చేశాడు.

కవి ఈ పద్యంలోని మొదటి పాదంలో హరిణాక్షులను చూడగానే యువకుల చిత్తం చలిస్తుంది. విశేషంగా వారి, "చనుకట్లను" చూడగానే తమకు ఉన్న వ్యక్తిత్వాన్ని గోల్పోతారు. ఈ పరిస్థితిలో కవి, "యువకుల ధైర్యమునకు వందనా లంటాడేమిటి? అనేదే ఆశ్చర్యం. ఈ ఆశ్చర్య రసంలో పాఠకుల చిత్తాలను కవి, ఒక క్షణకాలం ముంచెత్తి వెంటనే "నిర్వివేకాయ" అనే విశేషణం, ఆ ధైర్య శబ్దానికి జతచేశాడు. దీనితో మరో "అద్భుత రసం" ఆవిర్భవించింది. అది ఇది.

"ఎంత నేర్చినా! ఎంతో చేసినా కాంతాదాసులే...." అనే త్యాగరాజ కృతి ఇట స్మర్తవ్యమై ఉంది.

ఇట్లీ కవీశ్వరుడు సందర్భానుసారంగా శక్తిమంతములైన శబ్దాలను ప్రయోగించటం ద్వారా తన పద్య రత్నాలను మెరయిస్తూండటం, ఈ మహా కవికి ప్రత్యేకంగా "వెన్నతో పెట్టిన విద్య" కనుకనే ఈ కవీశ్వరుని గూర్చి విజ్ఞులు - "ఇటువంటి మహాకవి, ఇంతదనుక లోకంలో పుట్టలేదు, ఇక పుట్ట బోడు...." అని ప్రశంసించారు. ఇదంతా, పండితరాజీయ కవితా విలాసిని యొక్క "విలాస విలసన వైభవములే" అనక తప్పదు.

"విబోధయన్ కరస్పర్శైః పద్మినీం ముద్రితాఽననామ్।
పరిపూర్ణోఽనురాగేణ, ప్రాతర్జయతి భాస్కరః" శృంగార-135

తా॥ భాస్కరుడు, (ఒక ఉత్తమ నాయకుడు) ముకుళించి ఉన్న పద్య లతను, (నిద్రించి ఉన్న ఒక (ఉత్తమ నాయికను) తన కిరణ స్పర్శతో వికసింపజేస్తూ (తన చేతి స్పర్శలతో నాయికను మేల్కొల్పుచు) ఎరుపు కాంతితో నిండినవాడై (సంపూర్ణమైన అనురాగం (ప్రేమ)తో ప్రాంతఃకాల మందు ఆ సూర్యభగవానుడు (ఆ నాయకుడు) సర్వోత్కర్షగా ప్రకాశిస్తున్నాడు. ఇందు బ్రాకెట్లలో ఉన్నవి ప్రియునికి సంబంధించినవి. ఇట్లు ప్రస్తుత విషయం వర్ణిస్తూండగా దీనితో పోలికఉన్న మరో అప్రస్తుతం విషయం స్మరణకు వచ్చినపుడు అక్కడ "సమాసోక్తి" అనే అలంకారము పట్టును.



"సమాసోక్తిః పరిస్ఫూర్తిః, ప్రస్తుతే అప్రస్తుతస్య చేత్"అని సమాసోక్త్య లంకార లక్షణం.

## 3. కరుణ విలాసము

"కరుణ" శబ్దం పుంలింగమైనపుడు "కరుణ రసము" అని అర్థం వచ్చును. ఉదా—"ఏకో రసఃకరుణ ఏవ...." "కరుణా" అని స్త్రీ లింగమైనపుడు, దయ లేక కనికరము అని అర్థం వచ్చును. ఉదా :- "కారుణ్యం కరుణా ఘృణా."

ఈ "కరుణ" విలాసం ఈ క్రింది పద్యంతో ఆరంభింపబడింది.

"దైవే పరాగ్వదన శాలిని హంత! జాతే
యాతే చ సంప్రతి దివం ప్రతి బంధురత్నే"
కస్మై మనః కథయితాసి నిజామవస్థాం
కఃశీతలైః శ్శమయితా వచనైస్తవాధిమ్॥

(ఇవి పండితరాజు మాటలు) (కరుణ 1 ప.)

ఓ నామానసమా? దైవబలంలేక "బంధురత్నము" అనదగిన భార్య, దివంగతురాలయింది. ఈ సమయంలో భార్యా వియోగజనితమైన నీ బాధను ఎవరితో చెప్పుకొందువు? చల్లని మాటలతో నీ బాధను ఉపశమింపజేసే వారెవరు? దీనినిబట్టి భార్య మరణాఽనంతరమందే ఈ కరుణ విలాసమును పండితరాజు వ్రాసినట్లు తెలియుచున్నది.

కరుణ రసమునకు "శోకము" స్థాయీ భావం. భార్యా వియోగజనితమైన ఈ పండితరాజీయ "శోకమే, ఈ విలాస గత పద్యాల్లో మనస్సు ద్రవించునట్లు వర్ణితమైనది. రస గంగాధరములో కరుణరస పోషణమునకు ఇందలి పద్యాలు ఉదాహరణముగా చూపబడినవి.

"ధృత్వాపదస్ఖలన భీతివశాత్కరంమే
యారూఢ వత్యసి శిలాశకలం వివాహియే
సామాంవిహాయ కథమద్య విలాసిని। ద్యాం
ఆరోహ సీతి హృదయం శతధా ప్రయాతి॥"

(కరుణ - 5 ప)

తా॥ వివాహంలోని సప్తపదీ సంస్కార సందర్భంలో సన్నికల్లును నీ వాక్కర్తివి కాలెత్తి త్రొక్కలేక కరమును అలంబనంగా చేసుకొని త్రొక్కితివి కదా! అంతటి సుకుమార గాత్రివైన నీవు నా సహాయం లేకుండగా నీ వాక్కర్తివే అంత ఎత్తుగా ఉన్న స్వర్గమును ఎట్ల ధిరోహించినావో కదా! తలచుకొంటే, గుండె నూరు వ్రక్కలగుచున్నది. కరుణ రసమునకు "శోకము" స్థాయి భావము ఈ కవీశ్వరుని, "శోక," వర్ణన సందర్భంలో ప్రయుక్తములైన పదములలోను, భావములలోను కూడా మరే కవి కవిత లోను గానరాని, క్రొత్తందనములు, సొగ సుందనములు, తీయందనములు, ఒక్క పండితరాజ కవితలో మాత్రమే వీనులకు విందులుచేస్తూ గాన వస్తాయి.

ఇక ఈ కవి కవితా భామినికిని తన ప్రాణేశ్వరికిని సంపూర్ణంగా పోలిక లున్నట్లు వక్ష్యమాణ శ్లోకంలో రూపించినాడు.

"నిర్దూషణా, గుణవతీ, రసభావపూర్ణా
సాఽలంకృతిః శ్రవణ మంగళవర్ణరాజిః।
సా, మామకీనక వితేవ, మనోఽభి రామా
రామా, కదాపి హృదయాన్మమనాఽపయాతి॥

(కరుణ-6 పద్యం)

తా॥ నా కవితా భామినివలె ప్రాణేశ్వరియైననా భామినికూడ ఏ విధమైన దోషము లేనిది. ఇట్లే కవితా భామినివలె నా భామినికూడ, సర్వసుగుణములతో కూడినది నా కవితా భామిని నవ రసములతోను, విభావాను భావాదులతోను, నిండి ఉన్నచో పండితరాజ భామిని శృంగార భావ, హావభావ విలాసాది భావాలతో నిండి ఉన్నది. ఇట్లే కవితాభామిని ఉపమరూపకా లంకారాదుల తోను, భామిని, వీనుల విందుగా వినదగిన మంగళకర అక్షరములతోను, భామిని, వినుటకు ఇంపైన, మంగళప్రదములైన మాటలతో కూడినది ఇట్లు కవితా భామినికి గల సుగుణములన్నీ అర్థ ద్వయరూపంలో పండితరాజ హృదయమును విడిచి మరెక్కడకీ వెళ్ళకపోవటం, ధర్మయుతంగాను, కరుణ రస జనకంగానూ ఉన్నది.



"కావ్యాత్మనా మనసి పర్యణమన్ పురామే
పీయూషసా రస రసాస్తవయే విలాసాః।
తానంతరేణ రమణీ రమణీయశీలే
చేతోహరా సుకవితా భవితా కథంనః॥

(కరుణ 10 ప)

తా॥ రమణీయ శీలంకల ఓ కల్యాణీ! నీవు నా గృహదేవతగా నా జీవిత మును సర్వ సౌభాగ్య సమలంకృతం చేస్తూ ఉన్నంత కాలంలో, అమృతసార సరసములై, నా రమణీయ "కావ్యం"గా రూపుదాల్చినవి. అటువంటినీ విలాసములు లేనినాడు నా చిత్తము నుండి, చిత్త చోరకము, అద్భుతము ఐన అటువంటి సుకవిత వెల్వడియుండునా? ఇక ఈ వక్ష్యమాణ శ్లోకంలో పండిత రాజు తన గృహలక్ష్మి యొక్క దైనందిన ప్రవర్తన, తనకు ఆత్మీయాంత రంగమును అలరించే "ఆరాధన క్రియ"గా అమరినది, అని వర్ణించుచున్నాడు.

"మందస్మితేన సుధయా పరిషిచ్యయామాం
నేత్రోత లైర్వికసితై రనిశం సమీాజే।
సా, నిత్యమంగళమయీ గృహదేవతామే
కామేశ్వరీ హృదయతో దయితా నయాతి॥

(కరుణ 12 ప)

తా॥ "సతికి పతియే దైవం" అనే సామెతను అనుసరించి, దేవుని పూజించినట్లుగా తన పతి దైవతమును కూడ తన ప్రవర్తనతో పూజించుట సతికి ముఖ్య ధర్మం లోకంలో ఆరాధన క్రియ"తో ముందుగా అభిషేకించి పిదప, పుష్మాలతో పూజించటం సంప్రదాయ సిద్ధం ఈ సత్సంప్రదాయాను సారంగా ప్రస్తుతం సదాచార సంపన్నమైన పండితరాజ ధర్మపత్ని కూడ తన పతి దైవమును తన చిర్నగవు అనే అమృతంతో ముందుగా అభిషేకించి పిమ్మట, ఆనంద వికసితాలైన తన నేత్రములనే వికసించిన కలువ పువ్వులతో పూజించేది. నా గృహదేవతయు, నిత్యమంగళమయ స్వరూపిణియు ఐన "కామేశ్వరి" అనే అటువంటి నా ధర్మపత్ని నా హృదయమును వీడి వెళ్ళుట లేదు" ఇచ్చటి ఈ కవి భావం కరుణరస పోషకం.

"లావణ్యముజ్వల, మపాస్తతులంచ శీలం
లోకోత్తరంవినయ, మర్థమయం నయం చ।
ఏతాన్ గుణానశరణా నథమాంచహిత్వా
హా! హంత! సుందరి కథం త్రిదివంగతాఽసి॥

(కరుణ 14 ప)

ఇట్లీ విలాసంలోని ప్రతి ఒక పద్యం కరుణ రస స్థాయీ భావమైన శోక రసంతో పరిపూర్ణమైన పఠితల హృదయాలను శోకమయం చేస్తూంటుంది. కనుకనే పండితరాజు తన "భామిని"కి స్మృతి చిహ్న రూపంగా (షాజహాన్ ప్రభువు "తాజ్‌మహల్"ను వలె "భామినీ విలాసము"ను నిర్మించినాడని నా ఆశయం.

"కిం బహునా" పండితరాజు తన అర్థాంగ లక్ష్మియొక్క "సువృత్తము"ను తన "కరుణ విలాసంలో ప్రతిబింబింపజేసి తన భామినియొక్క విలాసము"లను తన "భామినీ విలాసంలో ఇప్పటికీ చూస్తూ ఆనందిస్తూనే ఉన్నాడనుట ఆలంకారికమైన సత్యమ్. ఈ సత్యమునే ఈ కవీంద్రుడు కరుణ విలాసాంతమందు ఇలా ధ్వనింపజేశాడు.

రీతింగి రామమృత వృష్టికరీంత దీయాం
తాంచాకృతింక వివరైర భినందనీయాం।
లోకోత్తరామథకృతిం కరుణా రసాఽర్ద్రాం
స్తోతుంనకస్యసముదేతి మనఃప్రసాదః॥

(కరుణ 19 ప)

## 4. శాంత విలాసము

"మృద్వీకారసితా సితాసమసితా స్ఫీతంనిపీతం పయః
స్వర్యాతేన సుధాప్యధాయి కతిధా రంభాఽధరః ఖండితః
సత్యం బ్రూహిమదీయ జీవ! భవతా భూయో భవే భ్రామ్యతా
కృష్ణేత్యక్షరయో రయం మధురిమోద్గారః క్వచిల్లక్షితః॥

(శాంత - 14 శ్లో)



తా॥ ఓ నా జీవమా! నీవు ద్రాక్ష పళ్ళను పలు మార్లారగించినావు. ఇట్లే పంచదారను, చిక్కని పాలను ఆరగించినావు. జన్మాంతరాలలో నీవు స్వర్గానికి వెళ్ళినపు డక్కడ అమృతమును, రంభయొక్క అధరాఽమృతమును కూడ ఎన్నోసార్లు రుచి చూసినావు నిజం పలుకుము. ఈ సంసారంలో పలు మార్లు భ్రమించుచున్న నీవు "కృష్ణ" అనే రెండక్షరములలో ఉన్న మహిత మాధుర్య మహిమను ఎక్కడైనా చవి చూసినావా? నూతన భావ భాసితమైన ఈ వర్ణనమునుబట్టి ఈ మహాకవి, నూటికి నూరుపాళ్ళూ "శ్రీకృష్ణ" భక్తుడని స్పష్టమగుచున్నది.

ఈ కవీంద్రుని "కృష్ణ"భక్తిని ప్రకటించే నిదర్శనాలు మనకు "అమృత లహరి"లో అధికంగా అగపడతాయి.

"ప్రతిపల మఖిలాన్ లోకాన్, మృత్యుముఖం ప్రతి శతోనిరీక్ష్యాఽపి।
హా! హంత! కిమితి చిత్తం, విరమతినాఽద్యాపి విషయేభ్యః॥

(శాంత 26 ప.)

తా॥ ప్రతిక్షణం ఎందరెందరో మృత్యు ముఖంలో ప్రవేశిస్తున్నారు. ఈ విషయాన్ని ప్రత్యక్షంగా చూస్తూకూడా మనస్సు (కర్త) భౌతిక విషయాల నుండి ఇప్పటికీ కూడా ఇంకా ఎందుకు విరమించటం లేదో?

"సపది విలయమేతు రాజ్యలక్ష్మీః
ఉపరి పతంత్వథ వా కృపాణ ధారాః।
అపహరతుతరాం శిరఃకృతాంతో
మమ తు మతి ర్నమనాగపైతు ధర్మాత్॥ (శాంత-27 ప.)

తా॥ రాజ్యలక్ష్మి వెంటనే విలీనమైనను ఇట్లే కత్తుల మొనలు నా శిరస్సు మీద పడినను యముడు నా శిరస్సును అపహరించినను నా బుద్ధి ధర్మము నుండి ఏ మాత్రమును చలించకుండు గాక! ఈ శ్లోకము, రస గంగాధరంలో "ధర్మ వీరము"నకు లక్ష్యంగా ఉదాహరింపబడింది. భౌతిక విషయాలలోని నిస్సారం అవగతమైన పిమ్మట చివరిదశలో పండిరాజ బుద్ధికికూడా ఈ మహిత పరిణతి" యుక్తంగానే ఉంటుంది.

ఇట్లే రసగంగాధర (రసేశ్వర) గ్రంథంలో "పాండిత్య వీరము"నకు కూడా ఉజ్వలమైన ఉదాహృతి, ఇట్లు దాహరింపబడినది.

"అపివక్తి గిరాంపతి స్వయం
యదితాసా మ ధిదేవతాపివా।
అయమస్మి పురోహయాఽనన
స్మరణోల్లంఘిత వాఙ్మయాంబుధిః"

(ప్రథమాఽననం, 41 పేజి, నిర్ణయసాగర ప్రెస్, బొంబాయి, 3వ సంస్కరణం 1916 సం॥రం) "పాండిత్య వీర" లక్షణాలు కల ఒక మహా పండితుని మాటలివి.)

తా॥ "సాక్షాత్తు బృహస్పతి వచ్చి నన్ను ప్రశ్నించిననూ లేక, సాక్షాత్సరస్వతీదేవి వచ్చి నన్ను పరీక్షించిననూ అన్ని విద్యలకు ఆధారమూర్తియైన శ్రీ హయగ్రీవ దేవుని స్మరణ ప్రభావంచేత నేను వాఙ్మయ సముద్రమునుదాటి, అనగా సర్వవాఙ్మయములలో పారంగతుడనై, ఆవలిగట్టున సిద్ధముగా ఉన్నాను. ఎవరు వచ్చి నన్నుపరీక్షిస్తారో రండి.

ఇట్లే క్షమావీరాదులకు కూడా పండితరాజుచే ఉదాత్తోదాహరణములు నిర్మింపబడినవి. ఈ విషయమును మన కవిరాజు ముందుగానే "నిర్మాయ నూతన ముదాఽహరణానురూపం కావ్యం మయాత్రనిహితం న పరస్య కించిత్॥ అని చెప్పినాడు కనుక, ఈ మహాకవి, నవ నవోన్మేషమైన తన శాస్త్రీయ ప్రతిభా ప్రభావ సమయంలో అవకాశమున్నప్పుడల్లా ఈ "ఉదాహరణ కావ్యము"ను నూత్న పద్ధతిలో నిర్మించియుండనగును. ఇట్లు ఈ "పాండిత్య వీరోదాహరణ, మన కవి సార్వభౌమునికినీ సమన్వయించవచ్చును.

ఈ సందర్భంలో - శ్రీ అప్పయ్యదీక్షితుల వారికి సమాధానంగా మన జగన్నాథ పండితుడు చెప్పిన ఈ పద్యం స్మర్తవ్యం.

"....ప్రశస్తం ప్రబంధం ప్రవక్తుం ప్రయోక్తుం
విరించి ప్రపంచే మదన్యః కవిఃకః ?

ఈ సమాధానం, (ఈ ఛాలెంజి) జగన్నాథ పండితుణ్ణి," ప్రస్తుత పాండిత్య వీరత్వానికి నాడే అర్హునిగా చేసినది.



## భామినీ విలాస వైశిష్ట్యము

"...మదీయ పద్య రత్నానాం
మంజూషైషా కృతా మయా"

(చూ. భామినీ విలాసాంత పద్యం)

అనగా, నా పద్య రత్నము లన్నింటికీ "రత్నపేటిక"వలె రక్షణ స్థానంగా ఉండునట్లు "భామినీవిలాసము"ను నిర్మించితిని. అపూర్వాఽద్భుత నూతనాఽలంకార శాస్త్రమనదగిన రసగంగాధరము"నకు అవసరమైన ఉదాహరణలు ఈ విలాస గ్రంథము నుండి ఉద్ధరింపబడుట కూడా దీని "విశిష్టతకు" మరో విశిష్ట నిదర్శనం కాగలదు.

"భామినీ విలాసం"లోని మొదటి ఈ మంగళ శ్లోకం, సంస్కృత సాహిత్య జగత్తునకు "మంగళ తోరణము"వలె భాసిస్తూంది.

"మాధుర్య పరమసీమా
సారస్వత జలధిమథన సంభూతా।
పిబతా మనల్ప సుఖదా
వ, సుధాయాం మమ సుధా కవితా॥

తా॥ "మమకవితా" అనగా, పండిత రాజీయ కవిత ఎట్టిదనగా— "సుధాయాం సుధా" అనగా అమృతమందలి అమృతము, అంటే అమృతసార మన్నమాట. దేవతల అమృతం కంటె ఈ కవితాఽమృతం అధికమైనదని కవి భావం. ఇంకా ఇది "మాధుర్య పరమసీమ"అనగా అందరియొక్క మనస్సులను రజింపజేసే "మాధుర్య" గుణమునకు ఈ కవిత తుది హద్దు. ఈ విశేషణ ప్రయోగ ప్రభావంతో ఈ కవి, "ఇటువంటి కవితా మాధుర్యం, మరెచ్చటను గానరాదు" అనే విశేషార్థాన్ని ఇట ధ్వనింపజేసినాడు. ఇక 2వ పాదంలోని విశేణంవలన జనించే విశేషార్థం ఇది. ఈ కవితా సుధ, "సారస్వత జలధి మథనం"వలన పుట్టినది. "సారస్వత మథనం" అనేది బుద్ధిలో జరిగే క్రియ, బుద్ధి, శిరస్సులో ఉంటుంది. శిరస్సు ఊర్ధ్వ లోకానికి గుర్తు.

మొత్తంమీద ఈ కవితా సుధ ఊర్ధ్వ లోకంలో జనించడంచేత అధికాఽధికమైనది. కనుక భౌతికమైన సుధకంటె ఈ కవితా సుధ ఎన్నో

రెట్లధికమైనది. ఇక 3వ విశేషణంలోని విశేషం ఇది. ఈ కవితాఽమృతమును గ్రోలేవారు అనల్పసుఖాన్ని పొందెదరు. అనగా బ్రహ్మానందమును పొంద గలరు అని భావం. ఈ విధంగా "రమణీయార్థ ప్రతిపాదముకలైన శబ్దములతో కూడి, "ధ్వని" ప్రధానమైన ఈ మంగళశ్లోకం ఒక్కటే ఒక

"ఉత్తమ కావ్యము"

గా రూపు దిద్దుకొన్నది. ఇట్టి శ్లోకరత్నములకు ఈ "భామినీ విలాస కావ్యం

"విలాస గృహం"

గా విరాజిల్లుచున్నది. ఇందులకు కొన్ని నిదర్శనాలు.

## పండిత రాజీయ కవితా వైశిష్ట్యం

"ఆమూలాద్రత్న సానోర్మలయవలయి తాదాచకూలాత్పయోధేః
యావంతస్సంతి కావ్య ప్రణయిన పట వస్తే విశంకం వదంతు।
మృద్వీకామధ్య నిర్యన్మసృణ రస ఝరీ మాధురీ భాగ్య భాజాం
వాచామాచార్యతాయాః పదమనుభవితుంకోఽస్తిధన్యో మదన్యః॥"

(చూ. శాంత విలాసం 38 ప.)

**తా॥** భారతదేశంలోని ఓ మహాకవులారా! మీరు నా ప్రశ్నకు నిస్సం దేహంగా సమాధానం చెప్పండి. ద్రాక్షపళ్ళ మధ్యలో ఉన్న మధుర రసంవలె మాధుర్య రసభరితమైన వాక్య రచనకు ఆచార్యత్వం వహించడమనే భాగ్యం నాకు కాక మరెవ్వరికేనా అబ్బినదేమో? మహాకవులారా! మీరే చెప్పండి.

ఇటువంటి "ఛాలెంజి" చేసినవాడు "నభూతోన భవిష్యతి"
"గిరాందేవీ, వీణాగుణరణనహీనాఽదరకరా,
యదీయానాం వాచా మమృత మయమాచామతి రసం।
వచస్తస్యాఽకర్ణ్య శ్రవణ సుభగం పండితకవేః
అధున్వన్ మూర్ధానం, నృపశు రథవాఽయం పశుపతిః॥

(శాంత 39)

**తా॥** ఏ పండిత రాజీయ కవిత, వినవచ్చిన వెంటనే సరస్వతీదేవి తన వీణా వాదనమునుమాని తత్కవితాఽమృతమును ఆదరంతో ఆచమించు



చున్నదో అటువంటి పండితరాజీయాఽమృత వాక్యానికి తలను ఊపినవాడు నర పశువేనా కావాలి లేక పశుపతేనా కావాలి. లోకంలో ఒక మాటను విని బాగుంది అనుకున్నవాడు "శభాష్" అని తల పైకి ఊపుతాడు. ప్రస్తుతంలో పండిత రాజీయ వాక్యాన్ని విని తలను పైకి ఊపినవాడు ఈశ్వరతుల్యుడనీ, "అబ్బే" అని తల అడ్డంగా ఊపినవాడు నర పశువువంటి వాడనీ కవి భావన. ఈ కవి తిట్టు మాటలో కూడ క్రొత్తపద రచనే కానవస్తుంది.

"మధుద్రాక్షా సాక్షాదమృత మధవామాఽధర సుధా
కదా చిత్కేషాంచిన్నఖలు విదధీరన్నపిముదం।
ధృవం తే జీవంతోఽప్యహహా! మృతకా మందమతయో
న, యేషామానందం జనయతి జగన్నాథ భణితిః॥

(శాంత విలాసం 40 ప)

**తా॥** ద్రాక్ష పళ్ళలోని మధురాఽమృత రసమూ, ఇట్లే స్త్రీ రత్నముల అధరాఽమృత రసమూ అనేవి ఒక్కొక్కప్పుడు, కొందరికి ఆనంద జనకాలు కాకపోవచ్చును. కాని జగన్నాథ కవీంద్రుని వాక్యగతాఽమృత రసానికి ఆనందం పొందలేనివారు నిశ్చయంగా, జీవన్మృతులనిపించుకొన్న మంద మతులై ఉండాలి.

"మద్వాణి ! మాకురు విషాదమనాదరేణ
మాత్సర్యమగ్న మనసాం సహసా ఖలానాం।
కావ్యారవింద మకరంద మధువ్రతానాం
ఆ స్యేషు ధాస్యతితమాం కతినో విలాసాన్॥

(శాంత-42 ప)

తా : తల్లీ! సరస్వతీదేవీ! మాత్సర్యమగ్న మనస్కులైన దుర్మార్గుల అనాదర భావానికి నీవు విచారింపకు. నా కావ్యము అనే అరవిందంలోని మకరందాస్వాదనమునకు మధు వ్రతముల (తుమ్మెదల) వంటి సహృదయ పండితుల ముఖములందు నీ విజ్ఞాన విలాసములు తాండవ మాచరిస్తూండగా నీకు విచార మెందుకు?

"ధుర్యైరపి మాధుర్యైః, ద్రాక్షా క్షీరేక్షుమాక్షిక సుధానాం।
వంద్యైవ మాధురీయం, పండితరాజస్య కవితాయాః॥
(శాంత 44 ప)

తా॥ అనగా ద్రాక్ష, ఆవుపాలు, చెరకు రసం, తేనె, అమృతము అనే మధుర వస్తువుల మాధుర్యం కంటె అధికమైన మాధుర్యం కల పండితరాజీయ కవితా మాధురికి అందరు తలలొగ్గి నమస్కరించవలసినదే.

## పండితరాజీయ గ్రంథావళి

1. లక్ష్మీ లహరి
2. సుధా లహరి
3. గంగా లహరి
4. అమృత లహరి
5. విష్ణు లహరి
6. మనోరమా ఖండనమ్
7. చిత్ర మీమాంసా ఖండనమ్
8. రసగంగాధరము
9. జగదాభరణము (జగత్సింహ ప్రభు వర్ణనమ్)
10. ప్రాణాభరణము
11. ఆసఫ విలాసం
12. యమునా వర్ణన చంపు
13. భామినీ విలాసం
14. శతక సముచ్చయం (14 శతకాల సంపుటం)
15. శబ్ద కౌస్తుభశాణోత్తేజనం

పై 15 గ్రంథములు శ్రీ జగన్నాథ పండితునిచే రచింపబడినట్లు పండితు లందరును ఏకగ్రీవంగా అంగీకరించారు.

ఇక ఈ కవిపేరట వ్యవహరింపబడుచున్న ఇతర గ్రంథాలు ఇతర కవులచే రచింపబడి ఉన్నట్లు, రాజస్థానీయ పండిత దుర్గాప్రసాద మహోదయులు తమ "రసగంగాధర పీఠికలో స్పష్టంగా వ్రాసినారు. (చూ. 1916 సం॥రంలో, నిర్ణయ సాగర ప్రెస్‌లో ముద్రితం) ఇక "మైసూరు" నగర నివాసి యైన శ్రీ చంద్రశేఖర సూరిచే రచితమైన "మిథ్యాఽపవాద విధ్వంసము" అనే కన్నడ గ్రంథంలో ఇట్లు కలదు.



"—మైసూరు పట్టణమునుండివచ్చి తనవద్ద ఋగ్వేదమును అధ్యయనం చేస్తూన్న విద్యార్థులతో పండితరాజు అన్న మాటలివి.

"నవీనః కశ్చన గ్రంథో మయాస్తి పరినిర్మితః।
తర్క మౌక్తికమాలాఖ్యోయుక్తి సర్వస్వశేవధిః॥ (60 శ్లో)

అనగా-అన్ని విధములైన యుక్తులకు "నిధి" వంటిదైన-"తర్కమౌక్తిక మాల" అనే నూతన గ్రంథాన్ని రచించితిని.

"తాదృక్ ప్రత్నేషు నూత్నేషు నాసీదస్తి భవిష్యతి (63 శ్లో॥)
అనగా-అటువంటి గ్రంథం గతంలో పుట్టలేదు.

భవిష్యత్తులో పుట్టబోదు.
"విశేషతశ్చ క్రియతే తత్ర చేత్పరి శీలనమ్।

న్యాయవాదే జితస్యాత్సః, గౌతమోఽపిన సంశయః॥ (65 శ్లో)
అనగా-"తర్కమౌక్తిక మాల" అనే ఆ గ్రంథంలో విశేష పరిశ్రమ చేసిన వాడు, తర్కశాస్త్ర నిర్మాత అయిన గౌతమ మహర్షినికూడా న్యాయవాదంలో సులభంగా ఓడించవచ్చును.

ఆ విద్యార్థులు, పండితరాజునకు అంటగట్టబడిన ఆ అపవాదు వలన తమకు కూడ అవమానం కలుగవచ్చుననే భీతితో గురువుగారి ఆ తర్క గ్రంథాన్ని తగుల బెట్టినట్లు ఆ "మిథ్యాపవాద విధ్వంస" గ్రంథంలో ఇలా ఉంది.

"—సా, పురాక్రోధతోఽస్మాభిః
నాశితా, క్షమ్యతామితి" (155 శ్లో॥)

ఇంకా ఈ విద్యార్థులు, ఒకప్పుడు తమలో తాము ఇట్లనుకుంటూన్నట్లు ఆ కన్నడ గ్రంథంలో ఇలా ఉంది.

"— వేదాంతాఽభరణం, యేన కృతం విజయతే భువి। (151 శ్లో)
"యత్ప్రణీతోఽస్తి నిర్దోషః, సారసిద్ధాంత కౌస్తుభః॥ (153 శ్లో॥)

పై నిదర్శనములనుబట్టి మరో మూడు గ్రంథాలను మనకవి రచించి ఉన్నట్లును, ఆ 3 గ్రంథాలు కూడ అనివార్య కారణాల వలన అంతరించి ఉన్నట్లును స్పష్టమౌతూంది. ఇతి మిథ్యాఽపవాద విధ్వంసః" శ్రీ చంద్రశేఖర శాస్త్రి కృతః, ఆనంద చంద్రికా గ్రంథమాలా ప్రకాశకః టి.ఆర్. వైద్యేశ్వరయ్య మైసూర్ 1933.

## పండితరాజ పౌత్రుడు - మహాదేవ పండితరాజు

మహాదేవ కవియొక్క తండ్రి "మాధవ దీక్షితులు" మహాదేవ సూరి, "భామినీ విలాస భూషణం" అనే పేరుతో "భామినీ విలాసమునకు వ్యాఖ్యానం రచించినాడు. ఈ మహాదేవ కవి, "మహమ్మదుషా" అనే యవన ప్రభువు యొక్క సభలో ఉన్నట్లు, తన పద్యంలో తెలిపినాడు. ఈ ప్రభువు యొక్క రాజ్యపాలన కాలం 1719 - 1748.

ఈ "పండితరాజ" పదవి వీరికి వంశ క్రమంగా వస్తూన్నట్లు, "భూషణ" గ్రంథ గత గద్యము తెలుపుచున్నది. మహాదేవ సూరి తన "భూషణ" వ్యాఖ్యానంలో ఇలా చెప్పినాడు.

"ఇతి శ్రీ మదఖిలాంధ్ర వేగీయ నాడ్యక కులాఽవతంస జాగేశ్వర సూరి (పేరు భట్టు) పుత్రేణ "పండితరాజా"ఽఖ్య సూరిణా, విరచితే "భామినీ విలాసే" — తత్పౌత్ర మాధవ దీక్షిత సూరి సూనుర్మహా దేవసూరి దీక్షిత పండితరాయ విరచితే భామినీ విలాస భూషణే శాంతికాఖ్యానం సంపూర్ణం."

## తు లా భా ర ము

షాజహాన్ సభలో, "లాల్‌ఖాన్" డైరింగ్ ఖాన్, "పండితరాజు" అనే ముగ్గురు సంగీత విద్వాంసులు విరాజిల్లు చున్నారు. శ్రీ రాజా-సర్-శౌరీంద్ర మోహన్ ఠాకూరు మహెూదయులు పై విషయమును,

"Universal History of Music" అనే తన గ్రంథంలో ఇలా వ్రాసినారు.



"During shajahan's reign (1628-58) the following Musicians lived. Jagannatha, Dairingkhan, and Lal khan (Ganasamudra) Lalkhan was the son-in-law of Bailas son of Jansen. Jagannadha and Diring khan were weighed in silver and received each Rupees. 4500/-"

(చూ. భమిడి సత్యనారాయణ శర్మ మహెూదయులచే ఆంధ్ర భాషలో రచింపబడిన "పండితరాయ జీవితము" 27వ పే)

"ఇచ్చట పేర్కొనబడిన జగన్నాథుడు "వేగినాడ్య కులాఽవతంసమైన" మన పండిత శేఖరుడే కాని మరొకడు కాదు" అనడానికి గల నిదర్శన మిది.

"శ్రీ విష్ణు నారాయణ భట్ట ఖాట్ ఖాండే" అనే మహాశయుడు,

"Short Historical Survey of the music of upper India" అనే తన గ్రంథంలో ఇలా చెప్పినాడు.

"The Principal Musicians at the court of shajahan according to.

"Aini Acbery"

Were Jagannadha, who received from the Emperor the title of Pandita Raja Diring khan and Lal khan, who got the title of "Ganasamudra" Lal khan was a son-in-law of Tansen."

ఈ విషయం "ఆయనీ అక్బరీ" అనే ప్రామాణిక గ్రంథం నుండి ఉద్ధరింపబడుటచేత విశ్వసనీయమనక తప్పదు.

ఇంకను మన పండితరాజు కర్ణాటక గేయములను కూడ రచించినట్లు, కన్నడ భాషామయమైన "పండితరాజ చరిత్ర" గ్రంథంకూడ తెలుపుచున్నది.

ఈ విధంగా హిందీ, మరాఠీ, ఆంధ్ర, ఆంగ్ల, కన్నడ భాషలయందు చాలామంది పండితవర్యులచేత పండితరాజీయ చారిత్రాది విషయాలు ప్రకాశింపచేయబడినవి.

క్రీ.శ. 1658 సం॥రంలో మైసూరు నగరం నుంచి 60 మంది ఋక్ శాఖీయులైన విద్యార్థులు వచ్చి శ్రీ జగన్నాథ పండితరాజువద్ద ఋగ్వేదమును, శాస్త్రమును చదివినట్లు మైసూరు నివాసియైన శ్రీ చంద్రశేఖర శాస్త్రి తన, "మిథ్యాఽపవాద విధ్వంస" గ్రంథంలో ఇట్లు తెలిపినాడు.

"అవశిష్టా ద్విజాష్షష్టి మిథశ్శపథ పూర్వకం।
దేశమేవైన ముత్సృజ్య జగ్ముర్గోదావరీ తటమ్॥ (16 శ్లో)
"కాంశ్చిదధ్యాపయ ద్వేదం కాంశ్చిత్ శాస్త్రం యథారుచి (28 శ్లో)

ఇట్లు మన పండితరాజు, కర్ణాఽటక దేశీయులకు ఆచార్యుడైనాడు. కనుకనే కన్నడభాష యందుకూడ మన పండితరాజుయొక్క చరిత్ర గ్రంథాన్ని అక్కడి పండితులు రచించుటకు అవకాశ మేర్పడినది. ఈ చరిత్ర గ్రంథాంత మందు కవి శ్రీ చంద్రశేఖర శాస్త్రియొక్క శ్లోక మిది.

"ఉపయోగాయ రచితో, మయా నిందాఽసహిష్ణునా।
"మిథ్యాపవాద విధ్వంసో, జీయాదా చంద్ర తారకమ్॥
(171 శ్లో)

చతుర్థ ప్రకరణం
సంపూర్ణం

—:o:—



## పంచమ ప్రకరణం

### లవంగీ విషయకమైన మిథ్యాపవాద ఖండనం :-

ఈ క్రింద చెప్పబడిన విషయాలు, చూపబడిన నిదర్శనాలు.
"లవంగీ గాథ పూర్తిగా అసత్యమైనదే" అని నిరూపిస్తున్నాయి.

శ్రీ మదప్పయ్య దీక్షిత, భట్టోజీ దీక్షిత పండితులు శ్రీ జగన్నాథ (బాల) పండితునిచేత శాస్త్ర వాదంలో ఓడింపబడిన నాటినుండీ బాలపండితుని విషయంలో వారు మాత్సర్యగ్రస్తులై ఆ బాల పండితుని నూతన కీర్తికి నిత్యంగా కళంకమును ఆరోపించుటకు నిశ్చయించుకొన్నారు. కనుక వారిద్దరు తమ శిష్య గణంతోకూడి "లవంగీ సంగరూపమైన "మిథ్యాఽప వాదు"ను పండితరాజుపై మోపి, ఆ అసత్యగాథను జన సామాన్యంలో బహుళ ప్రచారం చేయుటకు గాను తమ ఆశ్రితులను ప్రోత్సహించినారు.

అన్నామలై యూనివర్సిటీలో ఆంగ్లభాషా శాఖకు అధ్యక్షులైన శ్రీ V. A. రామస్వామి శాస్త్రి మహోదయులయొక్క ఈ క్రింది ఆంగ్ల వాక్యాలు, పై విషయాన్ని ఇలా సమర్థిస్తున్నాయి.

"యవనీ నవనీత కోమలాంగీ శయనీయే య ది నీయతే కదా చిత్..."
"యవనీ రమణీ విప దశ్శమనీ, కమనీయతయా...."
"ఇయం సుస్తనీ మస్తకన్యస్త కుంభా...."

"....But these verses not found in any one of his well-known works. In the Srinagarasamullsa of his "Bhaminivelasa" however he depicts his Bhamini in all aspcets of sambhoga sringara and on her death he bursts out in pathos in the karuna samullasa as there is no direct reference to any muslim beauty in his works. It is doubtful whether he had been intimate with a muslim lady. The stanzas cited might be the productions of his enemies whom he had not spared and in revege, were probably fathered upon him..."

(See "Jagannatha pandita" Published in the year 1942 by Annamali university Page 20-21) మరియు పండితరాజుపై ప్రతిపక్షీయులు మోపిన "మిథ్యాఽఽప వాదను రుజువు చేయడానికై వారు మరో "అసత్య విషయాన్ని" మొదటి అసత్యానికి జతచేశారు. ఈ పద్ధతి లోకంలో ఉన్నదే. ఒక అబద్ధమును రుజువు చేయడానికి గాను దానికి మరో అబద్ధాన్ని అంటకడతారు. ఈ విషయాన్ని ఇంకా విశదంచేసే ఉదాహరణ ఇది "వేశ్యా స్త్రీని, ఆకాశ పుష్పమాలతో వశం చేసుకోవాలి." ఈ వాక్యంలోని భావమిది, ఆకాశ పుష్పమాల" అనేది ఎంతటి అసత్యమో "వేశ్యా వశం" అనేది కూడా అంత అసత్య విషయమన్న మాట. ఇదే విధంగా అసత్య లవంగీ గాథకు అనుబంధంగా వారు లవంగీ ప్రేమ సూచక పద్యాలను, (పండితరాజ కవితా రీతులను అనుకరిస్తూ) వ్రాసి, వాటిని పండితరాజీయ "శతక సముచ్చయ" గ్రంథంయొక్క పునర్ముద్రణ సమయంలో దానిలో వాటిని ప్రవేశపెట్టిన నిదర్శనాలు ప్రత్యక్షంగా కనిపిస్తున్నాయి. ఈ ప్రక్రియతో సామాన్యులు ఎక్కువమంది ఆ అసత్య గాధను నమ్మటం జరిగింది. క్రమంగా ఆ అసత్యగాథ, పరప్రత్యయనేయ బుద్ధుల" బుద్ధులలో నాటుకొన్నది.

కనుక ఈ లవంగీ వృత్తాంతంలో ఏ విధమైన ప్రమాణంకాని, చారిత్రక నిదర్శనంకాని లేదు. ఇట్టీ అసత్య గాథలోని "మిథ్యాత్వము"ను నిరూపించ గల మరి కొన్ని చారిత్రక నిదర్శనములను ఈ క్రింద చూపుచున్నాను.

1) లవంగీ ప్రేమ సూచక పద్యాలను (పద్య సప్తకం) నిజంగా పండితరాజే రచించి ఉంటే ఆ పద్య సప్తకం "భామినీ విలాస" కావ్యంలో తప్పక ఉండితీరాలి. కాని ఆ పద్య సప్తకంలో ఒక్క పద్యంకూడా ఆ విలాస కావ్యంలో లేదు. పండితరాజీయ పద్య రత్నము లన్నింటికీ రత్నపు పెట్టెవలె ఉండేటట్లు ఆ విలాస కావ్యాన్ని తాను రచించినట్లు ఆ కావ్యాంతంలో తద్రచయితే స్వయంగా చెప్పినాడు.

ఇట్లు "విలాస కావ్యంలో" లవంగీ ప్రేమ సూచక పద్యాలలో ఒక్కటియైనా లేకపోవడం"అనే సన్నివేశం, "ఈపద్య సప్తకాన్ని పండితరాజు రచించలేదు" "అది, అన్య కర్తృకము" అని స్పష్టం చేస్తుంది. ఈ విషయమునే విశదంచేస్తూ "మహా మహోపాధ్యాయ" పండిత దుర్గాప్రసాద మహోదయులు, తమ "రసగంగాధర భూమిక"లో ఇట్లు చెప్పినారు.



వారి అమరవాణీ వాక్యాలకు సరియైన ఆంధ్రానువాద మిది.

2) "యవనీ నవనీత కోమలాంగీ, "నయాచే గజాలిం" "ఇయం సుస్తనీ...." ఈ మొదలైన (పండితరాజ విషయక) జనశ్రుతులు ప్రమాణ శూన్యములైనవి. కనుక వాటిని త్యజించి, పండితరాజీయ గ్రంథముల నుండి లభించిన ప్రామాణిక విషయాలనే మేమిచ్చుట తెలుపుచున్నాము.

"యవన స్త్రీ ప్రేమ సూచకాలైన పద్యాలు పండితరాజ గ్రంథాలలో ఉన్నట్లు కొందరంటున్నారు. కాని మేము చూచిన పండితరాజ ప్రాచీన గ్రంథాలలో అట్టి పద్యా లెక్కడా కనబడలేదు."

(చూ. రసగంగాధర భూమిక 3వ సంస్కరణం 1916)

3) రాజస్థానీయ జయపుర పండితులైన "దేవర్షి భట్ట శ్రీ మధురానాథ శాస్త్రి" మహాభాగులు తమ రస గంగాధర షష్ఠ సంస్కరణోపోద్ఘాత మందు ఇలా చెప్పినారు.

(శ్రీవారి సంస్కృత వాక్యాలకు ఈ క్రిందిది సరియైన ఆంధ్రానువాదం)

"...పండితరాజునకు చెందిన ప్రతిపక్ష వర్గంవారు సహజమైన అసూయా ద్వేషాలతో నిండినవారై, పండితరాజీయ పాండితీ ప్రాభవానికి తట్టుకోలేక మహాకవి విషయంలో అసత్య నిందను మోపినారు. అంతేకాని ఆ నిందలో మరో ప్రమాణ మేదీలేదు. సంస్కృత చంద్రికా సంపాదకులైన శ్రీ అప్పాశాస్త్రి వంటి మహా పండితులుకూడా ఈ లవంగీ సంగరూప వృత్తాంతాన్ని ఖండించినారు..."

4) శ్రీ L. R. వైద్యాగారిలా అంటున్నారు :

',....It is prepostrous to think especially when the strict paradasystem is taken into consideration that a princess should come into the presence of the strangers with the water Jar on her head. (చూ. విమర్శకాగ్రేసర L. R. వైద్యా మహోదయుల రస గంగాధర పీఠిక.)

11)

5) మైసూర్ నగర నివాసులు "తత్వభూషణ" శ్రీ కారుపల్లి శివరామ దాస మహాశయులు తమ "కవి సార్వభౌమ" జగన్నాథ పండతరాయ చరిత్ర" అనే కన్నడ భాషా గ్రంథంలో—(తెలుగుసేత)

"....ఈ లవంగీ గాథ అసహన పండితులచే ఆరోపింపబడినదే" అనీ "ఈ గాథలో సత్యంలేదనీ స్పష్టంగా వ్రాశారు.

6) ఇక ఝాన్సీ కళాశాలలో ప్రధాన హిందీ పండితులైన శ్రీ "మహా వీర ప్రసాద ద్వివేది" మహాశయులు తమ "భామినీ విలాస భాషా టీకా భూమికలో ఇలా చెప్పినారు.

"వాచక్ హాస్య కరేంగేకి, లవంగీ కా కలశ లేకర్ మహాసభామేం జగన్నాథ పండితజీకీ సమ్ముఖ ప్రవేశ్ కర్నా నితాంత అసంభవహైం క్యోంకి, ముసల్ మానోంమేం పరదా విషయక నియమ్ (ఘోషా పద్ధతి) సహజ్ ఉల్లంఘన్ నహీ హెూసక్ తే, నహెూ సక్ తే హెంగే .."

(11వ పేజీలో)

7) ఇట్లే, క్రీ.శ. 15వ శతాబ్దిలో ఉన్న శ్రీనాథ మహాకవికి సమకాలికుడైన డిండిమ భట్టకవి లవంగిచే సమ్మానింపబడిట్లు, డిండిమ వంశ చరిత్రను తెలిపే "విశేష రత్నమాల" అనే గ్రంథం నుండి తెలియుచున్నది. డిండిమ భట్టు క్రీ.శ. 15వ శతాబ్దిలో ఉన్నట్లు చారిత్రకులు నిశ్చయించారు. ఇక పండితరాజు 17వ శతాబ్దంలో ఉన్నట్లు చారిత్రకుల ఏకగ్రీవ నిర్ణయం. ఈ నిర్ణయ ప్రకారంగా లవంగీ పండితరాజుల మధ్య సుమారుగా వంద సంవత్సరాల వ్యత్యాసం ఉంది. ఇటువంటప్పుడు ఇద్దరికి సంబంధ కల్పనం అపహాస్య పాత్రం కాక మరే మౌతుంది?

8) ఇక శ్రీ V. A. రామస్వామి శాస్త్రిగారు,

"జగన్నాథ పండిత" అనే తమ ఆంగ్ల గ్రంథంలో - "శ్రీ షాజహాన సార్వభౌముడు తన రాజ్యకాలంలో "వర్ణాంతర వివాహ నిషేధ శాసనం" చేసిన విషయాన్ని గూర్చి ఇలా వ్రాశారు.



"....It may be remembered in this connection that shajahan interdicted Hindu Mahammadan marriage in kashmir. Therefore it unlikely that he tolareted his protag Jagannadha's marriage with a muslim Lady...."

(See 21 Page)

సార్వభౌమునియొక్క ఈ శాసనమునుబట్టి పండితరాజునకు "లవంగితో సంబంధం" అనేది వైరి వర్గంవారు కల్పించినదేగాని ఈ సంబంధ కల్పనంలో ఏ మాత్రము సత్యంలేదని రుజువయింది.

9) తుని సంస్థానమునకు చెందిన మహారాజు అముద్రితాలైన పండిత రాజీయ పద్యాలను ముద్రిత పద్యాలతో కలిపి ముద్రించదలచి, "పండిత రాజునకు అముద్రిత పద్యాలు ఎవరివద్ద ఉన్నా తెచ్చి తన కిచ్చినచో వాటిని ముద్రించెదనని పండితులతో ఆ రాజు చెప్పినాడు.

ఈ విషయం విన్న వైరివర్గ పండితులు, సరిగా పండితరాజే వ్రాసినట్లు ఆ వైరి వర్గంవారే వ్రాసి ఆ లవంగీ ప్రేమ సూచక పద్య సప్తకమును తెచ్చి మహారాజున కివ్వటం, ఆ మహారాజు ఆ పద్యసప్తకమును ప్రత్యేక పత్రంలో ముద్రించి ఆ పత్రాలను గ్రంథాదిలోనే ప్రవేశపెట్టటం జరిగింది. ఈవిధంగా ఈలవంగీ విషయక పద్యాలు 1899లో మహారాజు ముద్రించిన పండిత రాజీయశతక సముచ్చయ గ్రంథంలో తప్పించి మరెచ్చటనూ గానరావు. కనుక "ఈ లవంగీ విషయక పద్యాలు పండితరాజ ప్రతిపక్షులు వ్రాసినవే కాని పండితరాజు వ్రాసినవికావు" అనడానికి ఈ సన్నివేశం ఒకటే చాలును.

10) "పండితరాజ" పదవికి వలసిన అర్హతలు :

"పండితరాజు" అనే మహెూన్నత పదవీప్రాప్తికి కావలసిన అర్హతలివి.

1) సార్వభౌముని విద్వత్సభలో "ధర్మనిర్ణయం" చేయుటకు తగిన సమర్థతకలవాడై ఉండవలెను.

2) సర్వశాస్త్రములలో విశారదుడై ఉండవలెను.

3) సర్వతంత్ర స్వతంత్రుడై ఉండవలెను.

4) తన జీవితకాలంలో ఎప్పుడునూ ధర్మమార్గమును విడువనివాడై ఉండవలెను.

5) తన ధర్మములను శాస్త్రోక్తరీతిలో పూర్తిగా ఆచరించినవాడై ఉండవలెను.

6) రాజాస్థానములలో ఉండి, మతవిషయక వ్యవహార నిర్వహణ మందును, ధర్మనిర్ణయమందును, ఇట్లే మత ధర్మనిర్వహణమందును నిపుణులైన న్యాయమూర్తులకే "పండితరాజ" బిరుదం ఇవ్వబడును" అని జస్టిస్ మహాదేవగోవిందరానడే పండితుడు తన "మహారాష్ట్ర చరిత్ర" గ్రంథంలో విశదం చేసిఉన్నాడు.

ప్రస్తుతంలో శ్రీ జగన్నాథపండితరాజు"కూడ పైనిచెప్పిన అర్హతలన్నీ కలవాడు కనుకనే ఆయనకీ మహోన్నతపదవి లభించినదని చెప్పవలసి ఉన్నది.

ఇట్లు పైనిచూపిన నిదర్శనములన్నీ ఏకగ్రీవంగా "లవంగీగాథ"యొక్క "అసంభావ్యత్వమును" "మిథ్యాత్వమును" చాటి చెప్పగల్గి ఉన్నాయి.

రాజస్థానీయ జయపుర మహారాజ సంస్కృత కాలేజీలో సాహిత్య మహాధ్యాపకుడైన దేవర్షి భట్ట శ్రీ మథురానాథశాస్త్రి మహాభాగులు, పండిత రాజు విషయంలో ఆరోపింపబడిన "మిథ్యాఽపవాద"ను గూర్చి తాము ప్రత్యక్షంగా చూసిన విషయమును తమ "రస గంగాధరోపోద్ఘాతంలో, ఇట్లాఽవిష్కరించినారు.

(వారి సంస్కృత వాక్యాలకు తెలుగుసేత ఇది)

11) నేను ప్రత్యక్షంగా చూసిన విషయాన్ని ఇట తెలుపుచున్నాను."

"నలభై ఏళ్ళ క్రితం మా పినతండ్రిగారు రాజకీయ ఆంగ్ల విద్యాశాలలో ఆంగ్లభాషను అభ్యసించుటకు ప్రవేశించిరి. అప్పుడు నియమ రక్షాపరులైన మా జాతివారు, "ఇది అనాచారము" అనే భావంతో ఆ కుటుంబము వారికి కఠోర శిక్ష (వెలి) విధించిరి.

ఇట్లు 50 సంవత్సరాలకు పూర్వమందున్న తెనుగు బ్రాహ్మణుల సాంఘిక కట్టుబాట్లు ఇటువంటివిగా ఉన్నవి.



ఇటువంటప్పుడు, 250 సంవత్సరాలకు పూర్వమందున్న, - "వైదేశిక సభ్యత" అంటే ఏమిటో తెలియని - నాటి తెలుగువారి సమాజ పరిస్థితులు ఎట్లుండునో, కఠినశిక్ష అనుభవించిన మాకు తెలియగలదు.

ఆంగ్ల భాషాఽభ్యసన మాత్రమునకే ఇంతటి శిక్ష విధించినపుడు, యవనరాజును ఆశ్రయించి 30 ఏళ్ళ కాలం పూర్తిగా యవనరాజు పాలన పోషణములలో ఉండి, రాజపరివారంతో కలిసి మెలిసి జీవనయాత్ర సాగించిన పండితరాజు విషయంలో - మూఢ నమ్మకాలతో ముద్రితభావం కలిగి, పరోత్కర్షను సహించలేని నాటి తైలింగుల (తెలుగువారి) జాతీయ రక్తం ముద్రిత ముఖంతో చూస్తూ చూస్తూ ఊరుకొనగలదా? ఆహితాగ్నులైన నాటి (శ్రీ అప్పయ్యదీక్షితుల వంటి) తైలింగ పుంగవులు, ఆంగ్ల విద్యాభ్యాస మాత్రమునకే మా పూర్వులను మరో దృష్టితో చూసినపుడు, యవనరాజుతో ఇంతటి స్నేహసంబంధాలు కల పండితరాజును ఇంతకు పూర్వమందున్న తైలింగ సమాజం ఎటువంటి దృష్టితో చూడగలదో మా వంటివారికి ఊహిస్తే తెలియనిది కాదు.

విశేషంగా జయపుర మహారాజుల అతిశయ గౌరవాఽశ్రయాదులను చిరకాలంగా పొందిన మా పూర్వులకు పండితరాజుతో ఒక విశిష్ట సంబంధము కూడ కలదు.

పండితరాజు జయపురం వచ్చినపుడు మా పూర్వులతో కూడా జాతీయమైన "ఆత్మీయత" పండితరాజునకు ప్రాప్తించినది. మా పూర్వులలో, "నారాయణభట్టు" అనే ఆయన జగన్నాథ పండితరాజు వద్ద అధ్యయనం చేసినట్లు, 17వ శతాబ్దంలో లిఖించిన "కుల ప్రబంధం"లో ఇలా వ్రాయబడి ఉంది. "లబ్ధ్వా విద్యా నిఖిలాః, పండిత రాజాజ్జగన్నాథాత్। నారాయణస్తు దైవా దల్పాయుః స్వఃపురీమగమత్॥

ఏది ఎట్లున్నను పండితరాజునకు అంటగట్టబడిన ఆ అపవాద కథను ఏ మహోదయులు పట్టుదలతో గానం చేస్తున్నారో వారు వారి హృదయ పేటికలో అట్టి ఆ వృత్తమును భద్రం చేసుకుందురు గాక, మేము మాత్రం ఆ (పండిత) మహారత్నముయొక్క అసాధారణమైన కాంతినీ, లోచన రోచక

మైన వర్ణమునూ, ఇతర సామాన్యము కాని అమూల్యతనూ, పోలికలేని షూంగళ్యమునూ, సర్వదా అభినందించుచూ ఆనందించు చుందుము.

ఈ విధంగా ఈ "లవంగీ సంగ గాథ" సర్వవిధములా "అసంభావ్యమైనది" అని, నా చూపిన నిదర్శనములు ఏకగ్రీవంగా చాటుచున్నవి కదా!

## పండిత రాజీయ కవితాజన్య ప్రథిత ప్రయోజనాలు

1) 17వ శతాబ్దంలో పండితరాజు అపూర్వంగా నిర్మించిన శాస్త్రీయ సిద్ధాంతములు అనగా ప్రబంధ శాఖలో నిర్మించిన వినూత్న ప్రక్రియలు, ఆలంకారికమైన నూత్న లక్షణములు, కవితా శాఖలో స్వయంగా ప్రవేశ పెట్టిన పద రచనా రీత్యాదులు సంస్కృత వాఙ్మయమునకు ఎనలేని పుష్టిని, అపూర్వమైన ఆకర్షణను అమరజేసి, సంస్కృత సారస్వతమందు ప్రాంతీయ భాషా సారస్వతములు నిస్తేజస్కములై "విశ్వ శ్రేయస్సంపాదనకు విశ్వభాష విశిష్టంగా పరమ సాధనమయింది.

ఇది ప్రథమ ప్రయోజనం.

2) మన మహాకవి, తన కాలంలోని యవన యువకుల విలాస జీవన రీతులను తన కమనీయ కవితాముఖమున చిత్రించి తద్వారా వారికి మనోరంజనం గావించగా రంజిత మనస్కులైన వారికి మన సంస్కృతీ సభ్యతల యందు 'ఆదర గౌరవము లేర్పడినవి. దీని ఫలితంగా, మహమ్మదీయుల వలన హైందవ జాతికి కలిగే అనర్థములు, పండితరాజు ధర్మమా అని నాటితో అంతరించి "హిందూ మహమ్మదీయ సఖ్యత," దానితో, సాంఘికాఽభ్యుదయ సిద్ధి అనే మహిత ప్రయోజనములు సిద్ధించినవి.

3) ఈ మహాకవియొక్క అన్యాఽపదేశ కవితా ప్రక్రియా ప్రకాశాదుల వలన నాటి సాంఘిక దురాచారాదుల నిర్మూలనము, దాని వలన మానవ సమాజంలో, నైతిక జీవన లాభము, అనే ప్రయోజనములు సిద్ధించినవి.

4) మన ఆంధ్ర మహాకవి ధర్మమా అని అఖండ భారతదేశంలో "ఆంధ్రు"లకు నైతికముగాను, ధార్మికముగాను, సాంస్కృతికముగాను



ప్రత్యేకమైన "ప్రతిపత్తి" (అనగా, గౌరము, తెలివి, నేర్పు, పదప్రాప్తి) ఏర్పడినది. కనుకనే నాటి ఆంధ్రుల చరిత్రను గూర్చి ఒక మహాకవి—

"...చావలేదు చావలేదు నాటి ఆంధ్రుల మహోజ్వల చరిత్ర। హృదయముల చించి చదువుడో సదయులార॥ అని ఎలుగెత్తి చాటినాడు.

ఇట్లు, 17వ శతాబ్దంనుండి "ఆంధ్రుల చరిత్రలో" అభ్యుదయ శకం" ఆరంభమయింది.

5) "పండితరాజు" చక్రవర్తి విద్వత్సభలో, న్యాయ, ధార్మిక శాఖలకు "సర్వాఽధ్యక్షుడు"గా ఉన్న కారణంచేత, దేశం మొత్తంలో "ఆంధ్రులు" "న్యాయ తత్పరులు" మరియు "ధర్మ తత్పరులు" అనే ప్రసిద్ధి ఏర్పడింది. ఆ ప్రసిద్ధి, అఖండ భారతంలో ఆంధ్రుల ప్రత్యేక గౌరవమునకును, ఆ గౌరవం దేశ ప్రతిష్ఠకును దివ్యసాధనమయింది.

6) సర్వశాస్త్రముల యందును, సర్వతంత్రముల యందును స్వతంత్రుడైన

"శ్రీ జగన్నాథ పండితరాజు"

తన ప్రత్యేక ప్రతిభా ప్రకాశములను దేశమంతటా విరజిమ్మి "ఆంధ్రుల ప్రత్యేక కీర్తిని" దేశంలో "ధృవతార"గా వెలయించి ధన్యజీవను డైనాడు.

## పండిత రాజీయ జీవిత సంగ్రహ వృత్తం

"శాస్త్రాణ్యా కలితాని, నిత్యవిధయ స్సర్వేఽపి సంభావితాః
ఢిల్లీ వల్లభపాణి పల్లవతలే, నీతం నవీనం వయః।
సంప్రత్యుజ్ఝిత వాసనం మధుపురీ మధ్యే హరిస్సేవ్యతే
సర్వం పండిత రాజరాజితిలకేనాఽకారి లోకాఽధికమ్॥

(చూ. శాంత విలాసాంతం 45వ పద్యం)

తా॥ అనగా "సర్వశాస్త్రములు నాచే క్షుణ్ణంగా అధ్యయనం చేయబడినవి. నిత్యములు, నైమిత్తికములు అనబడే ద్వివిధ వైదిక క్రియలు నాచే శ్రద్ధగా ఆచరింపపడినవి. నూత్నమైన నా యవ్వనకాలమంతయు షాజహాన్ చక్రవర్తి కరకమలములో గడచినది. ప్రస్తుతంలో భౌతికాఽభిలాష లన్నిటినీ విడిచిపెట్టి మధురా నగరంలో శ్రీహరిని సేవించుచున్నాను. పండితరాజుల సముదాయమునకు తిలకాయమానంగా ఉన్న "పండితరాజు" చేత అన్ని విషయాలు లోకాఽధికముగానే ఆచరింపబడినవి.

ఇట్లు, "ఈ పండితరాజీయ కవితా జన్యప్రథిత ప్రయోజనములు" సంస్కృత వాఙ్మయాంబరమునందు

"శ్రీ జగన్నాథ పండితరాజ మహాకవికి"

సర్వకాలములలో "ధృవక్షితిత్వమును" ధృవంగా ప్రసాదించుచున్నవి.

"సర్వమ్ శ్రీకృష్ణాఽర్పణ మస్తు."